


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**ప్రాచీన ఆలయాల అభివృద్ధికి సీజీఎఫ్ నిధులు**
దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
8



## పల్లెల ప్రగతికి సరికొత్త బాట

# వీబీ జీరామ్‌జీ పథకం



**ముక్కువారిపల్లిలో లాంఛనంగా ప్రారంభించిన కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్** 2

గ్రామీణ ప్రాంతాల రూపురేఖలను సమూలంగా మార్చే ఒక అద్భుతమైన మహోత్కార్యానికి ఏపీలోని తిరుపతి జిల్లా వేదికైంది. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా డిజైన్ చేసిన నూతన ఉపాధి పథకం 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవికా మిషన్' (VB-G RAM G) రైల్వేకోడూరు నియోజకవర్గంలో అధికారికంగా ప్రారంభమై దేశవ్యాప్తంగా విప్లవాత్మక అడుగులు వేసింది. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్ కలిసి ఈ బృహత్తర పథకాన్ని లాంఛనంగా ప్రారంభించి సరికొత్త చరిత్రను లిఖించారు. ముక్కువారిపల్లి గ్రామంలో సుమారు రూ.4.55 లక్షల అంచనా వ్యయంతో రూపుదిద్దుకున్న మూడు వినూత్న పనులకు త్రిమూర్తులు ఒకే వేదికపై శ్రీకారం చుట్టారు. గ్రామీణ లబ్ధిదారులకు నూతన జాబ్ కార్డులను అందజేసి వారి ముఖాల్లో ఆనందాన్ని నింపారు. ఇదే వేదికపై కేంద్ర సహాయ మంత్రులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, కమలేష్ పాశ్వాన్ 'ప్రోత్సాహక గీతాన్ని' ఆవిష్కరించారు. నేతలంతా కలిసి సరికొత్త వెబ్ పోర్టల్‌ను లాంచ్ చేశారు.




## దేశ ఆర్థికాభివృద్ధిలో ఏపీ ముందుండాలన్నదే మా ధ్యేయం 5

**2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే మా సంకల్పం**

**శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ప్రారంభోత్సవంలో మంత్రి లోకేష్**



దేశ ఆర్థిక వృద్ధిలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలపడమే తమ ప్రభుత్వ ధ్యేయమని, ప్రస్తుతం 220 బిలియన్ డాలర్లుగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్లకు తీర్చిదిద్దడమే తమ సంకల్పమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. శ్రీసిటీలో 'శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ'ని గురువారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ... ఈ విశ్వవిద్యాలయం ద్వారా 2029 నాటికి 75వేల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పెట్టుబడిదారుల కోసం తమ ప్రభుత్వం 3S (Speed, Stability, Service) మోడల్‌తో పూర్తి సులభతర వాతావరణాన్ని అందిస్తోందని ప్రకటించారు.



**చదివిన ఆర్థిక శాస్త్రం కంటే**

## సమాజమే ఎక్కువ నేర్పింది

'ఎకనమిక్ ఇంటెలిజెన్స్ ఫర్ గవర్నెన్స్' సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

ఆర్థిక వృద్ధి గణాంకాలు పెరగడం మాత్రమే కాదు.. ఆ వృద్ధి పేదల జీవితాల్లో ఎంత మార్పు తెచ్చిందనేదే ప్రభుత్వానికి అసలైన కొలమానమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. తిరుపతిలో ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో జరిగిన "ఎకనమిక్ ఇంటెలిజెన్స్ ఫర్ గవర్నెన్స్" రెండు రోజుల రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తాను ఆర్థిక శాస్త్రం చదివినప్పటికీ పుస్తకాల కంటే సమాజం, ప్రజల నుంచే ఎక్కువ నేర్చుకున్నానని వ్యాఖ్యానించారు. జీఎస్‌డీపీ, సీఏజీఆర్ వంటి ఆర్థిక సూచీలను విశ్లేషిస్తూనే... ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా డేటా ఆధారిత పాలన, సరికొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటూ తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు. 4

## డ్వాక్రా మహిళలకు భారీ ఊరట

- ప్రాసెసింగ్, ఇన్‌స్పెక్షన్ ఫీజుల నిలిపివేత
- ఎస్‌బీఐ, యూబీఐ కీలక నిర్ణయం
- సీఎం చంద్రబాబు ఆదేశాలతో రద్దు
- ఇతర బ్యాంకుల్లో అమలుకు సంప్రదింపులు

12



**పీఎస్‌యూలు, కార్పొరేషన్లు, సొసైటీల ఉద్యోగుల**

## రిటైర్మెంట్ వయసు పెంపు

**జీవో జారీ చేసిన ప్రభుత్వం**

10

**ఏవియేషన్ రంగ అభివృద్ధికి కార్యాచరణ**



- కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడుతో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి భేటీ
- కొత్త విమానాశ్రయాలు, సీప్లేన్ ప్రాజెక్టులు, ఏరోస్పేస్ పెట్టుబడులపై విస్తృత చర్చ

8

# గ్రామాల రూపురేఖలు మారుస్తాం

- ప్రతి పంచాయతీలో ఏడాదికి రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు
- వీబీ జీరామ్‌జీతో రాష్ట్రాలకు రూ.7.5 లక్షల కోట్ల కేంద్ర నిధులు
- రైల్వేకోడూరులో వీబీ జీరామ్‌జీ పథకాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- మార్కెట్ ఇంటర్వెన్షన్ కింద తోతాపురి మామిడి కొనుగోళ్లకు కేంద్ర మంత్రి హామీ
- పీఎం ఆవాస్ యోజన, పీఎం గ్రామీణ్ సడక్ యోజన కింద రూ.422 కోట్ల నిధుల పత్రం అందజేత





తిరుపతి (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం వీబీ జీరామ్‌జీ అమల్లోకి వచ్చింది. ఈ చారిత్రక ఘట్టానికి తిరుపతి జిల్లా రైల్వేకోడూరు వేదికైంది. కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అజీవికా మిషన్' పథకాన్ని ప్రారంభించారు. ముక్కవారిపల్లి గ్రామంలో రూ.4.55 లక్షల వ్యయంతో ప్రతిపాదించిన మూడు పనుల్ని ముగ్గురు నేతలూ లాంఛనంగా ప్రారంభించారు. సామాజిక వర్షపు నీటి సంరక్షణ కుంట, మ్యాజిక్ డ్రెయిన్, మొక్కల పెంపకం కార్యక్రమాలను వీబీ జీరామ్‌జీ మిషన్ కింద తొలుత చేపట్టారు. ఈ పథకం కింద స్థానిక లబ్ధిదారులకు కేంద్ర మంత్రి, సీఎం, డిప్యూటీ సీఎం కలిసి వీబీ జీరామ్‌జీ జాబ్ కార్డులను అందజేశారు. వీబీ జీరామ్‌జీ ప్రోత్సాహక గీతాన్ని కేంద్ర సహాయ మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, కమలేష్ పాశ్వాన్ ఆవిష్కరించారు. ఈ పథకం కింద సమాచార బుక్‌లెట్, కంపెండియం ఆఫ్ ఆర్టికల్స్‌ను డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ విడుదల చేశారు. వీబీ జీరామ్‌జీ పోర్టల్‌ను నేతలు ప్రారంభించారు.

అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... 'వీబీ జీరామ్‌జీ పథకం ఏపీలోని రైల్వేకోడూరు నియోజకవర్గంలో ప్రారంభమై దేశవ్యాప్తంగా అమల్లోకి రావడం చారిత్రాత్మకం. గతంలో నరేగా రాయలసీమ ప్రాంతం నుంచే ప్రారంభమైంది. ఇప్పుడు కూడా వీబీ జీరామ్‌జీ పథకం ఇక్కడి నుంచే ఆవిష్కృతం అయ్యింది. కేంద్రం నుంచి రూ.7,700 కోట్లు, రాష్ట్రం మరో రూ.4వేల కోట్ల వ్యయంతో వీబీ జీరామ్‌జీ కింద పనులు చేపడతాం. రూ.11వేల కోట్ల పైచిలుకు మొత్తంతో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సారథ్యంలో ఈ పథకం కింద గ్రామాల రూపురేఖలు మారతాయి. 125 రోజుల పని దినాలతో గ్రామీణ అభివృద్ధికి కావాల్సిన ఏ పనైనా చేపట్టేందుకు వీబీ జీరామ్‌జీ కింద అవకాశం కల్పిస్తోంది. రహదారులు, డ్రైనేజీలు, కాలువలు... ఇలా వేర్వేరు ఆస్తుల కల్పనకు ఆస్కారం ఉండేలా ఈ పథకాన్ని వినియోగిస్తాం. జియో ట్యాగింగ్, బయోమెట్రిక్ లాంటి సాంకేతికతతో పూర్తి పారదర్శకంగా ఈ పథకం నిర్వహిస్తాం.

గాలేరు-నగరి నుంచి కోడూరుకు నీళ్లు తీసుకొస్తాం... జలధార ద్వారా భూగర్భ జలాలను కూడా పెంచుతాం. రాష్ట్రాలు వ్యయం చేసేలా ఈ పథకాన్ని చేపట్టడం భారం కాదు బాధ్యత. 13,226 గ్రామాల్లో ఒకేమారు గ్రామసభలు పెట్టి గిన్నిస్ రికార్డు సృష్టించిన ఘనత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కే దక్కింది. 7,000 కి.మీ. మేర సీసీ రోడ్లు, 40వేల గోకులాలు, 15,500 నీటితొట్టెలు, 1.07 లక్షల ఫార్మ్ పాండ్లు, 1,373 కి.మీ. మేర గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, 1.66 లక్షల ఎకరాల్లో పండ్ల తోటల సాగు జరిగింది. ఉపాధి హామీ పనుల నిమిత్తం 55.44 కోట్ల పనిదినాలు కల్పించి, రూ.16,695 కోట్లు ఖర్చు చేశాం. ఈ ఏడాది 10వేల కి.మీ. గ్రావెల్ రోడ్లు, 1,500 కి.మీ. సిమెంట్, బీటీ రోడ్లు, 500 కి.మీ. మ్యాజిక్ డ్రైన్లు, లక్ష ఎకరాల్లో పండ్ల తోటలు అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ముఖ్యంగా పొలాలకు వెళ్లే డొంక రోడ్లను కూడా జీరామ్‌జీ పథకం కింద నిర్మించవచ్చు". అన్నారు.

## రెండేళ్లలో రాష్ట్రాన్ని నిలబెట్టాం

'జలజీవన్ మిషన్ సహా 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను గత పాలకులు నిర్వీర్యం చేస్తే వాటిని పునరుద్ధరించాం. రూ.28వేల కోట్లతో వివిధ పథకాలు చేపడుతున్నాం. విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెడతామని చెప్పి రెండేళ్లలో మాట నిలుపుకున్నాం. కేంద్రం అమరావతికి సహకారం అందించింది. నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి. గొడ్డలి పార్టీ రోజుకో మాట మాట్లాడుతోంది. ఎన్నికల ముందు ఓ మాట ఎన్నికలు అయ్యాక మరోమాట మాట్లాడారు. ఇప్పుడు మావిగన్ అంటూ కొత్త పాట పాడుతున్నారు. ఇది ఎవరికైనా అర్థమైందా. అమరావతిని

(తరువాయి 3లో..)



## ఏపీకి నేను మేనమామ

### కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

*సీఎం చంద్రబాబుతో కలిసి వీబీ జీరామ్‌జీ పథకాన్ని ప్రారంభించిన అనంతరం కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. దేశంలోని గ్రామాలను అభివృద్ధి చేసేందుకే వీబీ జీరామ్‌జీ కింద రూ.7.5 లక్షల కోట్లు వ్యయం చేయాలని నిర్ణయించామన్నారు. ఈ తొమ్మిది నెలల కాలానికి ఈ పథకం కింద ఏపీకి కేంద్రం నుంచి రూ.7,700 కోట్లు విడుదల చేస్తామన్నారు. స్వయంగా గ్రామ సభలే పంచాయతీలో పనుల్ని నిర్దేశించుకుంటాయని తెలిపారు. తనను మధ్యప్రదేశ్‌లో అంతా మామాజీ అని పిలుస్తారని.. ఇప్పుడు ఏపీకి కూడా తాను మేనమామనే అయ్యానని మంత్రి వ్యాఖ్యానించారు. ఏ మేనమామ ఖాళీ చేతులతో రాడని.. ఏపీకి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 74,212 పక్కా ఇళ్లు, గ్రామీణ ప్రాంతాలను అనుసంధానించే రోడ్ల నిర్మాణానికి రూ.422 కోట్ల నిధులు ఇవ్వనున్నట్టు తెలిపారు. దీనికి సంబంధించిన పత్రాలను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎంలకు ఆయన అందజేశారు. 2,16,250 మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడిని మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద కేంద్రం కొనుగోలు చేస్తుందని ప్రకటించారు. దీనికి సంబంధించిన పత్రాలను కూడా సీఎం చంద్రబాబుకు చౌహాన్ అందజేశారు. ఏపీకి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, ఎక్కడా చేయి విడిచి పెట్టేది లేదని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజున కనీసం ఒక మొక్క నాటేలా సంకల్పం తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, కమలేష్ పాశ్వాన్, రాష్ట్ర మంత్రులు సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.*







# గ్రామాల రూపురేఖలు మారుస్తాం

(2వ పేజీ తరువాయి..)

ఆపడం ఎవరి తరమూ కాదు. పోలవరం ప్రాజెక్టును గోదావరి పుష్కరాల కంటే ముందే పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నిలబెట్టడంతో పాటు రైల్వే జోన్ సాధించాం. గూగుల్ డేటా సెంటర్‌తో పాటు పుట్టపర్తిలో ఆమ్కా ఫైటర్ జెట్ తయారీ యూనిట్ వస్తోంది. రాయలసీమను అన్ని రంగాల్లోనూ అగ్రస్థానంలో నిలుపుతాం. దేశంలోనే ఉద్యాన పంటలకు కేంద్రం రాయలసీమ. త్వరలోనే రూ.40వేల కోట్లతో ప్రభుత్వం, రూ.60వేల కోట్ల ప్రైవేటు ప్రైవేటు పెట్టుబడులు తెస్తాం. మదనపల్లిలో హార్టీకల్చర్ హబ్‌కు త్వరలోనే శంకుస్థాపన చేస్తాం. సత్యవేడులో హీరో మోటార్స్ సైకిళ్ల తయారీ యూనిట్ ఉంది. తిరుపతిలో బుల్లెట్ మోటార్ సైకిల్ తయారీ ప్లాంట్ వస్తోంది. ప్రజల మనిషి కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అడిగిన వెంటనే సమస్యల్ని పరిష్కరించారు. తోతాపురి మామిడి రైతులను ఆదుకునేందుకు, రహదారులు, పీఎంఏవై కోసం నిధులు ఇచ్చారు. దీనికి ధన్యవాదాలు చెప్తున్నాను. వీబీ జీరామ్‌జీ పథకం ద్వారా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. ఏపీని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తయారు చేయాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. బంగారం గనులు ఉన్న జొన్నగిరి పేరును స్వర్ణగిరిగా మార్చాం. నిస్వార్థంగా పనిచేసే కూటమి నేతలకు ప్రజలు సహకరించాలని కోరుతున్నాను. భారతమాతకు వికసిత్ భారత్‌-తెలుగు తల్లికి స్వర్ణాంధ్ర సంకల్పం చేశాం. స్వర్ణాంధ్రప్రదేశ్ అన్ స్టాపబుల్' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.


















# చదివిన ఆర్థిక శాస్త్రం కంటే

# సమాజమే ఎక్కువ నేర్పింది



- ప్రజల జీవితాల్లో మార్పే అభివృద్ధికి కొలమానం
- అందరికీ అభివృద్ధి ఫలాలు అందేలా ఆర్థిక గణాంకాల విశ్లేషణ
- 'ఎకనమిక్ ఇంటెలిజెన్స్ ఫర్ గవర్నెన్స్' సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు
- గూడూరులో తాను పెన్షన్ పంపిణీ చేసిన తులశమ్మ, పద్మమ్మ కుటుంబాల స్థితిగతులను వర్క్‌షాప్‌లో వివరించిన సీఎం

తిరుపతి (చైతన్యరథం): తాను ఆర్థిక శాస్త్రం చదివినా... పుస్తకాల కంటే సమాజం, ప్రజల నుంచే ఎక్కువ నేర్చుకున్నానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఆర్థిక వృద్ధి గణాంకాలు పెరగడం మాత్రమే కాకుండా, ఆ వృద్ధి పేదల జీవితాల్లో ఎంత మార్పు తీసుకొస్తోందన్నదే ప్రభుత్వానికి అసలైన కొలమానమని స్పష్టం చేశారు. జీఎస్‌డీపీ (GSDP), సీఏజీఆర్ (CAGR) వంటి ఆర్థిక సూచికలను విశ్లేషిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా పాలన సాగిస్తున్నామని తెలిపారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనలో భాగంగా ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో 'ఎకనమిక్ ఇంటెలిజెన్స్ ఫర్ గవర్నెన్స్' పేరుతో తిరుపతిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రెండు రోజుల వర్క్‌షాప్‌లో గురువారం సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డేటా ఆధారిత పాలన, సాంకేతికత, సమర్థవంతమైన పరిపాలన ద్వారానే రాష్ట్రాన్ని బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దగలమని పేర్కొన్నారు. దేశంలోనే తొలిసారిగా విజన్-2020 రూపొందించినప్పుడు విమర్శలు ఎదుర్కొన్నప్పటికీ, భవిష్యత్ అవసరాలను ముందుగానే అంచనా వేసి పనిచేశామని గుర్తు చేశారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం కూడా దేశానికి విజన్ డాక్యుమెంట్ అవసరమని భావించారని చెప్పారు.




ఐటీ విప్లవం ప్రపంచాన్ని కుగ్రామంగా మార్చిందని, సేవల రంగంలో విప్లవాన్ని అందిపుచ్చుకుంటేనూ అభివృద్ధి సాధ్యమవుతుందని అప్పుడే విశ్వసించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రస్తుతం డేటానే సంపదగా మారిందని, భవిష్యత్తులో డేటా ఆధారిత నిర్ణయాలకే అత్యధిక ప్రాధాన్యం ఉంటుందన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను సమర్థవంతంగా అందించడం ఎంత ముఖ్యమో, రాష్ట్రంలో సంపద సృష్టించేందుకు ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడం కూడా అంతే కీలకమన్నారు. అందుకే స్వర్ణాంధ్ర-2047 విజన్‌లో ప్రైవేట్ పెట్టుబడులను ప్రధాన అంశంగా చేరుస్తున్నామని తెలిపారు. అన్ని శాఖలకు సంబంధించిన సమాచారాన్ని సమగ్రంగా అనుసంధానం చేయడానికి డేటా లేక్ రూపొందిస్తున్నామని, ప్రభుత్వ శాఖలన్నింటి డేటాను ఒకే వేదికపైకి తీసుకొస్తున్నామని వివరించారు. ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరిచేందుకు హెల్త్ రికార్డులను పూర్తిగా డిజిటలైజ్ చేసి సంజీవని ప్రాజెక్టు అమలుకు కార్యాచరణ రూపొందించామని చెప్పారు.

### సమాజానికి తిరిగి కొంత ఇవ్వాలి...

పేద-ధనికుల మధ్య అంతరాన్ని తగ్గించేందుకు పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించామని ముఖ్యమంత్రి తెలిపారు. సమాజం ద్వారా ఎదిగిన వారు తిరిగి సమాజానికి అండగా నిలవాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని రూపొందించామని చెప్పారు. ప్రతి కుటుంబ జీవన ప్రమాణాలు మెరుగుపడటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వర్క్‌షాప్‌లో పేదల జీవన ప్రమాణాలపై మాట్లాడిన ముఖ్యమంత్రి... తాను స్వయంగా పెన్షన్ పంపిణీ చేసిన తులశమ్మ, పద్మమ్మ కుటుంబాల పరిస్థితులను ఉదహరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, డ్వాక్రా రుణాల ద్వారా ఆ కుటుంబాల జీవితాల్లో వచ్చిన మార్పును సభికులకు వివరించారు. జీఎస్‌డీపీ, సీఏజీఆర్ వంటి గణాంకాలను విశ్లేషించడం మాత్రమే కాదు, వాటి ప్రభావం ప్రజల జీవితాల్లో ఎలా ప్రతిఫలిస్తోందో అంచనావేస్తూ పాలన సాగిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంలోనే తాను ఆర్థిక శాస్త్రం చదివానని... కానీ పుస్తకాల కంటే సమాజం, ప్రజల నుంచే ఎక్కువ నేర్చుకున్నానని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల అసలు లక్ష్యం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమేనని స్పష్టం చేశారు. పేదరిక నిర్మూలనకు కేవలం గణాంకాలు సరిపోవని, ప్రతి కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా ఎదగాల్సిందేనన్నారు.

అనంతరం సభికులతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... తాను త్వరగా సంతృప్తి చెందే వ్యక్తిని కాదన్నారు. సంతృప్తి చెందితే అదే స్థితిలో ఆగిపోతామని, అందుకే ప్రజల కోసం నిరంతరం కొత్త విధానాలను అన్వేషిస్తూ ముందుకు సాగాలని సూచించారు. టెక్నాలజీని వినియోగించుకోవడంతో పాటు ఈ రంగంలో సొంత వ్యవస్థలను కూడా అభివృద్ధి చేసుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఒకే లక్ష్యంతో కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. దేశం నాకేమిచ్చింది అనే దానికంటే... దేశానికి మనమేమి చేశామనే దృక్పథంతో పనిచేయాలి అని కోరారు. భవిష్యత్ సాంకేతికతల వైపు రాష్ట్రాన్ని తీసుకెళు_న్నామని, త్వరలోనే అమరావతిలో క్వాంటం కంప్యూటర్ అందుబాటులోకి వస్తుందని వెల్లడించారు. క్వాంటం కంప్యూటర్లను తయారు చేసే సామర్థ్యాన్ని కూడా ఆంధ్రప్రదేశ్ సొంతం చేసుకునే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. తాను నిత్య విద్యార్థిగా ఉంటానని చెప్పిన సీఎం... ప్రజల జీవితాల మెరుగుదలకు చక్కటి సలహాలు ఇవ్వాలని వర్క్‌షాప్‌నకు హాజరైన వివిధ రంగాల్లోని నిపుణులు, ఆర్థిక వేత్తలను కోరారు.

### ఏపీ విధానాలు భేష్...

రెండు రోజుల వర్క్‌షాప్ సందర్భంగా వివిధ అంశాలపై ప్యానెల్ డిస్కషన్లు జరిగాయి. దీంట్లో భాగంగా కేంద్ర స్టాటస్టిక్స్, ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ శాఖ కార్యదర్శి డాక్టర్ సౌరభ్ గార్గ్, భారత ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు డాక్టర్ వి.అనంత నాగేశ్వరన్, నీతి ఆయోగ్ సభ్యులు డాక్టర్ ఆర్. బాలసుబ్రహ్మణ్యం, ప్రొఫెసర్ కేవీ రాజు, ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఎస్.మహేంద్రదేవ్‌లతో కూడిన ప్యానెల్ డిస్కషన్ను ముఖ్యమంత్రి తిలకించారు. సభికుల మధ్యే కూర్చొని ప్యానెల్ చర్చను సీఎం ఆసక్తిగా చూశారు. ఏపీలో అమలవుతున్న వినూత్న కార్యక్రమాలను నిపుణులు ప్రత్యేకంగా ప్రస్తావించారు. నియోజకవర్గాల వారీ విజన్ ప్లాన్, పీ4 కార్యక్రమం, గ్రామస్థాయిలో డేటా సేకరణ, పాలనలో ఏఐ వినియోగం వంటి అంశాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న చొరవను ప్రశంసించారు. పీ4, నియోజకవర్గాల వారీ విజన్ ప్లాన్ వంటి కార్యక్రమాలు దేశంలోని ఇతర రాష్ట్రాల్లో లేవని, వీటిని జాతీయ స్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, హెచ్ఓడీలు, జిల్లా, మండల స్థాయి ఉద్యోగులు, వివిధ యూనివర్శిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.





చైతన్యరథం

# దేశ ఆర్థికాభివృద్ధిలో ఏపీ ముందుండాలన్నదే మా ధ్యేయం

**2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే మా సంకల్పం**

**ఒక రాజకీయ పార్టీగా మేం ఏఐని ఉపయోగిస్తున్నాం**

**శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ప్రారంభోత్సవంలో మంత్రి లోకేష్**




శ్రీసిటీ (తిరుపతి) (చైతన్యరథం): 'దేశ ఆర్థికాభివృద్ధిలో మన రాష్ట్రం ముందుండాలన్నదే మా ధ్యేయం. ప్రస్తుతం 220 బిలియన్ డాలర్ల ఎకానమీగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలని కృతనిశ్చయంతో ఉన్నాం' అని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శ్రీసిటీలో శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... 'ఇక్కడున్న వాళ్లందరికీ మా సీఎం గురించి తెలుసు. ఆయన ఒక కల కన్నారంటే దాన్ని అచీవ్ చేసి తీరుతారు. ఆయనకు పెద్ద విజన్ ఉంది, ఆ కల సాకారానికి మమ్మల్ని కూడా అదే స్పీడ్‌లో పరుగెత్తిస్తున్నారు. మన ప్రధాని నరేంద్రమోదీ లాంటి గొప్ప విజనరీ లీడర్‌షిప్‌లో, న్యూ ఎడ్యుకేషన్ పాలసీ నుంచి స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, వికసిత్ భారత్ దాకా ఎడ్యుకేషన్ సిస్టమ్‌లో చాలా మార్పులు వస్తున్నాయి. మన ఎడ్యుకేషన్ మినిస్టర్ ధర్మేంద్ర ప్రధాన్ కూడా కొత్త మోడల్స్‌తో రాష్ట్రాలు ముందుండి నడిపించాలని మమ్మల్ని ప్రోత్సహిస్తున్నారు. ఈ రోజుల్లో ఏదైనా ఒక రాష్ట్రం చేసి చూపిస్తే మిగతా రాష్ట్రాలు వాళ్ళతో పోటీపడతాయని ఆయనకు తెలుసు. మొన్న మేం ఈ ఇన్‌స్టిట్యూట్ గురించి మాట్లాడుకున్నప్పుడు ఆయన నాకు ఇచ్చిన మెసేజ్ కూడా ఇదే.' అన్నారు.

## ఏపీ యువతకు వరం శ్రీసిటీ యూనివర్సిటీ

శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ప్రారంభోత్సవంలో పాల్గొనడం నాకు చాలా సంతోషంగా ఉంది. ఒక ఐడియాని తీసుకుని దాన్ని గ్రౌండ్ లెవల్లోకి తెచ్చి నిజం చేసిన శ్రీనిరాజుకి నా అభినందనలు. ఆంధ్రప్రదేశ్ లాంటి గొప్ప రాష్ట్రంలో ఇలాంటి ఒక వరల్డ్ క్లాస్ ఇన్‌స్టిట్యూట్‌ని కట్టినందుకు ఆయనకు నా ధన్యవాదాలు. ఇది నిజంగా ఏపీ యూత్‌కి ఒక పెద్ద గిఫ్ట్. ఇది కేవలం స్టార్టింగ్ మాత్రమే అని నా నమ్మకం. ఇక్కడికి వస్తున్నప్పుడు దారిలో మేం మాట్లాడుకున్నట్టుగా.. ఈ క్యాంపస్ లో ఏడాదికి 5వేల మంది స్టూడెంట్స్‌తో స్టార్ట్ చేస్తున్నాం. దానికి నేను 'కండిషన్స్ అప్లై' అని ట్యాగ్ పెడతాను. క్యాంపస్‌లో 5 వేల మందే అయినా.. మన జర్నీలో మున్ముందు ఇంకా చాలా ఎక్కువ మందే వస్తారని నాకు గట్టి నమ్మకం ఉంది. ఈరోజు కేవలం ఇంకో కొత్త యూనివర్సిటీని స్టార్ట్ చేయడం మాత్రమే కాదు, హయ్యర్ ఎడ్యుకేషన్ గురించి కొత్తగా ఆలోచించే విధానానికి ఇది ఒక పునాది అని భావిస్తున్నాను. ఇండియాకి ఇప్పుడూ నిజంగా కావాల్సింది ఇదే. నిన్న నేను గౌరవ రాష్ట్రపతి, ధర్మేంద్ర ప్రధాన్ లాంటి చాలా మంది ప్రముఖుల్ని కలిశాను. మన ఇండియాలో హయ్యర్ ఎడ్యుకేషన్ భవిష్యత్ ఎలా ఉండాలనే దానిపై మా మధ్య చాలా డిస్కషన్ జరిగింది. మనం ఇస్తున్న డిగ్రీల సిస్టమ్‌లో కచ్చితంగా మార్పు రావాల్సిన అవసరం ఉందని మాట్లాడుకున్నాం. ఇన్నేళ్లుగా.. ఎన్ని డిగ్రీలు ఇచ్చారు, ఎంతమంది పాస్ అయ్యారు అనే దాన్ని బట్టే యూనివర్సిటీల రేంజ్‌ని కొలిచేవారు. కానీ ఇక ముందు మనం సొసైటీలో ఎలాంటి మార్పు తీసుకొస్తున్నాం అనేదాన్ని బట్టే మనల్ని అంచనా వేస్తారని నేను నమ్ముతున్నాను.

## శ్రీసిటీ వర్సిటీ ద్వారా 75వేల ఉద్యోగాలు

ఇప్పుడు కేవలం డిగ్రీ ఉంటే సరిపోదు. ప్రాబ్లమ్స్‌ని సాల్వ్ చేయడం, టెక్నాలజీకి తగ్గట్టు మారడం, లైఫ్ లాంగ్ నేర్చుకుంటూనే ఉండేలా మన స్టూడెంట్స్‌ని రెడీ చేయడం చాలా ముఖ్యం. శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీని సరిగ్గా అలాంటి ఆలోచనతోనే ఏర్పాటుచేశారు. దీనిద్వారా మరో 75వేల ఉద్యోగాలు తీసుకు రావాలన్నది నా టార్గెట్. 2029కల్లా దానిని సాకారం చేయాలి. 31 దేశాల నుంచి 200 కంపెనీలు ఇప్పటికే ఇక్కడున్నాయి. మీరిక్కడ చేస్తున్నది నిజంగా మ్యాజిక్ లాంటిది. ఇండియా ఏంటో చూపించడానికి మీరొక బెస్ట్ ఎగ్జాంపుల్. గత 20 ఏళ్లుగా దీన్ని అచీవ్ చేసినందుకు శ్రీనిరాజుకి, రవి సన్నా రెడ్డి కి థాంక్స్. దీనికి ఎంతో డెడికేషన్ కావాలి. కలలు కనడం చాలా ముఖ్యం. శ్రీనిరాజు పెద్దగా కలలు కనరని నా ఫీలింగ్, ఎందుకంటే ఆయన ప్రతిరోజూ ఆ కలలోనే బతుకుతున్నారు. ఆయన పెద్ద డ్రీమర్, దాన్ని సాధించడానికి ఆయన మా అందరినీ ఎంకరేజ్ చేస్తుంటారు.

## సీఎం మమ్మల్ని పరుగులు తీయిస్తున్నారు

ఇండియా ఇప్పుడు చాలా ప్రభావవంతమైన స్థితిలో ఉంది. మన జనాభాలో దాదాపు 65% మంది 35ఏళ్లలోపు వాళ్లే. ఈ యూత్ పవర్ మనకు పెద్ద స్ట్రెంత్ అవ్వొచ్చు లేదా పెద్ద ఛాలెంజ్ కూడా అవ్వొచ్చు. ఒక యంగ్ పొలిటీషియన్‌గా నాకు ఈ రెండింటి మీదా క్లారిటీ ఉంది. నాలాంటి యువ నాయకులపై ఈ బాధ్యత ఎంతుందో నాకు తెలుసు. వికసిత్ భారత్ స్ఫూర్తితో పాటు నాకు చాలా టఫ్ బాస్ (ముఖ్యమంత్రి) ఉన్నారు. ఆయన మమ్మల్ని పరుగులు తీయిస్తున్నారు. మా గోల్ చాలా క్లియర్‌గా ఉంది. మీలో చాలా మందికి నేను ఏపీ ఐటీ మినిస్టర్‌గానే తెలుసు. అది నా 'ఇండియా హ్యాట్' అని. కానీ నాకు ఇంకా ఎక్కువ ఇష్టమైనది ఎడ్యుకేషన్ మినిస్టర్ డ్యూటీ.. అదే నా 'భారత్ హ్యాట్'. నేను ఈ రాష్ట్రానికి హెచ్‌ఆర్డీ మినిస్టర్‌ని కూడా. మనుషుల స్కిల్స్‌ని, టాలెంట్‌ని బయటకు తీస్తేనే మనం చాలా అచీవ్ చేయగలం అని నేను గట్టిగా నమ్ముతాను. టెక్నాలజీ ప్రపంచాన్ని మారుస్తుంది. అందులో డౌటే లేదు. కానీ ఆ టెక్నాలజీతో మార్పు తీసుకొచ్చే మనుషుల్ని తయారు చేసేది మాత్రం చదువే. అందుకే మనం చేసే ఏ పనికైనా విద్య ప్రధాన కేంద్రంగా ఉండాలి.

## ఇన్వెస్టర్లకి మా 3S మోడల్

శ్రీసిటీలో ఇన్వెస్ట్ చేసిన ఇన్వెస్టర్లకు నేను చెప్పేది ఒకటే. ఏపీ గవర్నమెంట్‌గా, కొత్త ఇన్వెస్ట్మెంట్స్ తీసుకురావడం మీద మాకు ఫుల్ క్లారిటీ ఉంది. ఇప్పటికే మన స్టేట్‌లో ఇన్వెస్ట్ చేసిన వాళ్ళని కలిసి, మీకు ఏవైనా ప్రాబ్లమ్స్ ఉంటే వాటిని సాల్వ్ చేయడానికి మేం ఇప్పుడు అఫీషియల్‌గా ఒక డెస్క్‌ని క్రియేట్ చేశాం. మీరు మీ బిజినెస్‌ని పెంచుకుంటున్న కొద్దీ మీ అవసరాలు మారుతాయి. పవర్ రిక్వైర్మెంట్స్ మారుతాయి. ఏపీలో మీ బిజినెస్‌ని పెంచుకోవడానికి మీకు ఫుల్ సపోర్ట్ ఇవ్వడానికే ఈ డెస్క్. ఏపీకి పెట్టుబడులకు మావద్ద 3ఎస్ మోడల్ ఉంది. స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్. ఒకసారి మేం మీ ప్రాజెక్టుకి ఓకే చెప్పామంటే, అది ఇక మీ ప్రాజెక్ట్ కాదు, మా సొంతదిగా భావిస్తాం. శ్రీ టీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ దానికి బెస్ట్ ఎగ్జాంపుల్. ఈ ప్రాజెక్టును క్లియర్ చేసినప్పుడు నేను రష్యాలో ఉన్నాను. ఒక్క నిమిషం కూడా వేస్ట్ చేయలేదు. ఫైల్ నా లాగిన్‌కి రాగానే నేను చదివాను. ఒక మీటింగ్ నుంచి ఇంకో మీటింగ్‌కు వెళ్తున్న గ్యాప్‌లో ఈ ఫైల్‌ను క్లియర్ చేశాను. ఆ మూమెంట్ నాకు పక్కాగా గుర్తుంది. మా పార్ట నర్స్ అందరికీ మేం ఇచ్చే సర్వీస్ అదే. ఇండియా డబుల్ డిజిట్ గ్రోత్ సాధించగలదని నా నమ్మకం. దానికి ప్రైవేట్ సెక్టార్, పొలిటికల్ సిస్టమ్, అధికారులు అందరూ కలిసికట్టుగా పని చేయాలి. మనమెవరమూ ఇండిపెండెంట్ కాదు, కలిసి పనిచేయాల్సిందే. ఏపీ ఇప్పటికే డబుల్ డిజిట్ గ్రోత్‌తో దూసుకెళ్తున్న రాష్ట్రం. మేం ఇంకా ఫాస్ట్‌గా అభివృద్ధి సాధిస్తాం, కానీ మాకు మీ అందరి మద్దతు కావాలి' అని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## శ్రీసిటీలో ఆ మూడు అంశాలే ప్రత్యేకతలు

శ్రీ సిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీలో నాకు బాగా నచ్చిన విషయాలు

(తరువాయి 6లో..)



# చదువుకుంటూనే సంపాదన

## శ్రీసిటీ ఇంటర్నేషనల్ వర్సిటీకి మంత్రి లోకేష్ శ్రీకారం

శ్రీసిటీ (తిరుపతి) (చైతన్యరథం): విద్యార్థులు చదువుకుంటూనే నైపుణ్యాలను సాధిస్తూ సంపాదించే వర్క్ స్టడీ మోడల్ విశ్వవిద్యాలయం శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ (SIU)ని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో SIU గ్లోబల్ అడ్వైజరీ కౌన్సిల్, గవర్నింగ్ బోర్డు, పరిశ్రమ భాగస్వాములు పాల్గొన్నారు. ఎస్ఐయు వర్క్-స్టడీ (పని చేస్తూ-చదువు) డ్యుయల్ మోడల్ విధానంలో ఏర్పాటైంది. ఈ మోడల్ ద్వారా ప్రతి విద్యార్థి స్టడీ సమయంలో నేర్చుకున్న విద్యతో పాటు వాస్తవ ఉద్యోగ అనుభవం పొంది మార్కెట్‌కు సిద్ధమవుతాడు. భారత్‌లో ప్రతిఏటా సంవత్సరానికి 90లక్షలకి పైగా గ్రాడ్యుయేట్స్ వివిధ యూనివర్సిటీల నుంచి బయటకు వస్తున్నారు. అందులో సుమారు 42.6% మంది మాత్రమే సంబంధిత నైపుణ్యాల్లో అర్హులని ఒక అధ్యయనంలో తేలింది. చాలా మంది తమ అర్హత కన్నా తక్కువ స్థాయిలో ఉద్యోగాలు పొందుతున్నారు. చాలా మంది ఉద్యోగార్థుల్లో నైపుణ్య లోటు స్పష్టంగా కన్పిస్తోంది.



### నాన్ ప్రాఫిటబుల్ విద్యా సంస్థ ఎస్ఐయు

SIU ఒక దాతృత్వ ఉద్దేశంతో స్థాపించబడింది. టెక్నాలజిస్టులు, పారిశ్రామిక నిపుణులు, దాతలు కలిసి ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. ఇది Sricity Education Foundation < AP State Private Universities Act కింద ఏర్పాటు చేయబడి, Section8 కంపెనీగా నాన్ ప్రాఫిటబుల్ విద్యా సంస్థగా పనిచేస్తోంది.

### వర్క్-స్టడీ మోడల్ ఎలా పని చేస్తుంది?

ఈ విధానంలో విద్యార్థులు తమ స్టడీలో మూడో వంతు సమయం మాత్రమే క్యాంపస్‌లో చదువుతారు. మిగిలిన సమయంలో పరిశ్రమల వద్ద ఇంటర్న్‌షిప్‌గా పనిచేస్తారు. మొదటి సంవత్సరం నుంచే విద్యార్థులకు కనీసం నెలకు రూ.10వేలు స్టైపండ్ అందుతుంది. పనిలో నిపుణత పెరిగే కొద్దీ పరిశ్రమలు స్టైపెండ్ పెంచుతాయి. నాలుగు సంవత్సరాల డిగ్రీ పూర్తి చేసే సమయానికి వాస్తవ పని-అనుభవం (సుమారు 2+ సంవత్సరాలు) వస్తుంది.

### పాఠ్యాంశాల ప్రణాళిక

కోర్సులు పరిశ్రమలతో కలిసి రూపకల్పన చేయబడతాయి. ప్రతిఏటా ఏఐ, పరిశ్రమ మార్పులకు అనుగుణంగా పాఠ్యక్ర మాన్ని నవీనీకరిస్తారు. విద్యార్థుల భవిష్యత్తు పనికి అవసరమైన నైపుణ్యాలు, సామర్థ్యాలు నేర్చుకుంటారు.

### ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్

క్యాంపస్‌లో Station-S అనే ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు చేశారు. Station-S, Gnan Circle Ventures సహాయంతో సుమారు 10 స్టార్టప్స్ ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించాయి. ఇక్కడ పరిశ్రమ అనుకూల విద్యతో పాటు జీవన నైపుణ్యాలు, సృజనాత్మక మేధస్సు పెంపొందిస్తారు.



### శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ప్రోగ్రామ్‌లు-ప్రవేశాలు, 2026-27కి అందిస్తున్న కోర్సులు

1). B.Tech - Computer Science&Engineering (School of Technology & AI)

2). B.Tech - Advanced Manufacturing (School of Advanced Manufacturing)

3). BBA - Finance&Accounts (School of Business)

4). BBA - Digital Media & Communications (School of Nova Media)

ప్రవేశాలు ఇప్పటికే ప్రారంభయ్యాయి.

ఆన్‌లైన్ దరఖాస్తు: www.thesiu.org

ప్రవేశాల సమాచారం: +91 8977763331/+91 8977763332

ఈ-మెయిల్: admissions@thesiu.org

## దేశ ఆర్థికాభివృద్ధిలో ఏపీ ముందుండాలన్నదే మా ధ్యేయం

(5వ పేజీ తరువాయి..)

*మూడు ఉన్నాయి. 1.వర్క్-స్టడీ మోడల్ (Work-Study Model): నేను దీన్ని లెగ్ (LEG) మోడల్ అంటున్నాను. అంటే గాముతీఅ (నేర్చుకో), ఙుతీఅ (సంపాదించు), Graduate (డిగ్రీ తీసుకో). ఇది చాలా చాలా ముఖ్యం. నేను ఈ మోడల్ గురించి చాలా మంది ఇండస్ట్రీ లీడర్స్‌తో, విద్యావేత్తలతో మాట్లాడాను. ఇండియాకి ఇప్పుడు పక్కాగా కావాల్సింది ఇదే అని వాళ్లు అన్నారు. డిగ్రీ రాగానే చదువు ఆగిపోకూడదు. లైఫ్ లాంగ్ నేర్చుకోవడం అక్కడే మొదలవుతుందని నేను నమ్ముతాను. మనం ఎప్పటికప్పుడు కొత్తవి నేర్చుకుంటూనే ఉండాలి. ఈ లెగ్ (LEG) మోడల్ మన ఎడ్యుకేషన్ సిస్టమ్‌నే మార్చేస్తుందని నేను నమ్ముతున్నాను. 2. ఏఐ (AI) వాడకం: మనం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) ని ఎలా వాడబోతున్నాం అనేది ముఖ్యం. ప్రతి ఇండస్ట్రియల్ రివల్యూషన్ ఎన్ని జాబ్స్ తీసేసిందో అంతకంటే ఎక్కువ జాబ్స్ క్రియేట్ చేసింది. AI కూడా అలాంటి ఒక పెద్ద ఆపర్చునిటీ. ఒక హెచ్‌ఆర్ మినిస్టర్‌గా, ఐటీ మినిస్టర్‌గా.. AIని నేను ఒక సపోర్టింగ్ టూల్‌గా చూస్తున్నాను. ఈరోజు పాలిటిక్స్‌లో కూడా మేం AIని వాడుతున్నాం. ఒక పొలిటికల్ పార్టీగా మా దగ్గర 2 టెరాబైట్ల డేటా ఉన్న డిజిటల్ లైబ్రరీ ఉంది. మేం AI వాడుతున్నాం కాబట్టే నేను ఏదైనా ప్రెస్ మీట్ లో ఉన్నప్పుడు జస్ట్ టైప్ చేస్తే చాలు ఆన్-ది-స్పాట్‌లో ఇన్ఫర్మేషన్ అంతా నా ముందుంటుంది. 3. స్టార్టప్ ఎకో సిస్టమ్ (Startup Ecosystem): ఇక్కడున్న నా చెల్లెళ్లని చూస్తున్నాను. చిన్న వ్యాపారాలు (MSME\T) ఎంత ఇంపార్టెంట్ రోల్ ప్లే చేస్తాయో మనందరికీ తెలుసు. వీళ్లలాంటి అమ్మాయిలే ఫ్యూచర్‌లో ఎక్కువ ఉద్యోగాలు క్రియేట్ చేస్తారు. అందుకే మా సీఎం నాకు ఒక క్లియర్ టార్గెట్ ఇచ్చారు. అదేంటంటే... "ఒక ఫ్యామిలీ-ఒక ఎంట్రప్రెన్యూర్ (One family, one entrepreneur). ప్రతి ఇంట్లో బిజినెస్ చేసేవాళ్లు ఒకళ్లు ఉండాలన్నది ఆయన ప్లాన్. అక్కడే AI బాగా యూజ్ అవుతుంది. వాళ్ళు కనీసం AI యూజ్ కేస్‌నైనా క్రియేట్ చేయాలి లేదా AIని వాడటమైనా చేయాలని ఆయన మాకు చెప్తున్నారు. ఒక రైతు దగ్గర్నుంచి తోపుడు బండి మీద అమ్ముకునేవాళ్ళు, కిరాణా షాపు వాళ్ళ నుంచి AI ఇంజనీర్ల దాకా... ప్రతి ఇంట్లో ఒక ఎంట్రప్రెన్యూర్ ఉండాలి. శ్రీనిరాజు గారూ... ఇది నేను మిమ్మల్ని అడుగుతున్న మూడో కోరిక. ఈ మోడల్‌ని ఎలా ముందుకు తీసుకెళ్లాలి అనేదానిపై నాకు మీ సపోర్ట్ కావాలి. మనం సక్సెస్ స్టోరీలను చూపించాలి. 'ఒక ఫ్యామిలీ, ఒక ఎంట్రప్రెన్యూర్' అనేది మాకు చాలా కీలకం కాబోతోందని మంత్రి లోకేష్ తెలిపారు. కార్యక్రమంలో శ్రీసిటీ చైర్మన్ శ్రీనిరాజు, ఎండీ రవీంద్ర సన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.*











టీటీడీ బోర్డు సభ్యుడు జి.భానుప్రకాష్‌రెడ్డి కుమార్తె వివాహ వేడుకకు సీఎం చంద్రబాబు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. గురువారం తిరుమలలోని కర్ణాటక భవన్‌లో జరిగిన వివాహ మహోత్సవానికి ఆయన వచ్చి నూతన వధూవరులు డాక్టర్ వైష్ణవి, డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డిలను ఆశీర్వదించారు. వైవాహిక జీవితంలో అడుగుపెట్టిన వారికి పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.



# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి లోకేష్



తిరుమల (చైతన్యరథం): రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ గురువారం ఉదయం కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ముందుగా వైకుంఠం క్యూకాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి ప్రవేశించిన మంత్రి లోకేష్‌కు మహాద్వారం వద్ద టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరితో పాటు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి లోకేష్ తిరుప్పావడ సేవలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్‌రెడ్డి, పులివర్తి నాని, గాలి భానుప్రకాష్, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, 'శాప్' చైర్మన్ చైర్మన్ అనిమిని రవినాయుడు, తిరుపతి జిల్లా టీడీపీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ సుగుణమ్మ, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## నూతన దంపతులను ఆశీర్వదించిన మంత్రి లోకేష్

తిరుపతి భూపాల్ హౌసింగ్‌లోని టీడీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ కె.గౌతమి శ్వేత నివాసాన్ని గురువారం ఉదయం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. కాబోయే నూతన వధూవరులైన ఏపీ కమ్మ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, కె.గౌతమి శ్వేతలను మంత్రి లోకేష్ ఆశీర్వదించారు. ఆయన సమక్షంలో వధూవరులు ఉంగరాలు మార్చుకున్నారు. గురువారం రాత్రి తిరుమలలోని శ్రీ శృంగేరీ శారద పీఠంలో నాదెండ్ల బ్రహ్మం చౌదరి, గౌతమి శ్వేత వివాహం జరగనుంది. కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# 'యువగళం' బంధం... తరగని అనుబంధం

### టీడీపీ సైనికులను పేరుపేరునా పలకరించిన లోకేష్

తిరుపతి (చైతన్యరథం): తన వెంట నడిచిన వారిని మర్చిపోని మంత్రి నారా లోకేష్ పాదయాత్ర బంధం శాశ్వతమని చాటిచెప్పారు. ఏ వేదికైనా, ఏ వేడుకైనా అక్కడ యువగళం పాదయాత్రలో పాల్గొన్నవారు కనిపిస్తే పేరు పెట్టి పలకరించి, ఆగి మాట్లాడి వెళ్లే నారా లోకేష్ యువగళం బంధం.. తరగని అనుబంధం అని మరోసారి నిరూపించారు.

కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి వివాహం సందర్భంగా.. కాబోయే దంపతులను ఆశీర్వదించేందుకు తిరుపతిలో వధువు ఇంటికి వెళ్లారు మంత్రి నారా లోకేష్. అక్కడ యువగళం పాదయాత్రలో తనతో పాటు ఎండనక, వాననక నడిచిన టీడీపీ సైనికులు కనిపించారు. అక్కడే ఆగి అందరినీ పేరుపేరునా పలకరించి వారితోపాటు కూర్చున్నారు. దాదాపు 15 నిమిషాల పాటు మాట్లాడిన లోకేష్ యువగళం పాదయాత్ర నాటి సంగతులను గుర్తుకు తెచ్చుకున్నారు. నాటి వైసీపీ ప్రభుత్వం అణచివేతను ఎదిరించి



మరీ పాదయాత్రను ముందుకు తీసుకెళ్లడంలో ఒక సైన్యంలా పనిచేశారని ప్రశంసించారు. పాదయాత్రలో ఉద్యోగాల కల్పన అవసరాన్ని గుర్తించి ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీ నెరవేర్చేందుకు తీసుకువచ్చిన పెట్టుబడులు కల్పించిన ఉద్యోగాలను 'యువగళం' దళానికి వివరించారు. జాబ్ క్యాలెండర్, టీచర్ పోస్టుల భర్తీ, కానిస్టేబుళ్ల నియామకాలు చేపట్టామని తెలిపారు. కార్యకర్తే అధినేత నినాదంతో టీడీపీ కేడర్ సాధికారత సాధించేందుకు చేస్తున్న కృషిని తెలియజేశారు.

సూర్యప్రకాష్ ఎలా ఉన్నావు అంటూ యోగక్షేమాలు కనుక్కున్నారు. ఏమప్పా! వెంకటప్ప కుశలమేనా అని పలకరించారు. చంద్రా బాగున్నావా? అని ఆరా తీశారు. ఎల్లప్ప, లక్ష్మీపతిలతో పాదయాత్ర జ్ఞాపకాలు పంచుకున్నారు. ఒక ఇంటి వాడు కాబోతున్న నాదెండ్ల బ్రహ్మం చౌదరికి శుభాకాంక్షలు తెలిపారు. కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. జస్వంత్, రవినాయుడులతో మిగిలిన యువ బృందం గురించి అడిగి తెలుసుకున్నారు.

# గ్రామీణాభివృద్ధిలో ఏపీని అగ్రగామిగా నిలుపుతాం

- రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర సహకారం అపూర్వం
- దేశంలోనే నిధుల కేటాయింపులో మూడో స్థానం
- గత ప్రభుత్వంలో 24వ స్థానం.. నేడు మొదటి స్థానం
- 125 రోజులకు పని దినాలు పెంపుతో ఉపాధి భరోసా
- వీబీ జీ రామ్‌జీ ప్రారంభోత్సవంలో పవన్‌కళ్యాణ్



రైల్వేకోడూరు(చైతన్యరథం): భవిష్యత్తు భారతదేశం కేవలం నగరాల అభివృద్ధిలోనే లేదు.. సంపన్నమైన, సమ్మిళిత అభివృద్ధి కలిగిన గ్రామాల్లో ఉంది.. గ్రామీణ భారతానికి కొత్త శక్తినిచ్చేలా "వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ" (వీబీజీరామ్‌జీ) పథకం నూతనంగా సేవలు అందించ నుందని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. ఆంధ్రప్ర దేశ్ ప్రగతికి, భవిష్యత్తుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకా రం ఎనలేనిది. దేశంలో వీబీ జీ రామ్ జీ నిధుల కేటాయింపులో ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం తృతీయ స్థానం కల్పించడం కేంద్రం అందిస్తున్న సహకారానికి మచ్చుతునక అని కొనియాడా రు. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశంలో మొదలు పెట్టబోతున్న వీబీ జీ రామ్ జీ పథకాన్ని గురువారం రైల్వే కోడూ రు నియోజకవర్గం ముక్కావారిపల్లెలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, సీఎం చంద్రబాబు, పెమ్మసాని చంద్రశేఖర్, కమలేష్ పాశ్వాన్‌తో కలిసి లాంఛనంగా ప్రారం భించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పవన్‌కళ్యాణ్ మాట్లా డుతూ "జాతీయస్థాయి కార్యక్రమానికి రైల్వేకోడూరు నియోజక వర్గం వేదిక కావడం ఆనందంగా ఉంది. ఇటీవల ఢిల్లీ పర్యటన లో శివరాజ్ సింగ్ చౌహాన్‌ని కలిసి పథకాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించాలని కోరిన వెంటనే ఒప్పుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రామికుల పని దినాలను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచడం ద్వారా అదనంగా 25 రోజులు ఉపాధి భరోసా లభిస్తుంది. దీని ద్వారా పల్లెల్లో ఆర్థిక వృద్ధి పెరుగుతుం ది. పథకంలో 2026- 27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం రూ.7,700 కోట్లను కేటాయిం చింది. రాష్ట్ర ప్రభుత్వ వాటాతో కలుపుకుంటే రూ.12,845 కోట్లను పథకానికి ఖర్చు చేయనున్నాం. ఇది భారతదేశంలోనే మూడవ అతిపెద్ద కేటాయిం పు అని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కార్యక్రమంలో 24వ స్థానంలో అట్టడుగున ఉన్న రాష్ట్రాన్ని 1వ స్థానానికి తీసుకువచ్చేలా పనిచేశాం. 2025లో జాతీయ పురస్కారాలను సాధించడంలో ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో నిలిచింది. అభివృద్ధి అంటే కేవలం పనులు చేయడమే కాదు ఆ పనులు చేసే శ్రామికుల జీవనానికి కూడా భరోసా అందించే కార్యక్రమం కావాలి అని తెలిపారు.

## కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం

- పొగాకుకు గిట్టుబాటు ధర కల్పనకు చర్యలు
- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి



ఒంగోలు(చైతన్యరథం): పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి అన్నారు. గురువారం ఒంగోలు (పేర్నమిట్ట) పొగాకు వేలం కేంద్రంలో వేలం ప్రక్రి యను పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నా రు. వేలంలో'నో బిడ్' సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వ్యాపారులందరూ చురుగ్గా వేలంలో పాల్గొని రైతులకు న్యాయం చేయాలన్నా రు. కూటమి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని, పొగాకు పండించే రైతు లకు ఖచ్చితంగా గిట్టుబాటు ధర కల్పిం చేలా అన్నిరకాల చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు. వేలం కేంద్రాలలో రైతులకు ఎలాం టి నష్టం జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వ్యాపారులు అందరూ వేలంలో చురుగ్గా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాపారులతో సమ న్వయం చేసుకుని రైతుల పొగాకును కొనుగోలు చేసేలా చూడాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని పొగాకు రైతులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ముఖ్య మంత్రి చంద్రబాబు మంత్రులను, ప్రజా ప్రతినిధులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ నేపథ్యం లోనే మేము వేలం కేంద్రాలను పరిశీలి స్తూ రైతులకు అండగా ఉంటున్నామని తెలిపారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల గత ఏడాది బర్లీ పొగాకు అమ్ముడుపోక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని మంత్రి గుర్తు చేశారు. ఆ సమయంలో మన ప్రభుత్వం స్పందించి రూ.300 కోట్లు కేటాయించి ఆ పొగాకును కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిందని గుర్తుచేశారు.

## ప్రాచీన ఆలయాల అభివృద్ధికి సీజీఎఫ్ నిధులు

### దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



ప్రొద్దుటూరు(చైతన్యరథం): దేవా దాయ శాఖ మంత్రి ఆనం రామనారా యణరెడ్డి గురువారం కడపజిల్లా ప్రొద్దు టూరు నియో జకవర్గంలో పర్యటించా రు. మొదటగా ప్రొద్దుటూరు పట్టణం లోని పప్పుల బజార్ వీధిలో నూతనంగా నిర్మించి పునః ప్రారంభించిన శ్రీశ్రీశ్రీ గంగమ్మ దేవాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డితో కలిసి సందర్శించారు. అనంతరం రాజుపాలెం మండలం వెల్లెల గ్రామం చెన్నకేశవ-సంజీవరాయ స్వామి దేవస్థానం, భీమ లింగేశ్వర స్వామి దేవస్థానాలను సంద ర్శించారు. అనంతరం సీజీఎఫ్ నిధుల తో ఆలయ అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మీడి యాతో మాట్లాడుతూ వెల్లెల గ్రామం లోని చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన దేవాలయాల అభివృద్ధికి కామన్ గుడ్ ఫండ్ ద్వారా నిధులు మంజూరు చేయడం ఆనందంగా ఉందన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు అవసరమైన అదనపు నిధుల మంజూ రుపై కూడా సానుకూలంగా పరిశీలిస్తా మని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రొద్దుటూరు నియోజక వర్గంలోని 12 దేవాలయాలకు రూ.15 కోట్లకు పైగా కామన్ గుడ్ ఫండ్ నిధు లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. అలాగే కడప జిల్లా వ్యాప్తంగా రూ.55 కోట్లకుపైగా సీజీఎఫ్ నిధులతోదేవాలయ అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమ తులు మంజూరు చేసినట్లు తెలిపారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా భజన మందిరాలు, ప్రార్థనా మందిరాలు, దేవాలయ అను బంధ సౌకర్యాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని వివరించా రు. అందుబాటులో ఉన్న స్థల విస్తీర్ణాన్ని బట్టి 10సెంట్ల స్థలానికి రూ.20లక్షలు, 20సెంట్ల స్థలానికి రూ.30లక్షల వరకు నిధులు మంజూరుచేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ప్రొద్దు టూరు నియోజకవర్గం నుంచి కనీసం 30 దేవాలయాలను శ్రీవాణి ట్రస్ట్ కింద భజన మందిరాల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.

## ఏవియేషన్ రంగ అభివృద్ధికి కార్యాచరణ




- కేంద్రమంత్రితో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి భేటీ
- కొత్త విమానాశ్రయాలు, సీప్లేన్ ప్రాజెక్టులు, ఏరోస్పేస్ పెట్టుబడులపై విస్తృత చర్చ

ఢిల్లీ/అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో రాబోయే 20ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విమానాశ్రయాల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నా మని పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి మార్గనిర్దేశకత్వంలో రాష్ట్రం లోని ప్రతి 150 కిలోమీటర్ల పరిధిలో ఒక ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలనే వ్యూహాత్మక లక్ష్యంతో ప్రభుత్వం ముందు కు సాగుతోందని వివరించారు. ఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడిని ఆయన కార్యాల యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో ఏవియేషన్ రంగ అభివృద్ధికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక, రూట్ మ్యాప్, పెండింగ్‌లో ఉన్న అను మతులు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. రాష్ట్రంలో ఏవి యేషన్ రంగ పురోగతిని వేగవంతం చేయడంతో పాటు, కొత్త విమానాశ్రయా లకు అవస రమైన కేంద్ర అనుమతుల మంజూరు, ప్రాంతీయ..అంతర్ రాష్ట్ర విమాన సర్వీసుల విస్తరణకు చేపట్టాల్సిన వ్యూహాత్మక చర్యలు, ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన క్లస్టర్ అభివృద్ధి ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణ వంటి అంశాలను ఇరు మంత్రులు సమీక్షించారు.

### ఎయిర్‌స్పేస్, సీప్లేన్ సేవలపై చర్చ

పుట్టపర్తి సమీపంలో ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ ఫ్లైట్ టెస్టింగ్ కార్యకలాపాల కోసం ప్రత్యేక ఎయిర్‌స్పేస్ ఏర్పాటు చేయడం, వాటి నియంత్రణ ప్రక్రియకు సంబంధించిన మార్గదర్శ కాల రూపకల్పన, అవసరమైన ఆమోదాలపై కూడా మంత్రులు చర్చించారు. రాష్ట్రంలోని నదులు, జలాశయాల్లో ప్రతిపాదిత 10 ప్రాంతాల్లో వాటర్ ఏరోడ్రోమ్‌ల అభివృద్ధి ద్వారా సీప్లేన్ సేవలను ప్రారంభించే అంశంపై సమావేశంలో ప్రస్తావించారు. అలాగే ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో జాయింట్ డెవలప్ మెంట్ నమూనాల ద్వారా హెలిపోర్టుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కోరారు. జాయింట్ వెంచర్లు, ప్రాంతీయ అనుసంధా న పథకం కింద స్థానిక విమానాశ్రయాల అభివృద్ధి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వర్టీపోర్ట్ వంటి అధునాతన వైమానిక మౌలిక సదుపాయాల ఏర్పాటుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలపై కూడా ఇరువురు మంత్రులు చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో ప్రముఖ ఏవియేషన్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. ఏరోస్పేస్ తయా రీ, మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్, ఏవియేషన్ శిక్షణ, లాజిస్టిక్స్, అనుబంధ పరిశ్రమల ఏర్పాటుతో పాటు భవిష్యత్ తరా ల అవసరాలకు అనుగుణమైన సమగ్ర ఏవియేషన్ ఎకోసిస్టమ్‌ను రాష్ట్రంలో అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిం చిందని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ, ఐ అండ్ ఐ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబు, మారిటైమ్ బోర్డు సీఈవో ప్రవీణ్ ఆదిత్యతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాజధాని అమరావతిపై జగన్ కక్ష కట్టారు

- మూడు రాజధానులంటే 11 సీట్లిచ్చారు
- మావిగన్‌తో ఇక ప్రజలే భూ స్థాపితం చేస్తారు
- విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి(చైతన్యరథం): శరవేగంగా నిర్మాణం జరుపుకుం టున్న ఆంధ్రుల కలల రాజధాని అమరావతిపై జగన్‌రెడ్డి కక్ష కట్టాడని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం జరి గిన గ్రీవెన్స్ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జగన్‌రెడ్డి వ్యవహార శైలిని దుయ్యబట్టారు. రాష్ట్ర విభజన అనంతరం జరిగిన అసెంబ్లీ సమా వేశాల సాక్షిగా అమరావతి రాజధాని అయితే తనకు ఎటువంటి ఇబ్బందీ లేదని స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రైతుల నుంచి 30,000 ఎకరాలు తగ్గకుండా చూడాలని అప్పట్లో జగన్ సలహా ఇచ్చిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల అనంతరం మూడు రాజధానులు అంటూ కాల యాపన చేశాడన్నారు. మూడు చోట్ల ఒక్క ఇటుక కూడా వేయలేదని దుయ్యబట్టారు. అధికారంలో ఉన్న ఐదేళ్లూ మూడు రాజధానుల పేరుతో కాలక్షేపం చేసి తన కోసం మాత్రం రూ.450 కోట్లతో ప్యాలెస్ నిర్మించుకున్నాడని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రతిపాదించిన మూడు రాజధానులను ప్రజలు తిరస్కరించి 11 సీట్లకు పరిమితం చేశారు. ఇప్పుడు జగన్ మావిగన్ వ్యాఖ్యల తో సున్నాతో వైసీపీని భూ స్థాపితం చేయడం ఖాయమని స్పష్టం చేశారు. ఐదేళ్ల సర్వనాశనం చేసిన రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు మళ్లీ పునర్నిర్మిస్తున్నారని తెలిపారు. రాజధాని ఉండాలంటూ అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేయడంతో పాటు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడం, ఆంధ్రప్రదేశ్‌ను మిగిలిన రాష్ట్రాలతో పోటీ పడే విధంగా అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దేశ, విదేశాలు తిరుగుతూ పెట్టుబడిదారుల్లో నమ్మకం కల్పిస్తూ వారికి భరోసా ఇస్తున్నారని వెల్లడించారు. దీంతో ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని చెప్పారు. అదేవిధంగా ప్రపంచ విఖ్యాత విద్యాసంస్థలు కూడా రాష్ట్రానికి వస్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రాన్ని నాశనం చేయ డానికే జగన్ మావిగన్ వ్యాఖ్యలు చేస్తున్నాడని మండిపడ్డారు.

# మీది విధ్వంసం.. మాది అభివృద్ధి

- పెట్టుబడులు అడ్డుకునే కుట్రలు ఆపండి
- నాడు మూడు ముక్కలాటతో అయోమయం
- నేడు మావిగన్ పేరుతో రాజకీయం
- కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్




అమరావతి(చైతన్యరథం): రాష్ట్రం కోరుకుంటున్నది బ్రాండ్ జగన్‌ని కాదు..అభివృద్ధి ఆంధ్రప్రదేశ్‌ను.. గత ఐదేళ్ల డార్క్ రూమ్ పరిపాలనను, విధ్వంసాన్ని కళ్లారా చూశారు కాబట్టే 11 స్థానాలకే పరిమితం చేసి ఇంటికి సాగనంపారని కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ మండిపడ్డారు. గురువారం సచివాలయంలో జగన్‌రెడ్డి మావిగన్ వ్యాఖ్యలపై మంత్రి ఘాటుగా స్పందించారు. విలేకరుల సమావేశం అని పిలిచి వారు అడిగే ప్రశ్నలకు కూడా సమాధానం చెప్పలేక ముఖం చాటేసి వెళ్లిపోవడం జగన్ నైజం. నేను ఎవరికీ జవాబుదారీ కాదు అని చెప్పుకోవడమే ఆ ప్రెస్‌మీట్ సారాంశం అని జనం అర్థం చేసుకుంటున్నారు. వైసీపీ ఐదేళ్లలో 'మూడు రాజధానులు' పేరుతో అయోమయాన్ని సృష్టించారు. ఆ మూడు రాజధానుల్లో కనీసం ఒక్క ఇటుకైనా పెట్టారా? ఒక దోసెడు ఇసుకైనా వేశారా? అని ప్రశ్నించారు. కానీ ప్రజాధనం రూ.500 కోట్లు తగలేసి రిషికొండకు గుండు గీకి ఒక లగ్జరీ ప్యాలెస్ నిర్మించుకున్నారని వ్యాఖ్యానించారు. గతంలో మూడు రాజధానులన్నారు.. ఇప్పుడు 'మావిగాన్' అంటూ సరికొత్త పేర్లు ఎత్తుకుంటున్నారు. వారంరోజులు పోతే మళ్లీ కొత్త పేరు తెరపైకి తెస్తారు. గత ప్రభుత్వంలో ప్రతి దాంట్లో కమీషన్ల కోసం సాఫ్ట్‌వేర్ కంపెనీల నుంచి అండర్‌వేర్ కంపెనీల వరకు అన్నింటినీ రాష్ట్రం నుంచి తరిమేశారని మండిపడ్డారు. ప్రస్తుతం దేశమంతా ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తోంది. భారీగా పెట్టుబడులు తరలివస్తుంటే ప్రతిపక్షం తట్టుకోలేక పెట్టుబడిదా రులకు దొంగ మెయిల్స్ పంపుతూ కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం విష ప్రచారాలు, శవ రాజకీయాలు, కులాల మధ్య కొట్లాటలు పెట్టడమే మీకు వెన్నతో పెట్టిన విద్య అని స్పష్టం చేశారు.


# పరిశ్రమలతో సీమలో పారిశ్రామిక ప్రగతి

- స్టీల్ ప్లాంట్‌తో వేలాది మందికి ఉపాధి
- ఓర్వలేక జగన్ డైవర్షన్ పాలిటిక్స్
- కూల్చడాలు, దోపిడీలే జగన్ క్రెడిట్
- జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత
- స్టీల్ ప్లాంట్ ప్రారంభ ఏర్పాట్ల పరిశీలన



జమ్మలమడుగు/కడప(చైతన్యరథం): రాయలసీమలో పరిశ్రమలు నెలకొల్పు తూ, ఈ ప్రాంత యువత ఉజ్వల భవి ష్యత్తుకు సీఎం చంద్రబాబు పునాదులు వేస్తున్నారని జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్.సవిత తెలిపారు. జమ్మలమడుగులో ఏర్పాటు చేయబోయే స్టీల్ ప్లాంట్‌తో యువతకు ఉపాధి లభించడమే కాకుం డా ఈ ప్రాంత రూపురేఖలే మారనున్నా యని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగు తున్న అభివృద్ధితో సీఎం చంద్రబాబుకు వస్తున్న పేరు ప్రఖ్యాతలను చూసి జగన్ రెడ్డి ఓర్వలేకపోతున్నారని మండిపడ్డా రు. ప్రజలను డైవర్ట్ చేయడానికి డైవ ర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడు తున్నారని, ఆయనకున్న క్రెడిట్ ఏమిటో ప్రజలంద రికీ తెలుసని విమర్శించారు. జమ్మల మడుగు సున్నపురాళ్లపల్లె వద్ద రూ. 16,350 కోట్లతో శుక్రవారం చేపట్టబోయే స్టీల్ ప్లాంట్ నిర్మాణ పను ల ఏర్పాట్లను ఎమ్మెల్యేలు ఆదినారా యణరెడ్డి, పుత్తా కృష్ణా చైతన్యరెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షులు భూపేశ్‌రెడ్డి, ఇతర కూటమి నేతలతో కలిసి గురు వారం పరిశీలించారు. అనంతరం తన ను కలిసిన విలేకరులతో మాట్లాడారు. రాయలసీమలోని అన్ని ప్రాంతాలను సీఎం చంద్రబాబు అభివృద్ధి చేస్తున్నారు. పరిశ్రమ లను ఏర్పాటు చేయడమే కాకుండా సాగునీటి ప్రాజెక్టులను నిర్మి స్తున్నారు. ముఖ్యంగా రాయలసీమలోని కర్నూలు, చిత్తూరు, కడప సహా అన్ని జిల్లాల్లోనూ పెద్దఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేస్తూ ఈ ప్రాంత యువతకు ఉజ్వల భవిష్యత్తు కల్పించే దిశగా అడుగులు వేస్తున్నారు. స్టీల్ ప్లాంట్‌తో వేలాది మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభించనుందని తెలిపారు. జగన్‌రెడ్డికి ఉన్న క్రెడిట్ ఏమిటో ప్రజలందరికీ తెలుసు..దానిని చోరీ చేయాల్సిన దుస్థితి తమకు పట్టలేదని తెలిపారు. ప్రజా వేదికను కూల్చివేయడం, అన్న క్యాంటీన్లు మూసివేసి పేదల కడుపు కొట్టడం, దోచుకోవడం ఇవే జగన్ క్రెడిట్ అని విమర్శించారు. అయిదేళ్లలో ఒక్క పరిశ్రమను జగన్ ఏర్పాటు చేయలేదన్నారు. జే ట్యాక్స్ పేరుతో ఉన్న పరిశ్రమలను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి నుంచి ప్రజల దృష్టి మరల్చడా నికి జగన్ డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. అంతకుముందు స్టీల్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవ ఏర్పాట్లను, హెలీ ప్యాడ్‌ను సవిత పరిశీలించారు.

# అల్పపీడనంతో వర్ష సూచనలు




అమరావతి(చైతన్యరథం): వాయువ్య బంగాళాఖాతం, ఆనుకుని ఉన్న ఉత్తర ఒడిశా-పశ్చిమబెంగాల్ తీరప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడిందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఇది రాబోయే 2-3 రోజుల్లో ఇది మరింత బలపడే అవకాశం ఉందన్నారు. దీని ప్రభా వంతో రానున్న మూడురోజులు ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఒకటి, రెండుచోట్ల భారీ వర్షాలు, మిగతా చోట్ల పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. తీరం వెంబడి గంటకు 40-50 కిమీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. శుక్రవారం మేఘావృతమైన వాతావరణంతోపాటు శ్రీకాకుళం, పోలవరం, కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లో కొన్నిచోట్ల పిడు గులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈదురుగాలులు, ఉరుములతో వర్షం పడే సమ యంలో ప్రజలు చెట్ల కింద, భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడొద్దని సూచించారు. వర్షపు గాలుల వల్ల ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిపడి ఉంటే వాటిని గమనిస్తూ వీలైనంత దూరంగా ఉండాలని సూచించారు.

# పవర్‌గ్రిడ్ ప్రాజెక్టులతో ముందుకురండి

- ప్రభుత్వ పరంగా సహకారం అందిస్తాం
- సీఎస్‌ఆర్ నిధులతో సాయమందించండి
- సీఎండీని కలిసిన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి



అమరావతి(చైతన్యరథం): పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీఎండీ వంశీ రామమోహన్‌ను హర్యానాలో గురు గ్రామ్‌లోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ప్రధాన కార్యాలయంలో గురువారం ఆర్‌అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి కలిశారు. సీఎస్‌ఆర్ నిధులు ఇవ్వాలని కోరారు. నంద్యాల జిల్లాలో తన సొంత నియోజకవర్గం బనగానపల్లెలోని కొలిమిగుండ్ల మండలం నందిపాడు గ్రామంలో పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రస్తుతం హై వోల్టేజ్ ట్రాన్స్‌మిషన్ లైన్స్ ప్రాజెక్ట్ నిర్మాణంలో ఉంది. ఈ నేపథ్యంలో బనగానపల్లెలో మౌలిక సదుపాయాల కల్పనకు సీఎస్‌ఆర్ కింద నిధుల విడుదలకు సహకరించాలని కోరారు. బనగానపల్లెలోని జుర్రేరు వాగు వరద ప్రవాహానికి వర్షాకాలంలో స్థానిక నివాస ప్రాంతాలు, వ్యవసాయ పంట భూములు ముంపునకు గురవు తున్న పరిస్థితిని వివరించారు. ఈ క్రమంలో జుర్రేరు వాగు సుందరీకరణ, వరద నివారణ కోసం రూ 4.95 కోట్లతో నిర్మించ తలపెట్టిన రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం సాయం చేయాలని కోరారు. బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలకు సీఎస్‌ఆర్ నిధుల కింద రూ.2 కోట్ల విలువైన వైద్య పరికరాలు అందజేయాలని విజ్ఞప్తిచేశారు. మంత్రి ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించి సీఎస్‌ఆర్ నిధులతో బనగానపల్లె అభివృద్ధికి సహకరిస్తామని సీఎండీ హామీ ఇచ్చారు. ఏపీలో పవర్ గ్రిడ్ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని, కొత్త ప్రాజెక్టులతో ఆంధ్రప్రదేశ్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు ముందు కురావాలని ఆహ్వానించారు.

# వైసీపీ హయాంలో గట్లు తొలగించి భూ కబ్జా

- అసైన్‌మెంట్ భూమిని ఆక్రమించిన కౌలుదారులు
- నందవరం భూవివాదం.. అధికారుల దురుసు ప్రవర్తన
- అడంగల్‌లో పేరున్నా దక్కని భూమి.. ఆపై బెదిరింపులు
- ప్రజావినతుల్లో సమస్యలను విన్నవించిన బాధితులు
- అర్జీలు స్వీకరించిన మంత్రి గొట్టిపాటి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల



మంగళగిరి(చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం సున్నంపాడు గ్రామానికి చెందిన గుళ్ళపల్లి గాంధారి టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో తన సమస్యపై గోడు వెళ్లబోసుకున్నారు. తెల్లదేవ రపాడు గ్రామంలోని సర్వే నంబర్ 151/1లో తమకి 4 ఎకరాల 78 సెంట్లు సాగు భూమి ఉంది. తమ పొలానికి ఆనుకుని ఉన్న పొరుగు భూస్వామి దేవినేని రామలింగేశ్వరరావు తన భూమిని అమ్ముకునే క్రమంలో సర్వేయర్ రాజేంద్ర ప్రసాద్‌తో అక్రమంగా కొలతలు వేయించారు. తనకు చెందిన సుమారు 50 సెంట్ల భూమి పక్కవారి చేతిలోకి వెళ్లిపోయింది. ఆ భూమిని ఇప్పటికే వేరే వాళ్లకు దొంగతనంగా రిజిస్ట్రేషన్ చేసి రెండు చేతులు మార్చారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఆర్టీసీ చైర్మన్ కొనక ళ్ల నారాయణరావు అర్జీలు స్వీకరించారు.

### భూమి కౌలుకు తీసుకుని ఆక్రమించారు

పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం లింగంగుంట్ల గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ 1985లో మార్కాపురం జిల్లా యర్రగొండపాలెంలో తన భార్య సారెకుక్క మరియమ్మ పేరు మీద ప్రభుత్వం ఎస్సీ అసైన్ మెంట్ భూమికి సంబంధించిన ఒరిజినల్ డి.కె పట్టా మంజూరు చేసింది. ఇద్దరికి కౌలుకు ఇవ్వగా స్థానిక తహసీల్దారు, ఆర్డీవోలకు లంచాలు ఇచ్చి సర్వే నెం.923/3 ఎ.4-75 సెంట్లు నల్లబోతుల పిచ్చమ్మ, సర్వే నెం.810/సి ఎ.5-00 ఎకరాలు దూదేకుల చాందమ్మ అనేవారువారి పేర్లపై పట్టాదారు పాస్ పుస్తకాలు పొందారు. ఇప్పుడు తమ భూమిని దౌర్జన్యంగా సాగు చేసుకుంటున్నారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### మరొకరి పేరుతో స్థలం రిజిస్ట్రేషన్

కర్నూలు జిల్లా నందవరంకు చెందిన చిన్న మల్లికార్జున గౌడ్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. సర్వే నంబరు 382-3 పరిధిలో తనకి 0.30 సెంట్ల స్థలం ఉంది. ఎమ్మిగనూరు సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో ఈ 0.30 సెంట్ల స్థలాన్ని కొందరు అక్రమంగా వేరే వాళ్ల పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### భూమిని ఆక్రమించి బెదిరింపులు

నంద్యాల జిల్లా భీమవరం గ్రామానికి చెందిన సామేలు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. సర్వే నంబర్ 30/1 లో ఉన్న తన ఎకరంన్నర భూమికి సంబంధించి అడంగల్ రికార్డులలో స్పష్టంగా తన పేరే నమోదై ఉంది. అయితే గత 10 సంవత్సరా లుగా అదే ప్రాంతానికి చెందిన వెంగన్న కుమారుడైన రాముడు అనే వ్యక్తి ఈ భూమిని అక్రమంగా ఆక్రమించుకుని సాగు చేస్తు న్నాడు. తన పొలంలోకి వెళ్లడానికి ప్రయత్నిస్తే తీవ్రమైన పదజాలంతో దూషిస్తూ చంపేస్తామని బెదిరింపులకు గురిచేస్తున్నా డు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### 22-ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించాలి

బాపట్ల జిల్లా రేపల్లెకు చెందిన అలపరి ఈశ్వరమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేసూ తమ గ్రామంలో సర్వే నంబర్లు 274/2, 274/3, 274/4లలో గల భూమి తమకు వంశపారంపర్యంగా వస్తున్న పట్టా భూమి. అయితే ఈ భూమిని పొరపాటున దేవదాయ శాఖకు సంబంధించిన నిషేధిత ఆస్తుల జాబితా 22-ఏలో చేర్చడం జరిగింది. దీనిపై గతంలోనే స్పందించిన అధికా రులు పట్టా భూమిని పొరపాటున ఈ జాబితాలో చేర్చి ఉంటే.. తగిన విచారణ చేసి జూన్ 22 నాటికి ఎన్‌వోసీ ఇస్తామని హామీ ఇచ్చారు. తమ భూమికి సంబంధించిన రికార్డులను నిష్పక్ష పాతంగా విచారించి, 22-ఏ నిషేధిత జాబితా నుంచి తమ సర్వే నెంబర్లను తొలగించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

### పాస్ పుస్తకం ఇప్పించండి

కృష్ణా జిల్లా కంకిపాడుకు చెందిన పొన్నాడ రోజా గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. సర్వే నంబర్ 279లో తమకి 2ఎకరాల 40సెంట్ల భూమి ఉంది. సదరు సర్వేనంబర్‌లో ఉన్న తనభూమికి సంబంధించి అధికారికంగా సర్వే నిర్వహించి తనకు చట్ట బద్ధంగా అందవలసిన రైతు భూమి గుర్తింపు పాసుపుస్తకాన్ని త్వరితగతిన ఇప్పించాల్సిందిగా కోరారు.

# పల్లెలను అభివృద్ధి చేసుకుందాం

- గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు
- వైసీపీ పాలనలో ఉపాధి హామీని తాకట్టు పెట్టారు
- అందులో 32 పనులను చేర్చింది చంద్రబాబుదే
- వీబీ జీ రామ్ జీ ప్రారంభంలో మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం(చైతన్యరథం): గ్రామాల్లో సదుపాయాల కల్పనే లక్ష్యంగా గతంలో ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టామని, ఇప్పుడు వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాక్ష్యాత్కరించేలా వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజర్ ఆజీవిక మిషన్ పథకానికి శ్రీకారం చుట్టినట్లు గనులు, భూగర్భ వనరులు,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం మేకవానిపాలెంలో వీబీ జీ రామ్ జీ కార్యక్రమం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.విధుల్లో ఉన్న ఉపాధి హామీ కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశంలో కల్పిస్తున్న సదుపాయాల గురించి ఆరా తీశారు. గతంలో వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలనే లక్ష్యంతో ప్రత్యేక కార్యక్రమానికి రూపకల్పన చేశారు. కానీ ప్రభుత్వం వద్ద డబ్బు లేకపోవడంతో పనికి ఆహార పథకాన్ని నాడు చంద్రబాబు ప్రతిపాదించారు. తర్వాత మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంగా పేరు మార్చి చేసిన పనికి వేతనం చెల్లించారు. 2014లో దేశంలోనే తొలిసారిగా మెటీరియల్ కాంపొండ్ జత చేసిన ఘనత చంద్రబాబుదే. అప్పటి వరకు కాలువలు తవ్వడం, చెరువులు తవ్వడం, రోడ్లు వేసేందుకు మట్టి తవ్వడం మాత్రమే ఉంటే.. చంద్రబాబు సూచనలతో గ్రామాల్లో 32 రకాల పనులను చేర్చారు. ఫలితంగా సీసీ రోడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణం కూడా చేపట్టడం జరిగిందని వివరించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉపాధి హామీ పథకాన్ని రాష్ట్రంలో గాలికి వదిలేసి కేంద్ర నిధులను కూడా దారి మళ్లించడంతో గ్రామాల్లో కనీస సదుపాయాలు లేకుండా చేశారని ధ్వజమెత్తారు.

## మారీచుడిలా జగన్ వేషాలు మార్చారు

**మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి**




ఒంగోలు(చైతన్యరథం): మారీచుడిలా జగన్ వేషాలు మార్చా రని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం కోసం పాకు లాడుతూ కబుర్లు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రకాశంజిల్లాలో మంత్రి పర్య టించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గతంలో అమరావతికి సపోర్టుగా ఉంటా నని చెప్పారని.. అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు ముక్కలు అన్నారని.. ఇప్పుడేమో మావిగన్ అంటున్నారని ఎద్దే వా చేశారు. ఏపీ రాజధానిని అమరావతి గా చట్టంచేశామని తెలిపారు. అమరావతి రాజధానిగా పార్లమెంట్‌లో ఉభయ సభ లు ఆమోదించాయని వివరించారు. జగన్ ఇప్పుడు ఏం చేయగలరని ప్రశ్నించారు. జగన్ అజెండా మోసం చేయడమేనని.. ఆయన ఆచరణ వంచించడమేనని మంత్రి డీబీవీ స్వామి వ్యగ్యంగా అన్నారు. జగన్ మాటలకు చిన్నపిల్లలు కూడా నవ్వు కుంటున్నారని ఎద్దేవా చేశారు. తమది రైతు సంక్షేమ ప్రభుత్వమని.. రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు తమ ప్రభుత్వం ఆదు కుంటుందని చెప్పుకొచ్చారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర అందించాలని వ్యాపారు లను ఆదేశించామని అన్నారు. ఆచరణలో కొంత గ్యాప్ ఉందని.. ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి దాన్ని సరిచేస్తామని పేర్కొన్నారు.

### ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు పెంపు

## జీవో జారీ చేసిన ప్రభుత్వం

అమరావతి(చైతన్యరథం): పీఎస్‌యూలు, కార్పొరేషన్లు, సొసైటీల ఉద్యోగులకు సంబంధించిన పదవీ విరమణ వయసుపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న 60 ఏళ్ల పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. గతంలో రాష్ట్ర మంత్రిమండలి ఆమోదించిన తీర్మానానికి అనుగుణంగా సర్కార్ గురువారం ఉత్తర్వులు ఇచ్చిం ది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఈ నిర్ణయం 2022 జనవరి 1 నుంచి రెట్రోస్పెక్టివ్‌గా అమలు కానుంది. అలాగే 60 ఏళ్ల వయసులో పదవీ విరమణ పొందిన అర్హులైన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకునే అవకాశం ఉంది. మళ్లీ జాబ్‌లో చేరే వరకు ఉన్న గ్యాప్ పీరియడ్‌కు జీతం ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది. గ్యాప్ పీరియడ్‌ను సీనియారిటీ, ప్రమోషన్ల కోసం పరిగణనలోకి తీసుకోరని పేర్కొంది. కోర్టు ఆదేశాల మేరకు 62 ఏళ్ల వరకు పనిచేసిన ఉద్యోగులకు పూర్తిస్థాయి సర్వీస్ బెనిఫిట్స్ అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే 60 ఏళ్లకు పదవీ విరమణ పొంది తిరిగి విధుల్లో చేరేందుకు ఆసక్తి లేని ఉద్యోగులకు పాత నిబంధనల ప్రకారమే రిటైర్మెంట్ వర్తిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నిర్ణయాన్ని అమలు చేసేందుకు సర్వీస్ రూల్స్‌లో అవసరమైన సవరణలు చేయాలని సంస్థలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే ప్రతి సంస్థ తమ ఆర్థిక పరిస్థితి ని దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని సూచించింది. అన్ని శాఖలు తమ పరిధిలోని పీఎస్‌యూలు, కార్పొరేషన్లు, సొసైటీలకు వెంటనే ఉత్తర్వులను పంపాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

చైతన్యరథం

# శ్రీవారిని దర్శించుకున్న పవన్‌కళ్యాణ్



తిరుమల(చైతన్యరథం): తిరుమల వెంకటేశ్వరస్వామిని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ గురువారం దర్శించుకు న్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో బీబీ జీ-రామ్‌జీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం నేరుగా తిరుమల వెళ్లి స్వామివారి సేవలో పాల్గొన్నారు. అనంతరం ఆల య ప్రాంగణంలోని శ్రీ రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆయనకు ఆశీర్వచనం చేసి స్వామి వారి చిత్ర పటం, తీర్థప్రసాదాలు అందజేశారు. దీక్షలో ఉన్న పవన్‌కళ్యాణ్ అధికారిక కార్యక్రమం ముగిసి న అనంతరం శ్రీవారిని దర్శించుకోవాలని తలంచారు. ఇందులో భాగంగా సాయంత్రం దర్శ నానికి వెళ్లారు. ఆయనతోపాటు తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ కళ్యాణం శివశ్రీనివాస్, హస్తకళల నైపుణ్యాభి వృద్ధి సంస్థ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ ఉన్నారు.

# గ్రామీణాభివృద్ధిలో మైలురాయిగా వీబీజీ రామ్‌జీ

**వికసిత్ భారత్ - వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యం**

**మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి**

**వావిలేటిపాడులో పథకం ప్రారంభం**

జరుగుమల్లి(చైతన్యరథం): వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో వీబీ-జీరామ్ జీ పథకం ఒక కీలక మైలురాయిగా నిలవనుందని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. బుధవారం కొండపి నియోజకవర్గం జరుగు మల్లి మండలం వావిలేటిపాడు గ్రామంలో వికసిత్ భారత్ – జీ రామ్ జీ పథకాన్ని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుతో కలసి లాంఛ నంగా ప్రారంభించారు. శ్రామికులతో కలిసి మంత్రి గడ్డపారతో మట్టి తవ్వారు. ఈ సందర్భంగా గ్రామంలో వీబీజీ రామ్ జీ పథకంపై అవగాహన కల్పిస్తూ ప్రదర్శన నిర్వహించారు. గతంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులకు సంబంధించి ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను తిలకించారు. అభివృద్ధి, సంక్షే మ ఫలాల విస్తరణే ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. మహ్మాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో మెరుగైన మార్పులు చేపట్టి వీబీజీ రామ్ జీ పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. కొత్త చట్టం వల్ల గ్రామీణులకు మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ పథకం కింద 125 రోజుల పని లభిస్తుందని వివరించారు.

# రాష్ట్ర అభివృద్ధే సీఎం చంద్రబాబు లక్ష్యం

- ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం
- తిరస్కరించినా గొడ్డలి పార్టీకి బుద్ధి రాలేదు
- శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ



మంగళగిరి(చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధి, సంపద సృష్టి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ పేర్కొన్నారు. ఒకవైపు రాష్ట్రానికి భారీ పెట్టుబడులు, పరిశ్రమలను ఆకర్షిస్తూ యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ, మరోవైపు ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తు న్నారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్‌రెడ్డి సుమారు రూ.10 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తీవ్ర సంక్షోభంలోకి నెట్టారని విమర్శించారు. అయితే ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు తన అనుభవం, సమర్థ నాయకత్వంతో సంపద సృష్టించి రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలపై ఒక్క పైసా అదనపు భారం మోపకుండా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని, దేశం లో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా అత్యధిక సామాజిక పింఛన్లను అందిస్తూ వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హుల జీవితాల్లో భరో సా నింపుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థ నాయకత్వంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రగామి రాష్ట్రంగా ఎదుగుతోందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడమే గొడ్డలి పార్టీ ధ్యేయంగా మారిందని మండిపడ్డారు. ప్రజలు ఆ పార్టీని ఇప్పటికే తిరస్కరించి బహిష్కరించినా ఆ పార్టీ నాయకుల వైఖరి లో ఎలాంటి మార్పు రాలేదన్నారు. ప్రజల తీర్పును గౌరవిస్తూ అభివృద్ధికి సహకరించాలని, లేనిపక్షంలో ప్రజలు మరోసారి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# అమరావతి విధ్వంసమే గొడ్డలి పార్టీ లక్ష్యం

- మావిగన్ అంటూ జగన్ కొత్త డ్రామా
- రాజధానిపై మాటలు బాధ్యతారాహిత్యం
- రాష్ట్ర భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు
- ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజం

మంగళగిరి(చైతన్యరథం): జగన్‌రెడ్డి తన ప్రెస్‌మీట్‌లో చేసిన వ్యాఖ్యలు చూస్తే రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ గందర గోళమే ఎక్కువగా కనిపిస్తుందని, ఆయన ఏం మాట్లాడారో ఆయ నకే తెలియని పరిస్థితి అని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యా నించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ కొత్తగా రేపటి ఎన్నిక ల్లో అమరావతి– మావిగన్ మధ్య పోటీ” అనే నినాదాన్ని తీసుకొచ్చారు. ఇది అమరావతికి, మావిగన్‌కు మధ్య పోటీ కాదు. భవిష్యత్‌ను నిర్మించే విజనరీ నాయకత్వానికి, రాష్ట్రాన్ని అయోమ యంలోకి నెట్టే విధ్వంస రాజకీయాలకు మధ్య పోటీ. అభివృద్ధికి– అరాచకానికి మధ్య పోటీ. సంక్షేమానికి– విధ్వంసానికి మధ్య పోటీ అని స్పష్టం చేశారు.

## అమరావతిపై జగన్ అసలు వైఖరి ఏమిటి?

ఒకప్పుడు అమరావతి రాజధానిపై తనకు ఎలాంటి అభ్యంత రం లేదని జగన్ ప్రకటించారు. ఆ తర్వాత మూడు రాజధానుల సిద్ధాంతాన్ని తీసుకొచ్చారు. ఇప్పుడు మళ్లీ “మావిగన్” పేరుతో మరో కొత్త నినాదం తీసుకొచ్చారు. అసలు ఆయన వైఖరి ఏమిటి? రాష్ట్ర ప్రజలకు ఏ సందేశం ఇవ్వాలనుకుంటున్నారో ఆయనకే స్పష్టత లేదు. ఈరోజు భారతదేశంలో జాతీయ రహదా రిపై రాజధాని నిర్మించిన రాష్ట్రం ఒక్కటీ లేదు. కానీ జగన్ మాత్రం హైవేపై రాజధాని నిర్మిస్తానని చెబుతున్నారు. ఇప్పటికే అమరావతి ప్రాంతంలో 50 వేల ఎకరాలకు పైగా భూమిలో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు వేల కోట్ల రూపా యల పెట్టుబడులు పెట్టాయి. 15 జాతీయ బ్యాంకులు, అందులో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా అమరావతిలో కార్యకలాపా లకు సిద్ధమవుతోంది. వేల కోట్ల రూపాయల ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడులు, జాతీయ స్థాయి సంస్థలు, బ్యాంకులు, మౌలిక వసతులు ఏర్పడుతున్న ఈ సమయంలో వాటిని బుల్డోజర్‌తో తొక్కేస్తానన్నట్లుగా జగన్ మాట్లాడటం అత్యంత బాధ్యతారాహిత్య మని ధ్వజమెత్తారు.

## రాజధానికి దేశవ్యాప్తంగా మద్దతు

అమరావతి కేవలం ఒక నగరం కాదు. అది ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్ష. భారతదేశ చరిత్రలో ఒక రాష్ట్ర రాజధాని అంశంపై లోక్‌సభలో ఇంత విస్తృతంగా మద్దతు లభించడం అరుదైన విషయం. బీజేపీ, కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ, జనసేన, టీఎంసీ, ఆప్, బీఆర్ఎస్, సమాజ్‌వాదీ పార్టీ, బీజేడీ, ఆర్జేడీ, జేడీయూ, శివసేనతో పాటు 20కి పైగా రాజకీయ పార్టీలు అమరావతికి ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించాయి. దేశం మొత్తం అమరావతి వెనుక నిలిస్తే, వైసీపీ మాత్రం ఆ చర్చను బహిష్కరిం చి బయటకు వెళ్లిపో యింది. రైతుల త్యాగాలతో నిర్మితమవుతున్న రాజధానికి దేశమంతా అండగా నిలబడితే, జగన్ మాత్రం దాన్ని వ్యతిరేకించి రాష్ట్ర ప్రజల మనోభావాలను అవమానిస్తున్నారని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వంలో అమరావతి రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు, మహిళలు చేసిన ఉద్యమాలు, ఆత్మహత్యలు, కుటుంబాలు అనుభవించిన వేదన రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదు. అలాంటి రైతుల భూముల విలువ పడిపోవాలని, వారి ప్లాట్లను ఎవరూ కొనకూడదని కుట్ర రాజకీయాలు చేస్తున్న సైకో పార్టీని ప్రజలు క్షమించరని హితవుపలికారు.

## అమరావతికి జాతీయ, అంతర్జాతీయ సంస్థలు

అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు రూపుదిద్దుకుంటున్నాయి. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్, ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, స్కూల్ ఆఫ్ ప్లానిం గ్ అండ్ ఆర్కిటెక్చర్, సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్, ఇగ్నో రీజినల్ సెంటర్, జాతీయ, అంతర్జాతీయ స్థాయి డీమ్డ్ యూనివర్సిటీలు, ఇంటర్నేషనల్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ సంస్థలు, ఎన్విడియా భాగస్వామ్యంతో ఏఐ యూనివర్సిటీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలు అమరావతికి వస్తున్నాయి. ఇవన్నీ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుంటే దానిని జీర్ణించుకోలేక కొత్త కొత్త నినాదాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయ డం అత్యంత దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.



## ప్రజావేదికను కూల్చినట్టే అమరావతిని కూలుస్తారా?

ప్రస్తుతం అమరావతిలో రూ.57,821 కోట్ల విలువైన 97 రకా ల అభివృద్ధి పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. క్వాంటమ్ వ్యాలీ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును మార్చే దిశగా ముందుకు సాగుతున్నాయి. ప్రజావేదికను కూల్చిన ట్టే అవకాశం వస్తే అమరావతి అభివృద్ధిని కూడా అడ్డుకుంటామని సంకేతాలు ఇవ్వడం రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధం. జగన్‌రెడ్డి ఆలోచన చూస్తుంటే రాష్ట్ర భవిష్యత్తు కోసం నిర్మితమవుతున్న అమరావతిని ఎలా అడ్డుకోవాలనే దానిపైనే దృష్టి పెట్టినట్లు కనిపిస్తోంది. వేల కోట్ల రూపాయలతో ప్రైవేట్ సంస్థలు, జాతీయ విద్యాసంస్థలు, బ్యాంకులు, పరిశ్రమలు అమరావతిలో పెట్టుబడు లు పెడుతున్నాయి. ఎకరాకు రూ.10 కోట్లు విలువ అనుకున్నా భూమి విలువ, ప్రభుత్వ భవనాలు, సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు, న్యాయమూర్తుల క్వార్టర్స్, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, విద్యాసంస్థలు, ప్రైవేట్ నిర్మాణాలు అన్నీ కలిపితే లక్షల కోట్ల రూపాయల ప్రజల ఆస్తి అక్కడ ఏర్పడుతోంది. అటువంటి ప్రజల ఆస్తిని ధ్వంసం చేయాలని మాట్లాడటానికి జగన్‌కు ఎలా మనసు వస్తోంది? అని ప్రశ్నించారు.

## జంగిల్ రాజ్ పాలన ఎవరిది?

జగన్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను జంగిల్ రాజ్ అంటున్నారు. కానీ ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పరిస్థితి ఎలా ఉండేది? జగన్ పర్యటనల కోసం చెట్లు నరికించారు. కిలోమీటర్ల కొద్దీ పరదాలు కట్టించారు. 50 నుండి 100 కిలోమీటర్ల వరకు ట్రాఫిక్ ను నిలిపివేశారు. 2,000 మంది పోలీసులతో భద్రత కల్పించుకు ని ప్రజల్లోకి వెళ్లేవారు. బీహార్, ఉత్తరప్రదేశ్‌లను జంగిల్ రాజ్ అని విమర్శించిన జగన్.. తన పాలనలో మాత్రం ప్రజలకు కనిపించ కుండా పరదాల వెనుక తిరిగారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల్లో స్వేచ్ఛగా తిరుగుతున్నారు. ఎలాంటి పరదాలు లేవు.. చెట్లు నరికించడం లేదు.. ట్రాఫిక్‌ను గంటల తరబడి ఆపడం లేదు. అదే చంద్రబాబు పరిపాలనకు, జగన్ పాలనకు ఉన్న తేడా అని తెలిపారు.

## చంద్రబాబు అభివృద్ధికి ప్రతీక

రాష్ట్ర భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు రోజుకు 16 నుంచి 17 గంటలు రాష్ట్ర అభివృద్ధి కోసం కష్టపడుతున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ పంచాయతీరాజ్ వ్యవస్థకు కొత్త ఊపునిస్తున్నారు. లోకేష్ ప్రపం చంలోని వివిధ దేశాల్లో పర్యటిస్తూ లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకు వస్తున్నారు. యువతకు ఉపాధి, పరిశ్రమలు, పెట్టుబడులు, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. దీనికి భిన్నంగా వైసీపీ మాత్రం అభివృద్ధిని అడ్డుకోవడం, పెట్టుబడులను భయపెట్టడం, రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీయడంపైనే దృష్టి పెట్టిందని మండిపడ్డారు.

# మైనారిటీ సంక్షేమం, న్యాయపాలనలో పురోగతి

**రెండేళ్ల పాలనలో అభివృద్ధి కార్యక్రమాలు**

**న్యాయశాఖ మంత్రి ఫరూక్ వెల్లడి**

అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయ కత్వంలో స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్య సాధన దిశగా సంక్షేమం, సామా జిక న్యాయం, మైనారిటీల సాధికారత, పారదర్శక న్యాయపాల నకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ సమగ్ర అభివృద్ధి కార్యక్రమా లను విజయవంతంగా అమలు చేస్తోందని న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి నస్యం మహమ్మద్ ఫరూక్ తెలిపారు. గురువారం సచివాలయం ప్రచార విభాగంలో మీడియా సమావే శంలో తమ శాఖల్లో పురోగతిని వివరించారు. మైనారిటీల సాధికారత, సమాన న్యాయం, నాణ్యమైన న్యాయపాలన, మౌలిక వసతుల అభివృద్ధి, యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాల కల్పనకు మరింత ప్రాధాన్యతనిస్తూ, ప్రతి పౌరుడికి న్యాయం, ప్రతి కుటుంబానికి సంక్షేమం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

**మైనారిటీలకి రూ.16,147.23 కోట్ల భారీ బడ్జెట్**

2024-25 నుంచి 2026-27 వరకు మైనారిటీల సంక్షేమ శాఖకు రూ.16,147.23 కోట్ల బడ్జెట్ కేటాయించాం. గత రెండేళ్లలో రూ.9,759.70 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఇందులో మైనారిటీల సంక్షేమ కార్యక్రమాల అమలుకు రూ. 4,850.91 కోట్లు నేరుగా ఖర్చు చేయడం జరిగిందని వివరించారు. విద్యే మైనారిటీల సాధికారతకు ప్రధాన సాధనంగా భావిస్తున్న ప్రభుత్వం తాలిమ్-ఎ-హునర్ పథకం ద్వారా 250 మంది ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు రూ.6 కోట్ల వ్యయం తో కార్పొరేట్ కళాశాలల్లో ఉచిత రెసిడెన్షియల్ ఇంటర్మీడియట్ విద్యను అందిస్తోందన్నారు. ఆధునిక ఆన్‌లైన్ కోచింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని వివరించారు.



**వక్ఫ్ ఆస్తుల రక్షణలో చారిత్రాత్మక చర్యలు**

వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, నిర్వహణలో ప్రభుత్వం కీలక విజయా లు సాధించిందన్నారు. 1,500 వక్ఫ్ సంస్థల సర్వేను పూర్తి చేయడంతో పాటు, 88 ఎకరాల వక్ఫ్ భూమిని ఆక్రమణదారుల నుంచి తిరిగి స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. తొలిసారిగా 616.65 ఎకరాల వక్ఫ్ భూమికి తహసీల్దార్ల ద్వారా లీజు వేలం నిర్వహించగా 5,028 వక్ఫ్ సంస్థల వివరాలను సెంట్రల్ పోర్టల్‌లో నమోదు చేయడం జరిగిందని వివరించారు. అలాగే వక్ఫ్ సంస్థల నిర్మాణాలు, మరమ్మతుల కోసం రూ.5.74 కోట్లు విడుదల చేసి వాటి అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు.

హజ్ యాత్రికులకు అత్యుత్తమ సేవలు అందిస్తూ హజ్-2025లో 1,630 మంది, హజ్-2026లో 1,990 మంది యాత్రికులు విజయవంతంగా యాత్ర పూర్తి చేసేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని వివరించారు. వక్ఫ్ బోర్డు, మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఉర్దూ అకాడమీ, హజ్ కమిటీలకు చైర్మన్లు, సభ్యులను నియమించామని తెలిపారు. శ్మశానవాటికలు, ఈద్గా స్థలాల కేటాయింపు, ప్రభుత్వ ఖాజీల నియామకం, పాస్టర్ల మ్యారేజ్ లైసెన్స్ చెల్లుబాటు గడువును మూడేళ్ల నుంచి 10 సంవత్సరాలకు పెంచే ఉత్తర్వులు జారీ చేశామని పేర్కొన్నారు.

**న్యాయపాలన బలోపేతానికి సంస్కరణలు**

గత రెండేళ్లలో వేగవంతమైన, పారదర్శకమైన న్యాయపాలన కోసం విస్తృత సంస్కరణలు అమలు చేయడం జరిగిందని వివరిం చారు. రూ.216 కోట్లతో కోర్టుల మౌలికవసతుల అభివృద్ధికి అనుమతులు, 1,173 మంది మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు రూ.46.92 కోట్ల ఆర్థిక సహాయం, న్యాయమిత్ర పథకంలో స్టైఫండ్‌ను రూ.5,000 నుంచి రూ.10,000కు పెంపు, 19 చట్టాల సమీక్ష ద్వారా 16 చట్టాల్లో వివక్షాత్మక నిబంధనల తొలగింపు, ఆంధ్రప్రదేశ్ జన విశ్వాస్ చట్టం-2026 రూపకల్పన, 10,750 ఫైళ్ల సకాల పరిష్కారం, 70 చట్టాలు, 18 ఆర్డినెన్సుల రూపకల్పన, తెలుగు అనువాదం వంటి కీలక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడం జరిగిందని వివరించారు.

**న్యాయవాదుల సంక్షేమం- కోర్టుల బలోపేతం**

న్యాయవ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ లా ఆఫీసర్ల పదవీ విరమణ వయసును 60 నుంచి 61 సంవత్సరాలకు పెంచాం. హైకోర్టు న్యాయమూర్తుల గ్రాట్యుటీని రూ.20 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచాం. అలాగే 263 మంది ప్రభుత్వ న్యాయా ధికారులను నియమించి రూ.31.58 కోట్ల గౌరవ వేతనాలు చెల్లించడంతో పాటు 86 మంది ఏజీపీ గౌరవ వేతనాన్ని 25 శాతం పెంచడం జరిగిందని తెలిపారు. స్పెషల్ జుడీషియల్ మెజిస్ట్రేట్ల గౌరవ వేతనం, భత్యాలు పెంచడంతో పాటు 216 పారా లీగల్ వాలంటీర్ల నియామకానికి రూ.5.91 కోట్లు కేటా యించామని వివరించారు. అదేవిధంగా ఈ-కోర్ట్స్ ప్రాజెక్ట్, కోర్టు నిర్వహణ, హైకోర్టు బలోపేతం కోసం మొత్తం 305 కొత్త పోస్టుల ను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

**2026-27 లక్ష్యాలు**

2026-27 సంవత్సరంలో మైనారిటీల సంక్షేమం, న్యాయ పాలన, మౌలికవసతుల అభివృద్ధికి ప్రభుత్వం మరింత ప్రాధా న్యత ఇవ్వనుందన్నారు. పీఎంజేవీకే కింద రూ.1,000 కోట్ల అభివృద్ధి పనులు, రూ.205 కోట్లతో సుమారు 30,000 మందికి నైపుణ్య శిక్షణ, సబ్సిడీతో స్వయం ఉపాధి, పీఎం వికాస్ ద్వారా 1,500 మందికి శిక్షణ, 96 కొత్త కోర్టుల ఏర్పాటు, 1,770 మంది సిబ్బంది నియామకం, కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటు వంటి ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలతో విద్య, డిజిటల్ నైపుణ్యాలు, న్యాయపాలన, మౌలికవసతులు, మైనారిటీల సాధికా రతను మరింత వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో లా సెక్రటరీ జి.ప్రతిభాదేవి, మైనారిటీ సెక్రటరీ బి.శ్రీధర్ పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలకు భారీ ఊరట

**ప్రాసెసింగ్, ఇన్‌స్పెక్షన్ ఫీజుల నిలిపివేత**

**ఎస్బీఐ, యూబీఐ కీలక నిర్ణయం**

**సీఎం చంద్రబాబు ఆదేశాలతో రద్దు**

**ఇతర బ్యాంకుల్లో అమలుకు సంప్రదింపులు**

అమరావతి(చైతన్యరథం): డ్వాక్రా మహిళలకు భారీ ఊరట దక్కింది. వారు తీసుకున్న జీవనోపాధి రుణాలపై ఇన్నాళ్లూ రక రకాల ఛార్జీలు వసూలు చేస్తున్నారు. దాంతో ప్రాసెసింగ్, ఇన్‌స్పె క్షన్ ఫీజుల విధింపును నిలిపేయాలని ఇటీవల నిర్వహించిన ఎస్ఎల్బీసీ సమావేశంలో సీఎం ఆదేశించారు. దీనిపై ఇప్పటికే ఎస్బీఐ నిర్ణయం తీసుకోగా తాజాగా యూనియన్ బ్యాంకు జులై 1 నుంచే వీటికి మినహాయింపునిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలు, పట్టణాల పరిధిలో దాదాపుగా 11 లక్షల సంఘాలున్నాయి. అత్యధికంగా యూనియన్ బ్యాంకు పరిధిలో 3 లక్షల సంఘాలు ఉన్నాయి. వీటిలో దాదాపుగా 30 లక్షల మంది సభ్యులు ఉన్నారు. ఇప్పటివరకు ఈ బ్యాంకు రూ.10 లక్షలు దాటిన క్యాష్ క్రెడిట్ రుణాలపై ప్రతి రూ.లక్షకు రూ.350 చొప్పున ప్రాసెసింగ్ ఛార్జీ తీసుకుంటోంది. రూ.5 లక్షలు దాటిన టర్మ్‌లోన్‌పై 1.30% ప్రాసెసింగ్ ఫీజు విధిస్తు న్నారు. రూ.5 లక్షలు దాటిన ప్రతి రుణ ఖాతాపై త్రైమాసికానికి రూ.500తో పాటు జీఎస్టీని ఇన్‌స్పెక్షన్ ఛార్జీగా తీసుకుంటున్నారు. ఇప్పుడు ప్రభుత్వ ఆదేశాలతో ఇవన్నీ రద్దయ్యాయి. ఒక సంఘం రూ.20 లక్షల రుణం తీసుకుంటే ఈ ఛార్జీల మినహాయింపు వల్ల ఏడాదికి రూ.33 వేల లబ్ధి చేకూరనుంది. సంఘంలో 10 మంది సభ్యులుంటే ఒక్కొక్కరికీ రూ.3,300 మిగలనుంది. తీసుకున్న రూ.20 లక్షల రుణ మొత్తాన్ని మూడేళ్ల లో నెల వాయిదా పద్ధతిలో చెల్లిస్తే.. మొత్తం రుణ చెల్లింపు పూర్తయ్యే నాటికి ఒక్కో సభ్యురాలికి రూ.1,000 లబ్ధి చేకూరనుంది.

ఆ ప్రాతిపదికన యూబీఐ పరిధిలోని 3 లక్షల సంఘాల్లోని సభ్యులకు దాదాపుగా రూ.1000 కోట్ల లబ్ధి చేకూరనుంది. ఎస్బీఐ, యూబీఐ తర్వాత గ్రామీణ బ్యాంకుల్లోనే ఎక్కువ మంది డ్వాక్రా సంఘాల సభ్యులు ఉన్నారు. దాదాపుగా మరో 20 బ్యాంకుల పరిధిలోనూ డ్వాక్రా సభ్యులు రుణాలు తీసుకుంటున్నారు. సీఎం ఆదేశాల మేరకు ఛార్జీల మినహాయింపుపై ఆయా బ్యాంకు అధికారులతో సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, అధికారులు సంప్రదిస్తున్నారు. దీనిపై చర్చించేందుకు ప్రత్యేకంగా ఎస్ఎల్బీసీ ఉపకమిటీని నియమించారు.



# వీఈఆర్ అభివృద్ధికి రూ.5000 కోట్లు



- **సింగపూర్ తరహాలో తీర్చిదిద్దాలన్నదే ఆలోచన**
- **6న సీఎం చంద్రబాబుతో కీలక సమావేశం**

విశాఖపట్నం(చైతన్యరథం): విశాఖ ఎకనామిక్ రీజియన్ (వీఈఆర్) అభివృద్ధికి రూ.5 వేల కోట్లతో ప్రణాళికలు రూపుదిద్దు కుంటున్నాయి. నీతి ఆయోగ్ సూచన మేరకు వీఈఆర్‌లో శ్రీకా కుళం నుంచి కోనసీమ వరకు 10 జిల్లాలను చేర్చారు. ఇందు లోనే భాగంగానే విశాఖపట్నం కేంద్రంగా 'బే సిటీ' పేరుతో ఫ్లాగ్ షిప్ ప్రాజెక్టు చేపడుతున్నారు. దీని పరిధి 40 చదరపు కిలో మీటర్లు. కైలాసగిరి నుంచి భీమిలి వరకు 25 కి.మీ. తీర ప్రాం తం ఇందులో ఉంది. సింగపూర్ తరహాలో బే సిటీని అభివృద్ధి చేయాలనేది రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. విశాఖను అంతర్జాతీయ స్థాయిలో కోస్టల్ మెట్రోపాలిటన్ సిటీగా తీర్చిదిద్దాలని ప్రయత్ని స్తోంది. 'మియామీ ఆఫ్ ది ఈస్ట్'గా గుర్తింపు తీసుకురావాలని, పర్యాటకం, తీరప్రాంతాల్లో మౌలిక వసతులు, సమీకృత నగరాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోంది. దీనికి అవసరమైన నివేదిక తయారుచేయడానికి అహ్మదాబాద్‌కు చెందిన కంపెనీకి బాధ్యత లు అప్పగించారు. నివేదిక వచ్చిన తరువాత ఆరు నెలల్లో సమగ్ర ప్రాజెక్టు నివేదిక తయారు చేస్తారు. వీఈఆర్‌లో చేపట్టే ప్రాజెక్టుల కు డిపార్టుమెంట్ ఆఫ్ ఎకనామిక్ (డీఈఏ) అఫైర్స్ నేతృత్వంలో ప్రపంచ బ్యాంకు నుంచి నిధులు సమకూర్చుకోవాలనేది ప్రభుత్వ ఆలోచన. వీఈఆర్‌లో ఒక భాగమైన సిటీ ఎకనామిక్ రీజియన్‌లో వీఎంఆర్డీఏ, జీవీఎంసీ, పర్యాటక శాఖ, పరిశ్రమల శాఖ, ఐటీ శాఖలు కీలకంగా వ్యవహరిస్తున్నాయి. ఈ శాఖలు, సంస్థలు రూ.200 నుంచి రూ.300 కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రతిపాదిస్తే వాటిని ముందుకు తీసుకువెళతామని రాష్ట్ర ప్రభుత్వానికి డీఈఏ తెలియజేసింది. ఇప్పటివరకు వీఎంఆర్డీఏ మూడు ప్రాజెక్టులు, జీవీఎంసీ ఏడు ప్రాజెక్టులకు ప్రతిపాదనలు రూపొందించాయి. వీటిపై ఈ నెల 6న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షం లో చర్చించి నిర్ణయం తీసుకుంటారు.

## హామీ నిలబెట్టుకున్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

**●వికలాంగ బాలికకు రూ.25 వేల ఆర్థిక సాయం**

**● రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే**



కొత్తవలస (చైతన్యరథం): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి నిలబెట్టుకున్నారు. కొత్తవలస మండలం తుమ్మికాపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త రామకృష్ణ, అపర్ణ దంపతుల కుమార్తె పిల్లా హిమశ్రీ వికలాంగురాలు. గత ఎన్నికల ప్రచార సమయంలో ఈ బాలిక పరిస్థితిని చూసి చలించిన లలితకుమారి, తాము అధికారంలోకి రాగానే తప్పకుండా ఆర్థిక సహాయం అందిస్తామని ఆ కుటుంబానికి మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం గురువారం తుమ్మికాపల్లి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే, ఆ బాలిక వైద్య ఖర్చులు, ఇతర అవసరాల నిమిత్తం తన సొంత నిధుల నుంచి రూ.25,000/- నగదును కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యేకు బాలిక తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

**774 మందికి పాసుపుస్తకాల పంపిణీ**

అనంతరం తుమ్మికాపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "మీ భూమి - మీ హక్కు" కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ (ఎమ్మార్వో) అధ్యక్షతన జరిగిన ఈ ప్రత్యేక డిజిటల్ రెవెన్యూ సదస్సుకు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భూ రికార్డుల ప్రక్షాళన, రైతుల హక్కుల రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఆమె పేర్కొన్నారు.

## గ్రామీణ వికాసమే ధ్యేయం : మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

**● వికసిత్ భారత్ ఉపాధి హామీ నూతన పోస్టర్ ఆవిష్కరణ**



కురుపాం (చైతన్యరథం): గ్రామీణ ప్రాంతాల ఆర్థిక బలోపేతం, పారదర్శక పాలనే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖమంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించిన "వికసిత్ భారత్ - జీ రామ్ జీ "నూతన అవగాహన గోడపత్రికల (పోస్టర్లను) ఆవిష్కరణ కార్యక్రమం డ్వామా ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని కురుపాం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డి, పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ, డ్వామా పీడీ కె. రామచంద్రరావులతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గ్రామీణ ఉపాధి, సమగ్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలకమైన ప్రధాన అంశాలను ఈ గోడపత్రికలలో పొందుపరిచారన్నారు. గ్రామీణ ప్రాంత కూలీల జీవనోపాధిని మరింత మెరుగుపరిచేందుకు ఏడాదికి 125 రోజుల పాటు వేతన ఉపాధిని కల్పించడం, అర్హులైన వారికి నిరుద్యోగ భృతి అందించేందుకు మరింత శక్తివంతమైన, పక్కా ఏర్పాట్లు చేయడం, నిర్ణీత సమయంలోనే కూలీ డబ్బుల చెల్లింపులు జరపడం, ఒకవేళ చెల్లింపులు ఆలస్యమైతే నిబంధనల ప్రకారం తగిన పరిహారం అందించడం వంటి అంశాలు ఇందులో ఉన్నాయని అన్నారు. గ్రామ సభల ద్వారా ప్రజల భాగస్వామ్యంతో ఎంతో పారదర్శకంగా ప్రణాళికలను సిద్ధం చేయడంతో పాటు వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక పరిధిలోకి అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలను అనుసంధానించి గ్రామాల రూపురేఖలు మార్చడం, ఉపాధి హామీ పనులలో అవినీతికి తావులేకుండా పారదర్శకత, వేగం పెంచేందుకు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం లాంటి విషయాలు పోస్టర్ల ద్వారా అందరికీ అర్థమవుతాయన్నారు.

## వి బి జి రామ్ జితో గ్రామీణులకు మెరుగైన ఉపాధి అవకాశాలు

పార్వతీపురం (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం నేటి నుండి ప్రవేశపెట్టిన విబిజి రాంజీ ఉపాధి పథకం ద్వారా పంచాయతీలలో గ్రామీణులకు మెరుగైన ఉపాధి అవకాశాలు సమకూరుతాయని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. గురువారం మండలంలోని చిన్న బొండపల్లి గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి తో కలిసి నియోజకవర్గస్థాయిలో వి బి జి రామ్ జి పనులను ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు 100 రోజులకి పరిమితమైన ఉపాధి హామీ పనులు ఇప్పుడు 125 రోజులకు పెరగడంతో గ్రామీణులకు ఆర్థిక లబ్ధి చేకూరుతుందని, అలాగే పంచాయతీ తీర్మానాలతో గ్రామానికి సంబంధించిన భవనాలను రహదారులను కాలువలను నిర్మించుకోవచ్చని, ప్రతి పంచాయతీకి ఏడాదికి రెండు కోట్లు రూపాయల విలువైన పనులు రానున్నాయని దీనివలన వేతనం దారులకు ఎంతగానో మేలు జరుగుతుందని అన్నారు. అర్హత కలిగిన ప్రతివారికి జాబ్ కార్డు మంజూరు చేయడంతో పాటు, ఎప్పటికప్పుడు వేతనదారులకు చెల్లింపులు జరుగుతాయని అన్నారు.

## పేదలకు బువ్వ పెట్టిన పథకం ఇది : పాడేరు టీడీపీ ఇన్‌ఛార్జ్ గిడ్డిఈశ్వరీ




పాడేరు (చైతన్యరథం): ఒకప్పుడు ఆకలితో అలమటించిన పేదలకు కడుపునిండా అన్నం పెట్టిన పథకం ఉపాధి హామీ పథకమని, నేడు దాని పని దినాలు పెంచి ఇచ్చే డబ్బుల్ని కూడా డబల్ చేసి దానికి కొత్త రూపాన్ని ఇచ్చారని తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మార్పులు చేర్పులు చేసి నూతనంగా విబిజి రాంజీ(వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆ జీవికా మిషన్)గా తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ పథకాన్ని దేశవ్యాప్తంగా గురువారం ప్రారంభించారు. పాడేరులో కలెక్టర్ టి.నిశాంతితో కలిసి గిడ్డి ఈశ్వరి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ... గిరిజన ప్రాంతంలో ఆకలితో అలమటిస్తున్న వారికి ఉపాధి హామీ పథకం ఎంతగానో ఉపయోగపడిందన్నారు. ఈ పథకం ప్రస్తుత నరేంద్ర మోడీ పేదలకు మరింత చేరువ కావాలని వారికి మరింతగా ఉపయోగపడాలని ఉద్దేశంతో వంద రోజులు ఉన్న పని దినాలను 125 రోజులకు పెంచారని తెలిపారు. ఇది మాత్రమే కాకుండా రూ.175 రూపాయలు వచ్చే వేతనాన్ని రూ.315లకు పెంచిందన్నారు. ఇది పేదలకు ఎంతగానో కలిసి వచ్చినటువంటి అంశమన్నారు. వాళ్ళకి మేలు జరిగే విధంగా ఎన్డీఏ ప్రభుత్వం ఈ మార్పులు చేసి దీనికి వి బి జి రాంజీగా నామకరణ చేసిందన్నారు. ఈ పథకం వలన గతం కంటే ఎక్కువగా పేదలకు మేలు జరిగగే అవకాశం ఉందన్నారు.

## ఉపాధి కూలీల జీవితాల్లో కొత్త వెలుగులు : ఎమ్మెల్యే శిరీషాదేవి

**● వీబీ జీ రామ్ జీ పథకంతో కూలీలకు అదనపు ప్రయోజనాలు**



రంపచోడవరం (చైతన్యరథం): ఉపాధి హామీ కూలీల బ్రతుకుల్లో నేటి నుండి కొత్త వెలుగులు సంతరించ నున్నట్లు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రంపచోడవరం మండలం చిన్నగెద్దాడ గ్రామంలో గురువారం MGNREGS ఉపాధి హామీ పథకం అధికారిక పేరు మార్పుపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా నూతన చట్టం 2026 (VB G RAM G) వికసిత భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్‌గా అధికారికంగా కేంద్ర ప్రభుత్వం మార్పు చేసినట్లు తెలిపారు. ఆమెతో పాటూ కలెక్టర్ దినేష్ కుమార్, సంయుక్త కలెక్టర్ ప్రశాంత్ కుమార్, ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి, తదితర ప్రముఖులు కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభం చేశారు. దీని ద్వారా గత ఉపాధి హామీ పథకం కంటే ఎక్కువ స్థాయిలో ప్రయోజనాలు ఉపాధి కూలీలకు కలుగుతాయని పేర్కొన్నారు. గతంలో కేవలం 100 రోజులు పనిదినాలు మాత్రమే ఉండేవన్నారు. ప్రస్తుతం నూతన చట్టం ద్వారా125 రోజులకు పెంచటం జరిగిందన్నారు. గతంలో ఉపాధి కూలీలకు రూ.307లు వేతనం ఉండగా ప్రస్తుతం రూ.312లకు పెంచినట్లు పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలో పేదలకు మరింత మెరుగైన సేవలు అందించాలని దీనిని అమలులోకి తీసుకు వచ్చినట్లు స్పష్టం చేశారు. దీని ద్వారా నాలుగు విభాగాలుగా విభజించి 318 రకాల పనులు ఈ పథకం ద్వారా చేపట్టడానికి అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. వ్యవసాయ పనులకు ప్రాధాన్యత ఇస్తూ ఆ సమయంలో 60 రోజులు ఈ పథకం ద్వారా చేపట్టే పనులు నిలుపుదల చేసి వ్యవసాయ పనులకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. దేశ వ్యాప్తంగా ఈ పథకం నేటి నుండి నూతనంగా ప్రారంభించడం అందులోనూ మన ఆంధ్రప్రదేశ్ లో అధికారికంగా ప్రారంభించడం శుభపరిణామన్నారు. మన గిరిజన ప్రాంతంలో ROFR పట్టాదారులకు 150 రోజులు పనిదినాలు కల్పించడం జరుగుతుందన్నారు. 2047 వికసిత్ భారత్‌గా 2047 స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా దీనిని ప్రతిష్టాత్మకంగా రూపొందించినట్లు పేర్కొన్నారు.

## ప్రభుత్వ ప్రోత్సాహంతో పల్లెల్ని అభివృద్ధి చేసుకుందాం

**●గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు పెంచడంతోనే అభివృద్ధి**

**●మేకవానిపాలెంలో వీబీ జీ రామ్ జీ కార్యక్రమం ప్రారంభోత్సవంలో మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం (చైతన్యరథం): గ్రామాల్లో సదుపాయాల కల్పనే లక్ష్యంగా గతంలో ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టమని, ఇప్పుడు వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాక్ష్యాత్కరించేలా వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజర్ ఆజ్విక మిషన్ పథకానికి శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు మచిలీపట్నంలోని మేకవానిపాలెంలో వీబీ జీ రామ్ జీ కార్యక్రమం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. విధుల్లో ఉన్న ఉపాధి హామీ కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశంలో కల్పిస్తున్న సదుపాయాల గురించి ఆరా తీశారు. గతంలో వాజ్ పేయి గారు ప్రధానిగా ఉన్నపుడు.. గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలనే లక్ష్యంతో ప్రత్యేక కార్యక్రమానికి రూపకల్పన చేశారు. కానీ ప్రభుత్వం వద్ద డబ్బు లేకపోవడంతో.. పనికి ఆహార పథకాన్ని నాడు నారా చంద్రబాబు నాయుడు గారే ప్రతిపాదించారు. పని చేసిన వారికి డబ్బుకు బదులుగా బియ్యం అందించారు. తర్వాత మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంగా పేరు మార్చి చేసిన పనికి వేతనం చెల్లించారు. 2014లో దేశంలోనే తొలిసారిగా మెటీరియల్ కాంపౌండ్ జత చేసిన ఘనత చంద్రబాబునాయుడదే. అప్పటి వరకు కాలువలు తవ్వడం, చెరువులు తవ్వడం, రోడ్లు వేసేందుకు మట్టి తవ్వడం మాత్రమే ఉంటే.. చంద్రబాబునాయుడు సూచనలతో గ్రామాల్లో 32 రకాల పనుల్ని చేర్చారు. ఫలితంగా సీసీ రోడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణం కూడా చేపట్టడం జరిగింది. ప్రపంచంలో నాలుగో ఆర్థిక శక్తిగా భారత్ అభివృద్ధి చెందుతున్న దేశంలో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోంది. మనకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారానే రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలిపే అవకాశం లభిస్తుంది. వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా.. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని భావిస్తోంది. ఉపాధి హామీ పథకంలో పనిదినాలను పెంచడంతో పాటుగా చెరువులు, కాలువలు వంటి ప్రాధాన్యమైన పనుల్ని పూర్తి చేసుకుందాం. గతంలో పంచాయతీ రాజ్ మంత్రిగా పని చేసిన నారా లోకేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 27 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించారు. ఇప్పుడు అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారు.

గత ఐదు సంవత్సరాలు ఉపాధి హామీ పథకాన్ని రాష్ట్రంలో గాలికి వదిలేశారు. కేంద్రం నుండి వచ్చిన నిధుల్ని కూడా దారి మళ్లించడంతో గ్రామాల్లో కనీస సదుపాయాలు లేకుండా చేశారు. గత ఐదేళ్ల పాలనలో ఏ ఒక్క రోడ్డుపై తట్ట మట్టి వేసిన పాపాన పోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మచిలీపట్నం నియోజకవర్గంలో రూ.42 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం. జిల్లాలో 2,21,812 మంది ఉపాధి హామీ కార్మికులుంటే.. మచిలీపట్నం నియోజకవర్గంలో 18,116 మంది ఉన్నారు. జిల్లాలో 49 లక్షల పనిదినాలు, నియోజకవర్గంలో 3.35 లక్షల పనిదినాలు కల్పించాం. కూటమి ప్రభుత్వం వచ్చాక ఉపాధి హామీ పథకంతో రూ.53 కోట్లతో 393 రోడ్లు ప్రతిపాదించగా 382 రోడ్లలో పనులు పూర్తి చేశాం.

# ఆపదలో అండగా.. అనారోగ్య బాధితులకు భరోసాగా సీఎంఆర్ఎఫ్

**●విజయవాడ పార్లమెంట్ పరిధిలో రూ.32.40 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎంపీ చిన్ని**



విజయవాడ (చైతన్యరథం): ప్రజల కష్టాల్లో ప్రభుత్వం అండగా నిలవాలనే సంకల్పంతో అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నిజమైన ఆపద్బాంధవుడిగా మారిందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ వైద్య ఖర్చులు భరించలేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందుతున్న సాయం వారి జీవితాల్లో కొత్త ఆశలు నింపుతోందన్నారు. గురువారం విజయవాడ పార్లమెంట్ పరిధిలోని విజయవాడ తూర్పు, పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గాలతో పాటు తిరువూరు నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు మొత్తం రూ.32,40,252 విలువ గల 61 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంపీ చిన్ని పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా ప్రత్యేక శ్రద్ధతో వ్యవహరిస్తున్న ఎంపీ చిన్ని మరోసారి ప్రజల ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ... అనారోగ్యం ఒక్క కుటుంబాన్నే కాదని,ఆ కుటుంబ ఆర్థిక వ్యవస్థనే కుదేలు చేస్తుందని అలాంటి క్లిష్ట సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు, మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద భరోసాగా నిలుస్తోందన్నారు. డబ్బులేవని ఎవరి వైద్య చికిత్స ఆగిపోకూడదన్నదే తమప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.అర్హులైన ప్రతి కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ సాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ప్రజలకు అవసరమైన ప్రతి సంక్షేమ పథకం వారి గడప వరకూ చేరేలా ప్రజాప్రతినిధిగా తన బాధ్యతను పూర్తి నిబద్ధతతో నిర్వర్తిస్తాను" అని స్పష్టం చేశారు. మండలాల వారీగా పంపిణీ చేసిన చెక్కుల వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడ మండలంలో 8 మందికి రూ.8,55,118, ఎ.కొండూరు మండలంలో 6 గురికి రూ.3,50,665, గంపలగూడెం మండలంలో 25 మందికి రూ.10,40,232, విస్సన్నపేట మండలంలో 11 మందికి రూ.3,55,619, తిరువూరు మండలంలో 12 మందికి రూ.7,17,618 విలువైన చెక్కులను అందజేశారు. మొత్తంగా 61 మంది లబ్ధిదారులకు రూ.32,40,252 ఆర్థిక సహాయాన్ని అందించారు.

# రూ.7 కోట్లకుపై సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ : బొండా ఉమా

**● రూ.500 కోట్లతో సెంట్రల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం**



విజయవాడ (చైతన్యరథం): గురువారం ఉదయం సింగ్‌నగర్‌లోని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యుల కార్యాలయంలో 59వ డివిజన్‌కు చెందిన 11 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.5 లక్షల 80 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... సెంట్రల్ నియోజకవర్గ ప్రజలకు తమ కార్యాలయం సమస్యల పరిష్కారానికి విశ్వసనీయ వేదికగా మారిందన్నారు. ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలు స్వీకరించి, అధికారులు మరియు కార్యాలయ సిబ్బందితో సమన్వయం చేసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజాభిమానాన్ని సంపాదించుకున్నామని పేర్కొన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో ఇప్పటికే సుమారు రూ.500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలు, ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలను కూడా సమర్థవంతంగా ప్రజలకు చేరవేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమాన ప్రాధాన్యతతో అమలు చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో అమలవుతున్న ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఆపన్నహస్తంగా నిలుస్తోందని, తాను 2024లో ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఇప్పటివరకు సెంట్రల్ నియోజకవర్గ ప్రజలకు రూ.7 కోట్లకు పైగా CMRF ఆర్థిక సహాయం అందించామని, అర్హులకు వేగంగా చెక్కులు అందేలా నిరంతరం కృషి చేస్తున్నారని వివరించారు.

# తిరువూరులో రాజముద్రతో కూడిన పాస్‌పుస్తకాలు పంపిణీ



తిరువూరు (చైతన్యరథం): నియోజకవర్గంలోని తిరువూరు మండలం, అక్కపాలెం గ్రామంలో రైతులకు రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేసి, భూ హక్కుల పరిరక్షణతో పాటు రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులకు సంబంధించిన ప్రతి సమస్యను ప్రభుత్వం పరిష్కరించే దిశగా కట్టుబడి పనిచేస్తోందని, రెవెన్యూ సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, రైతుల పాస్ పుస్తకాల మీద జగన్ ఫోటో పెట్టారని అలానే భూ సమస్యలు, పట్టాదారు పాస్ పుస్తకాల జారీ, మ్యూటేషన్లు వంటి అనేక అంశాలు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉంచి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం ఆ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ రైతులకు న్యాయం చేసే దిశగా చర్యలు చేపడుతోందని తెలిపారు. రైతుల సంక్షేమం, భూ హక్కుల పరిరక్షణ, పారదర్శక పరిపాలన మరియు ప్రజలకు మెరుగైన సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా శాసనసభ్యులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఎమ్మార్వో, రెవెన్యూ అధికారులు, గ్రామ కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# మావిగన్ మాయమాటలు ఇంకెన్నాళ్ళు జగన్

**●చేతనైతే రాజధాని అమరావతికి మద్దతు ఇవ్వండి**

**●సీఎంఆర్ఎఫ్‌తో పేద ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తున్నాం**

**●96 మందికి రూ.1.35 కోట్ల చెక్కులు పంపిణీ చేశాం : ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం): మావిగన్ మాయమాటలు ఇంకెన్నాళ్ళు చెబుతావు జగన్? అమరావతి రాజధాని ప్రజల మనోభావాలతో ఇంకెన్నాళ్ళు ఆడుకుంటావు? అని గుంటూరు తూర్పుఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గానికి సంబంధించి 96 మందికి రూ.1.35 కోట్ల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం స్థానిక తూర్పు కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చిన కేవలం రెండేళ్లలోనే గుంటూరు తూర్పు నియోజకవర్గంలో సుమారు రూ.14 కోట్ల విలువైన సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల ఆరోగ్యానికి రక్షణగా నిలిచామని తెలిపారు. నాలుగు రోజుల క్రితం కిడ్నీ సమస్యతో బాధపడుతున్న 20 ఏళ్ల షేక్ మస్తాన్ అనే యువకుడికి ఎల్‌ఓసి ద్వారా నాలుగు లక్షల రూపాయలకుపైగా నిధులు ఒక్క రోజులో అందేలా చేశామని, ఇది పేదల ప్రభుత్వమని చెప్పారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టమొచ్చినా తమ ఆఫీసులో సంప్రదిస్తే వెంటనే స్పందిస్తున్నామని అన్నారు. 2019 ఎన్నికలకు ముందు తాను రాజధాని ప్రాంతంలోనే ఇల్లు నిర్మించుకొని ఉంటానని, అమరావతికి మద్దతుగా నిలుస్తానని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు రాజధానుల పేరిట మూడుముక్కలాట మొదలుపెట్టారని విమర్శించారు. ఇప్పుడు మావిగన్ అంటూ కొత్త నాటకం ఆడుతున్నారని చెప్పారు. వైసీపీకి చేతనైతే ప్రజా సమస్యలపై అసెంబ్లీలోకి వచ్చి మాట్లాడాలని సవాల్ విసిరారు.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అమరావతి రాజధానిని దేశంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టిందని, దీనిని ఎవరూ మార్చలేరని స్పష్టం చేశారు.

# వికసిత్ భారత్ - జీ రామ్ జీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



జగ్గయ్యపేట (చైతన్యరథం): జగ్గయ్యపేట మండలం, చిలకల్లు గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'వికసిత్ భారత్ – జీ రామ్ జీ' కార్యక్రమాన్ని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దేశంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. గ్రామీణ ప్రజలకు మరింత ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఉపాధి హామీ పథకంలో పని దినాలను గతంతో పోలిస్తే 125 రోజులకు పెంచే దిశగా చర్యలు చేపట్టిందని తెలిపారు. అలాగే కూలీలకు వారి వేతనాలు నిర్ణీత సమయంలోనే అందేలా పారదర్శక వ్యవస్థను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల అవసరాలకు అనుగుణంగా వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలను రూపొందించి, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలతో అనుసంధానం చేయడం ద్వారా గ్రామాల సమగ్ర అభివృద్ధిని సాధించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్య, ఆరోగ్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కలిగి, అర్హులైన ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, అందరూ కలిసి పనిచేస్తేనే అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముత్తినేని అశోక్, నాయకులు తాళ్లూరి వెంకటేశ్వర్లు, అల్లూరి రమణ, దర్శి నరసింహారావు, దేవిడ్, పండు, వరబాబు, మహేష్ తదితరులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దెందులూరులో పండుగ వాతావరణంలో వీబీజీ రామ్



దెందులూరు (చైతన్యరథం): గ్రామీణ ప్రాంతాల శ్రామికుల ఆర్థిక అభ్యున్నతికి, నిరుపేద కుటుంబాలకు నిరంతర ఉపాధి భరోసా కల్పించడమే కేంద్ర రాష్ట్రాల్లోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ముఖ్య ధ్యేయమని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన "వికసిత భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ)' పథకం నియోజకవర్గ స్థాయి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం దెందులూరు మండలం సానిగూడెం గ్రామంలో పండగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు సాంప్రదాయబద్ధంగా భూమి పూజ నిర్వహించి, స్వయంగా మట్టి పని చేసి, మట్టి తట్టను తలపై మోస్తూ లాంఛనంగా ఈ పథకాన్ని ప్రారంభించి ఉపాధి శ్రామికులను మరింత ఉత్సాహపరిచారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ద్వారా ఈ బృహత్తర వికసిత భారత్ పథకాన్ని తిరుపతి జిల్లాలో ప్రారంభిస్తూ .. కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్న కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని సానిగూడెంలో క్షేత్రస్థాయిలో ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్‌పై ఉపాధి శ్రామికులతో కలిసి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వీక్షించారు. శ్రామికులతో మమేకమై వారి పక్కనే కూర్చుని ప్రసంగాన్ని ఆలకించడం, వారితో ఎంతో ఆప్యాయంగా చర్చించడం అక్కడి శ్రామికుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది.

# రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు..

## రైతుల్లో కూటమి ప్రభుత్వంపై పెరిగిన భరోసా

**● రెవెన్యూ సేవలు మరింత సులభతరం : ఎమ్మెల్యే వసంతకృష్ణ ప్రసాద్**



మైలవరం (చైతన్యరథం): రైతుల్లో నమ్మకం, భరోసా కలిగించేలా రాజముద్రతో కూడి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీకి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వంసత కృష్ణప్రసాద్ వ్యాఖ్యానించారు. గురువారం జి.కొండూరు మండలం పినపాకలో రైతులకు రాజముద్రతో నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో సీఎం ఫొటోతో పాసుపుస్తకాలు ఉండేవని, కూటమి ప్రభుత్వంలో రాజముద్రతో పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామన్నారు. తప్పులు లేకుండా రికార్డులను సరిచేసి కొత్తపాస్ పుస్తకాల పంపిణీ చేయడంతో రైతులకు భరోసా కలిగిందన్నారు. భవిష్యత్తులో భూ హక్కుల నిరూపణకు ఈ పాసుపుస్తకాలు కీలక ఆధారాలని, గతంలో పాస్ పుస్తకాల కోసం నెలల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు అధికారులే రైతులను సంప్రదించి ఈ-కేవైసీ పూర్తి చేసి ఇంటి వద్దకే సేవలు అందిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వ పారదర్శక, ప్రజాకేంద్రీకృత పాలనకు ఇది నిదర్శనమని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రెవెన్యూ సేవలు సులభతరం చేశామన్నారు. ప్రతి రైతుకు చట్టబద్ధమైన హక్కులు కల్పించే దిశగా ప్రభుత్వం వేగంగా చర్యలు చేపడుతుందన్నారు. పట్టాదారు పాస్‌పుస్తకాలు అందుకున్న రైతులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ అక్కల రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

**గ్రామీణ ఉపాధికి కొత్త ఊపు - వేలాది కుటుంబాలకు ప్రయోజనం:**

వీబీజీ రామ్‌జీ గ్రామీణ కార్మికులకు మరింత భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తెలిపారు. గురువారం జి.కొండూరు మండలం చెవుటూరులో వీబీజీ రామ్‌జీ పనులకు జిల్లా కలెక్టర్ లక్ష్మీశతో కలిసి ప్రారంభించారు. ఉపాధి హామీ పనిదినాలు 100 నుంచి 125 రోజులకు పెంపు పెంచడం జరిగిందని, కార్మికులకు అదనంగా 25 రోజుల ఉపాధి లభిస్తుందన్నారు. మస్టర్ నమోదు చేసిన 15 రోజుల్లోగా వేతనాలు నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని, పని కోరిన ప్రతి అర్హుడికి 15 రోజుల్లో ఉపాధి కల్పించడం తప్పనిసరి ఎమ్మెల్యే తెలిపారు. జాబ్ కార్డుల స్థానంలో గ్రామీణ రోజ్‌గార్ గ్యారంటీ కార్డులు జారీ చేస్తామని, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక కార్డులు కల్పిస్తామన్నారు.

# ఉపాధి హామీ పనిదినాలు 100 నుంచి 125 రోజులకు పెంపు హర్షణీయం

**● తేలప్రోలులో వీబీజీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యార్లగడ్డ**



గన్నవరం (చైతన్యరథం): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'వికసిత్ భారత్ గ్రామీణ్ రోజ్‌గార్ అజీవిక మిషన్ గ్రామీణ్ (VB GRAMG) కార్యక్రమాన్ని గన్నవరం నియోజకవర్గం ఉంగుటూరు మండలం తేలప్రోలులో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గురువారం ప్రారంభించారు. రైతులు, ఉపాధి హామీ కూలీలతో కలిసి పంట కాలువలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ఉపాధి హామీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే వీబీ గ్రామ్‌జీ లక్ష్యమన్నారు. గతంలో 100 రోజులుగా ఉన్న ఉపాధి హామీ పనిదినాలను కేంద్ర ప్రభుత్వం 125 రోజులకు పెంచడం రైతులు, కూలీలకు ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. అలాగే రోజువారీ కూలీని రూ.307 నుంచి రూ.312కు పెంచడం కూడా స్వాగతించదగ్గ నిర్ణయమన్నారు. గతంలో రైతులే తపిరీలు వేసుకుని పంటబోదులు, కాలువలు, గట్లు సంరక్షించుకునే పరిస్థితి ఉండేదని, కాలక్రమేణా కౌలు వ్యవస్థ పెరగడంతో ఆ పద్ధతి తగ్గిపోయిందన్నారు. దీంతో పంటబోదులు, కాలువలు పూడిపోవడంతో పాటు గట్లు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. పొలం ఎవరిదైతే వారే బాధ్యతగా సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని, పాత వ్యవసాయ విధానాలు తిరిగి రావాలని వ్యక్తిగతంగా కోరుకుంటున్నానన్నారు. నేడు తిరుపతిలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో వీబీ గ్రామ్‌జీ కార్యక్రమాన్ని ప్రారంభించడం, అందుకు ఆంధ్రప్రదేశ్ వేదిక కావడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ఎస్సీ కాలనీ రహదారి సమస్యను తన దృష్టికి తీసుకురావడంతో రూ.10 లక్షలతో నెల రోజుల్లో రహదారి నిర్మించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అలాగే గ్రామంలోని కచ్చా డ్రెయినేజీ సమస్యను వారం రోజుల్లో పరిష్కరించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ప్రజలకు అసౌకర్యం కలిగించే అధికారులను ఎట్టి పరిస్థితుల్లోనూ

# మావిగన్ ప్రతిపాదన జగన్‌కు భస్మాసుర హస్తమే

**● జగన్ అనాలోచిత నిర్ణయంపై వైసీపీ నేతలు దిక్కుతోచని స్థితిలో పడ్డారు**

**● జిల్లా కలెక్టర్‌తో కలిసి వీబీజీ రామ్ జీ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): రాష్ట్ర రాజధాని కోసం తమ భూములు త్యాగం చేసిన రైతులపై ఏ నాయకుడు, ఏ పార్టీ రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడిన దాఖలాలు లేవని, అలాంటి నాయకుడు దేశంలో జగన్ ఒక్కడేనని, తన మావిగన్ ప్రతిపాదన జగన్ పాలిట శాపంగా మారుతుందని, భస్మాసుర హస్తంలా తనను, తన పార్టీనే దహిస్తుందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. గురువారం ఆయన నాదెండ్ల మండలం అప్పాపురంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, స్థానిక నాయకులతో కలిసి వీబీ జీ రామ్ జీ పథకాన్ని ప్రారంభించారు. పథకం కింద చేపట్టిన పనులు పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్ విలేకరులతో మాట్లాడారు.

**'మావిగన్'తో వైసీపీ రాజకీయ మనుగడకే ముప్పు..**

జగన్ మావిగన్ ప్రతిపాదనపై ప్రజలకంటే ఎక్కువగా సొంతపార్టీనేతలే నవ్వుతున్నారని, ఏమాత్రం ఆలోచన లేకుండా జగన్ ప్రకటించే నిర్ణయాలతో వైసీపీనాయకులే దిక్కుతోచని స్థితిలో పడుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. జగన్ నిర్ణయంతో తమ రాజకీయ భవిష్యత్ ఏమవుతుందోనన్న భయం వారిని పీడిస్తోందన్నారు. తమ నాయకుడి అనాలోచిత నిర్ణయాలపై వైసీపీనేతలు విబేధించకుంటే, వారి రాజకీయ భవిష్యత్ ఎప్పటికీ అంధకారమేనని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రానికి గుండెకాయ అయిన రాజధాని నిర్మాణానికి తమ భూములు త్యాగం చేసిన రైతులపై కక్షసాధింపులకు పాల్పడుతున్న ఏకైక నాయకుడు దేశంలో జగన్ ఒక్కడేనని ప్రత్తిపాటి అసహనం వ్యక్తంచేశారు.

**'వీబీజీ రామ్ జీ' తో రాష్ట్రానికి భారీ లబ్ధి.. గ్రామాల అభివృద్ధి : ప్రత్తిపాటి**

నరేగా స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన వీబీజీ రామ్ జీ పథకంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని ప్రత్తిపాటి తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతులతో పాటు... రైతులు, రైతు కూలీలకు ఆర్థికంగా ఉపాధి లభిస్తుందన్నారు. పంట కాలువలు, కుంటలు, చెరువుల నిర్మాణం, ఆధునికీకరణతో నీటివనరుల లభ్యత పెరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వీబీజీ రామ్ జీ పథకం ద్వారా 12వేల కోట్ల విలువైన పనులు కేటాయించిందని, వాటి సద్వినియోగం అందరి బాధ్యతని ప్రత్తిపాటి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్రమంత్రి పెమ్మసాని కృషి, నిరంతర సంప్రదింపుల వల్లే కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకం వీబీజీ రామ్ జీతో రాష్ట్రానికి భారీ లబ్ధి చేకూరనుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

# పేరూరుపాడు ఉపాధి పనుల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ




వినుకొండ (చైతన్యరథం): నియోజకవర్గం బొల్లాపల్లి మండలం పేరూరుపాడు గ్రామంలో నిర్వహించిన 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అజీవికా మిషన్' (VBG RAMG) కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో జరిగిన ప్రధాన కార్యక్రమాన్ని ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి ఆయన ఎల్‌ఈడీ స్క్రీన్ ద్వారా వీక్షించారు. అనంతరం పేరూరుపాడులో VBG RAMG పథకాన్ని ప్రారంభించారు. కేవలం పథకాన్ని ప్రారంభించడమే కాకుండా, అక్కడ జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో పాల్గొని, చేతికి గడ్డపార పట్టి మట్టిని తవ్వుతూ కూలీలతో కలిసి శ్రమించారు. జీవీ తమతో కలిసి పని చేయడంతో ఉపాధి కూలీలు హర్షం వ్యక్తం చేశారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్లు, కుక్కర్ల పంపిణీ**

వినుకొండ పట్టణం జాషువా కళా ప్రాంగణం నందు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించి, 'ఆరోగ్య ఆంధ్రప్రదేశ్' సాధించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ చీఫ్ విప్, జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. వినుకొండ నియోజకవర్గంలోని అంగన్వాడీ కేంద్రాలకు ఆధునిక వంట సామగ్రి (ఇండక్షన్ స్టవ్లు, కుక్కర్లు) పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. జీవీ మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాలు ఎంతో ఆదర్శవంతంగా నడుస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు.

# ఆంధ్రరాష్ట్ర కౌరవుల్లా వైసీపీ నేతల వ్యవహారశైలీ : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**●మహిళల వ్యక్తిగత విషయాలపై వ్యాఖ్యలు చేయడం రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనం**



గుంటూరు (చైతన్యరథం): తిరుమల శ్రీవారికి భక్తిపూర్వకంగా తలనీలాలు సమర్పించిన తనపై వైసీపీ సోషల్ మీడియా వేదికగా అవమానకర పోస్టులు పెట్టడం అత్యంత బాధాకరమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు ఆంధ్రరాష్ట్ర కౌరవుల మాదిరిగా వ్యవహరిస్తూ మహిళలను కించపరచడాన్ని రాజకీయాలుగా భావిస్తున్నారని గళ్ళా మాధవి విమర్శించారు. గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... మహిళల పట్ల గౌరవం లేని వైసీపీ నాయకత్వం రాష్ట్రానికి ప్రమాదకరమని, హోంమంత్రి వంగలపూడి అనిత పై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలు అత్యంత అభ్యంతరకరమని, అలాంటి వ్యాఖ్యలను ఖండించాల్సిన వైసీపీ మహిళా నాయకులు వాటిని సమర్థించడం మరింత దురదృష్టకరమని అన్నారు. రాజకీయాల్లో విధానాలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ పనితీరుపై విమర్శలు చేయడం సహజమని, అయితే మహిళల వ్యక్తిగత జీవితం, రూపురేఖలు, అలంకరణ, దుస్తులు, భక్తి విశ్వాసాలు వంటి అంశాలను లక్ష్యంగా చేసుకుని మాట్లాడడం వైసీపీ నాయకుల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని గళ్ళా మాధవి మండిపడ్డారు. ఒక మహిళా ఎమ్మెల్యే లేదా మంత్రి గురించి వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం, సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టడం, వారి గౌరవాన్ని దెబ్బతీయాలనే ఉద్దేశంతో ప్రచారం చేయడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని గళ్ళా మాధవి పేర్కొన్నారు. మహిళలను అవమానించడం ద్వారా వారిని రాజకీయంగా వెనక్కి నెట్టవచ్చని భావించడం వారి అవివేకమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. తిరుమలలో తలనీలాలు సమర్పించడం తన వ్యక్తిగత భక్తి విశ్వాసానికి సంబంధించిన విషయమని, దానిని కూడా రాజకీయ విమర్శలకు వాడుకోవడం వైసీపీ నాయకుల ఆలోచనా స్థాయిని చూపిస్తోందని వ్యాఖ్యానించారు. వైసీపీ నేతలు ప్రజా సమస్యలు లేదా అభివృద్ధి అంశాలపై చర్చించకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం బాధాకరమన్నారు. హోంమంత్రి వంగలపూడి అనితను కించపరిచిన గుడివాడ అమర్నాథ్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని గళ్ళా మాధవి డిమాండ్ చేశారు. మహిళా కమిషన్ ముందు హాజరయ్యే పరిస్థితి వచ్చినా కూడా తన వ్యాఖ్యలను సమర్థించుకోవడం సరికాదన్నారు. మహిళల గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను రాష్ట్ర ప్రజలు సహించరని హెచ్చరించారు.

జోన్-4

(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)

చైతన్యరథం

# నెల్లూరు ప్రభుత్వ స్కూళ్లకు కార్పొరేట్ హంగులు: మంత్రి నారాయణ

**●ఆర్.ఎస్.ఆర్ స్కూల్‌లో మంత్రి నారాయణ ఉన్నత స్థాయి సమీక్ష... పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్య**



నెల్లూరు (చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి విద్యావ్యవస్థలో సరికొత్త విప్లవానికి నాంది పలుకుతున్నట్లు రాష్ట్ర పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. స్టోన్ హౌస్ పేటలోని ఆర్.ఎస్.ఆర్ పాఠశాల ఆధునీకరణ పనులను గురువారం మంత్రి పరిశీలించారు., జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కుమార్తె పొంగూరు షరణిలతో కలిసి ఉపాధ్యాయులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్ఎస్ ఆర్ లో పాత రేకుల షెడ్ల స్థానంలో 41 గదులతో అత్యాధునిక భవనాలను నిర్మించడమే కాకుండా, నారాయణ విద్యాసంస్థల ఫౌండేషన్ సపోర్ట్‌తో ప్రభుత్వ స్కూళ్లలోనే కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందిస్తామని మంత్రి తెలిపారు. నగరంలోని 15 స్కూళ్లతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని జెడ్పీ స్కూళ్లను కూడా ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. గత ఐదేళ్లుగా నిర్లక్ష్యానికి గురై మూతపడి ఉన్న వి.ఆర్ స్కూల్‌ను, కూటమి ప్రభుత్వం రాగానే ఇచ్చిన హామీ మేరకు వెంటనే పునఃప్రారంభించామని తెలిపారు. ఈ స్కూల్లో కేవలం 1,000 సీట్లు ఉంటే, రికార్డు స్థాయిలో 2,000 మందికి పైగా విద్యార్థులు అడ్మిషన్ల కోసం పోటీ పడటం ప్రభుత్వ పాఠశాలలపై పెరిగిన నమ్మకానికి నిదర్శనమన్నారు. ఇదే స్ఫూర్తితో నెల్లూరు నగరంలోని మరో 15 పాఠశాలలను దాతల సహకారంతో కార్పొరేట్ స్థాయిలో డెవలప్ చేయాలని నిర్ణయించామని, దాతలు దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిల ఆర్థిక సహాయంతో కోట్ల వ్యయంతో నూతన భవనాలను నిర్మించామన్నారు. మౌలిక సదుపాయాలకే పరిమితం కాకుండా, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించేందుకు నారాయణ విద్యాసంస్థల ప్రతినిధి పొంగూరు షరణి నేతృత్వంలో ప్రత్యేక ఫౌండేషన్ కోర్సులు, స్టడీ మెటీరియల్, మరియు క్వశ్చన్ పేపర్లను ఉచితంగా అందజేస్తూ అండగా నిలుస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, డిఈఓ బాలాజీ రావు, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ,మాజీ జెడ్పిటిసి విజేతా రెడ్డి, కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి, ప్రభుత్వ హైస్కూల్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# జగన్ కంటే పిచ్చి తుగ్లకే నయం : నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): జగన్ కంటే పిచ్చి తుగ్లక్కే నయం అని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి విమర్శించారు. 2019 ఎన్నికల సమయంలో అమరావతినే రాజధానిగా చెబుతూ, అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకొచ్చారని విమర్శించారు. చరిత్రలో తుగ్లక్ ఒక్కసారి మాత్రమే రాజధానిని మార్చాడని, కానీ జగన్ మాత్రం మూడు రాజధానుల పేరుతో ప్రజలను అయోమయానికి గురిచేశారని అన్నారు. 2029 ఎన్నికల్లో కూడా కూటమి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని జగన్ స్వయంగా తన ప్రెస్ మీట్ ద్వారా చెబుతున్నారని ఎద్దేవా చేశారు. నెల్లూరులోని ఎన్టీఆర్ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు.. అమరావతి అంటే ఇష్టం లేని జగన్ అక్కడికి రౌడీలను పంపించారని, అమరావతి పరిరక్షణ పేరుతో వచ్చిన వారిని రైతులే కోడిగుడ్లతో ఆందోళన చేసారని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వైసీపీ వ్యవహరిస్తోందని ఆరోపించిన కోటంరెడ్డి... అమరావతి శరవేగంగా అభివృద్ధి చెందుతుండటం జగన్‌కు నచ్చడం లేదన్నారు. పెట్టుబడిదారులు ఏపీకి రాకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని కూడా విమర్శించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఒక్క కొత్త ఫ్యాక్టరీ కూడా తీసుకురాలేదని ఆరోపించిన ఆయన... పార్లమెంట్ చట్టబద్ధత కల్పించిన అమరావతిని మార్చే హక్కు జగన్‌కు లేదన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో వైసీపీ నేతలు స్వేచ్ఛగా తిరుగుతున్నారని, కానీ తమ హయాంలో తనపై అప్పటి సీఐ రాములు నాయక్ ఆధ్వర్యంలో హత్యాయత్నం జరిగిందని ఆరోపించారు. తమది అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం నడిచే పాలన అని, వైసీపీది 'రాజారెడ్డి రాజ్యాంగం' అని విమర్శించారు. టీడీపీ కార్యకర్తలు తలచుకుంటే వైసీపీ నేతలు రోడ్డుపై తిరగలేరని, అయితే అలాంటి సంస్కృతి తమ పార్టీది కాదని కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వ్యాఖ్యానించారు.

# గ్రామీణ పేదల జీవనోపాధికి వీబీ-జీ రామ్‌జీ పథకం వరం

**● డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతో రూ.14 లక్షల కోట్ల నిధులు : కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**




కోవూరు (చైతన్యరథం): గ్రామీణ పేద కుటుంబాలకు స్థిరమైన ఉపాధి, ఆదాయ భద్రత కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 'వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్-గ్రామీణ్ (వీబీ-జీ రామ్‌జీ)' పథకం రూపొందించిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. గురువారం రామన్నపాళెం పంచాయతీలో వీబీ జీ రామ్ జీ ప్రారంభోత్సవంలో ఆమె మాట్లాడారు. ఎన్నో ఆర్థిక సమస్యలతో ఉన్న రాష్ట్రాన్ని ప్రజలు కూటమి ప్రభుత్వానికి అప్పగించారని, అయినప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రెండేళ్లలోనే ఎన్నికల హామీలలో అత్యధిక భాగాన్ని అమలు చేశారని పేర్కొన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోవాల్సిన మనకు కొత్త దిశను చూపిన నాయకుడు చంద్రబాబుని కొనియాడారు. ఇందుకు ప్రధాని మోదీ గొప్ప సహకారం అందించారని తెలిపారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ప్రభుత్వం ఉండటం వల్ల గత రెండేళ్లలో కేంద్రం నుంచి రూ.14 లక్షల కోట్ల విలువైన నిధులు రాష్ట్రానికి లభించాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు మరోసారి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని ప్రశాంతిరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం వీబీ-జీ రామ్‌జీ పథకం అధికారిక జాతీయ ప్రారంభోత్సవానికి ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేసిందని పేర్కొన్నారు. తిరుపతి జిల్లా ఓబులవారిపల్లె మండలం ముక్కావారిపల్లి గ్రామంలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ పథకాన్ని ప్రారంభించారని చెప్పారు. గ్రామాల్లో ఉపాధి అవకాశాలు పెంచడం, గ్రామీణ కుటుంబాలకు జీవనోపాధి భద్రత కల్పించడం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే వివరించారు.

# రాష్ట్రంలో రాబోయే 2,3 రోజుల్లో అల్పపీడనం

వాయవ్య బంగాళాఖాతం, ఒడిశా-బంగాల్ తీరప్రాంతాల్లో అల్పపీడనం కొనసాగుతోంది. రాబోయే 2-3 రోజుల్లో అల్పపీడనం మరింత బలపడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు. దీని ప్రభావంతో రానున్న 3 రోజులు ఉత్తరాంధ్రలో ఒకటి, రెండుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన పిడుగులు పడే అవకాశం ఉన్నట్లు తెలిపారు. తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని అధికారులు వివరించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. శ్రీకాకుళం, పోలవరం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపారు.

# టీడీపీలో చేరిన వైసీపీ కుటుంబాలు... ఆహ్వానించిన సోమిరెడ్డి



సర్వేపల్లి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు పలువురు వైసీపీ కార్యకర్తలు ఆకర్షితులు అవుతున్నారని కాబట్టే పలువురు వైసీపీని వీడి టీడీపీలో చేరడం ఇందుకు నిదర్శమని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం మనుబోలు మండలం చెర్లోపల్లికి చెందిన 25 కుటుంబాలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు... వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆత్మీ ఆహ్వానం పలికారు. వైసీపీ ఒక సైకో పార్టీ అని... ఆ పార్టీ అధినేత జగన్ మతిపోయి మాట్లాడుతున్నారని, రాజధాని విషయంలో విషం కక్కుతున్నారని అన్నారు. ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టడమే లక్ష్యంగా జగన్ పనిచేస్తున్నారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ కనుమరుగు కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కలికి వేణుగోపాల్ రెడ్డి, పొన్నూరు అశోక్, అల్లూరు సుమన్, చిల్లకూరు నరసింహ ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన వారిలో మంగళపూరి శ్రీనివాసులు రెడ్డి, నావూరు వెంకటరమణయ్య, వెంకటేష్, శీనయ్య, శోభన్, సాయి, మనోహర్, మౌళి, గురవయ్య, కావేరి, వెంకటరమణమ్మ, ఇంద్రసేనమ్మ, ప్రవల్లిక. లక్ష్మమ్మ, నీలం బాలకృష్ణ, వెంకటేష్, ధనమ్మ, పందిళ్ల రవి. తీగుంట పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి-మావిగన్ కాదు... అభివృద్ధి-విధ్వంసం మధ్యే పోటీ: పల్నాడు జిల్లా అధ్యక్షుడు జానీసైదా



నరసరావుపేట (చైతన్యరథం): రాజధాని అమరావతి విషయంలో వైసీపీ అవలంబిస్తున్న వైఖరి రాష్ట్ర ప్రజలను ఉద్దేశపూర్వకంగా అయోమయంలోకి నెట్టే ప్రయత్నమని, ఇప్పుడు "మావిగన్" పేరుతో మరో కొత్త మాయాజాలానికి తెరలేపిందని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు షేక్ జానీ సైదా తీవ్ర విమర్శలు గుప్పించారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్‌మోహన్‌రెడ్డి మాటల్లోనే స్థిరత్వం లేదని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతికి పూర్తి మద్దతు ప్రకటించిన జగన్, అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని గందరగోళంలోకి నెట్టారని ఆరోపించారు. ఇప్పుడు మళ్లీ "మావిగన్" పేరుతో కొత్త వాదనను తెరపైకి తీసుకురావడం ప్రజలను మరోసారి మభ్యపెట్టే ప్రయత్నమేనని విమర్శించారు. మూడు రాజధానుల నినాదంతో ఎన్నికలకు వెళ్లిన వైసీపీకి ప్రజలు గట్టి తీర్పు ఇచ్చారని, కేవలం 11 అసెంబ్లీ స్థానాలకు మాత్రమే పరిమితం చేసి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని గుర్తు చేశారు. అయినప్పటికీ ప్రజల తీర్పు నుంచి వైసీపీ నాయకత్వం ఎలాంటి గుణపాఠం నేర్చుకోలేదని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికలు అమరావతి-మావిగన్ మధ్య జరిగే పోటీ కాదని, రాష్ట్ర భవిష్యత్తును నిర్మించే విజనరీ నాయకత్వానికి, రాష్ట్రాన్ని అయోమయం, అనిశ్చితి వైపు నెట్టే విధ్వంసక రాజకీయాలకు మధ్య జరిగే పోటీ అని షేక్ జానీ సైదా పేర్కొన్నారు. అలాగే ఇదిఅభివృద్ధికి-అరాచకానికి, సంక్షేమానికి-విధ్వంసానికి, స్థిరమైన పాలనకు-అస్థిర రాజకీయాలకు మధ్య జరిగే పోటీ అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులు, యువత భవిష్యత్తు కోసం ప్రజలు సరైన నిర్ణయం తీసుకుంటారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# అమరావతి-మావిగన్ కాదు... అభివృద్ధి-విధ్వంసం

**●పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన గొట్టిపాటి లక్ష్మీ**



దర్శి (చైతన్యరథం): "వికసిత్ భారత్ - గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ - గ్రామీణ్" పథకాన్ని దర్శి తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ గురువారం నియోజకవర్గంలోని కురిచేడు మండలం, బోధనంపాడు గ్రామంలో అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం - రాష్ట్ర ప్రభుత్వ సమన్వయంతో అమలు చేస్తున్న వికసిత్ భారత్ - రోజ్‌గార్ మరియు ఆజీవికా మిషన్ (గ్రామీణ్) గ్రామీణాభివృద్ధికి నూతన దిశను చూపించే ప్రతిష్ఠాత్మక కార్యక్రమని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, జీవనోపాధి అవకాశాల పెంపు, సంక్షేమ కార్యక్రమాల విస్తరణ, నీటి సంరక్షణ, గ్రామీణ రహదారులు, సామూహిక ఆస్తుల నిర్మాణం, పర్యావరణ పరిరక్షణ వంటి అభివృద్ధి కార్యక్రమాలకు ఈ అభియాన్ ద్వారా మరింత వేగం చేకూరుతుందని తెలిపారు. అర్హులైన గ్రామీణ కుటుంబాలకు సంవత్సరానికి 125 రోజుల ఉపాధి హామీ కల్పించడంతో పాటు, గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ప్రతి గ్రామాన్ని స్వావలంబన దిశగా తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వివరించారు. 'వికసిత్ భారత్ ఏ2047' లక్ష్య సాధనలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొంటూ, గ్రామస్థులు, రైతులు, మహిళా సంఘాలు, యువత ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## రాయలసీమ ప్రజల దశాబ్దాల కల ఉక్కు పరిశ్రమ

**●చారిత్రాత్మక ఘట్టానికి సీఎం చంద్రబాబుకు శ్రీకారం**

**: హర్షం వ్యక్తం చేసిన నందికొట్కూరు టీడీపీ ఎమ్మెల్యే గిత్త జయసూర్య**



నందికొట్కూరు (చైతన్యరథం): రాయలసీమ ప్రజల దశాబ్దాల కల ఉక్కు పరిశ్రమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా శ్రీకారం చుట్టడం చారిత్రాత్మక ఘట్టమని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గిత్త జయసూర్య వ్యాఖ్యానించారు. గురువారం జూపాడుబంగ్లా మండలం తరిగోపుల గ్రామంలో నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా యువతకు ఉపాధి కల్పించేలా కడప జిల్లా జమ్మలమడుగులో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేసిందని అన్నారు. రాయలసీమ ప్రజల కలను నెరవేర్చాలని రాయలసీమ స్టీల్ కార్పొరేషన ను ఏర్పాటు చేసి, 2018 డిసెంబర్ 27న జమ్మలమడుగు సమీపంలోని కంబాలదిన్నె వద్ద తొలిసారి చంద్రబాబు శంకుస్థాపన చేశారు అని అన్నారు. సుమారు రూ.18,000 కోట్ల పెట్టుబడితో, ఏడాదికి 3 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఈ ఉక్కు కర్మాగారాన్ని నిర్మించి, ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పించేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించారు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కూటమి చేపట్టిన చర్యలు గండికోట జలాశయం మైలవరం డ్యాం నుండి 2TMC నీరు. రూ.40 కోట్లతో చీఎ-67 నుండి స్టీల్ ప్లాంట్ కు 12 కి.మీ మేరా 4 లైన్ల యాక్సెస్ రోడ్డు. ముద్దనూరు రైల్వే స్టేషన్ నుండి 12 కి.మీ మేరా రైల్వే లైన్ అనుసంధానం అన్నారు 268 మెగావాట్ల విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ సబ్ స్టేషన్, జమ్మలమడుగు సబ్ స్టేషన్ నుండి 400 కెవి (KV) డబుల్ సర్క్యూట్ ట్రాన్స్ మిషన్ లైన్ల ఏర్పాటు. ప్రాజెక్టు కావాల్సిన అన్ని మౌలికసదుపాయాల అభివృద్ధి (కాంపౌండ్ వాల్స్, 2000 KL సంప్ నిర్మాణం, మొ..) స్టీల్ ప్లాంటు అవసరమైన 1,100 ఎకరాలను ఎకరా రూ.5 లక్షల చొప్పున, టౌన్షిప్స్ ఏర్పాటుకు 200 ఎకరాలను జమ్మలమడుగులోని సున్నపురాల్లపల్లెలో కేటాయింపు అని ఉన్నారు. మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్లో రూ.25 కోట్లను కూటమి కేటాయించింది అన్నారు.

## ఉపాధి హామీ పేదల ఆర్థిక అభివృద్ధికి సోపానం

**●పుట్టపర్తిలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పనులు ప్రారంభించిన పల్లె**



పుట్టపర్తి (చైతన్యరథం): గ్రామీణ పేదల జీవనోపాధికి, గ్రామాల సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) ఎంతో గొప్ప వరమని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. కూలీల వలసలను నివారించి, గ్రామీణ కుటుంబాలకు స్థానికంగానే ఉపాధి కల్పించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూలీల వలసలను నివారించి, పేద కుటుంబాలకు స్థానికంగానే ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం దేశానికే ఆదర్శమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. ఈ పథకం ద్వారా గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని, పేదల ఆర్థికాభివృద్ధికి ఇది బలమైన సోపానమని పేర్కొన్నారు. పుట్టపర్తి మండలం బత్తలపల్లి గ్రామంలో మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం ఇరవై ఏళ్లు పూర్తిచేసుకొని వీటికి వీడ్కోలు పలుకుతూ నేటి నుంచి నూతనంగా వీబీజీ రామ్‌జీ పనులను గురువారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అంతకు ముందు సచివాలయం వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు వేలాది మంది కూలీలకు ఉపాధి కల్పిస్తున్న ఈ పథకాన్ని ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే బడేటి చంటి

ఏలూరు (చైతన్యరథం): అవసరార్థులకు అత్యవసర వైద్య సేవలను అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన పెద్ద మనసును చాటుకుంటూ వస్తున్నారని, దానిలో భాగంగానే సీఎంఆర్ఎఫ్ ద్వారా ఖరీదైన వైద్య సేవలను పేదలకు చేరువ చేస్తున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఏలూరు పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతోన్న 14మందికి,,, 19లక్షల, 38వేల, 523 రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను, ఎల్‌వోసి కాపీలను వారికి అందజేశారు. దీనిలో 9లక్షల, 16వేల 422 రూపాయల విలువైన 9ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు, 10లక్షల, 22వేల, 101 రూపాయల విలువైన 5ఎల్‌వోసి కాపీలు ఉన్నాయి. ఈ సందర్భంగా బాధితులందర్నీ ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి వారికి సాయం అందజేసి భరోసా కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మీడియాతో మాట్లాడుతూ... ఇప్పటివరకూ నియోజకవర్గ వ్యాప్తంగా 716 మంది బాధితులకు,,, 6కోట్ల, 35లక్షల, 56వేల, 39 రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్న ఎమ్మెల్యే చంటి,,, మరింత మంది బాధితులకు ఆర్థిక సాయం అందిచేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

## వీబీ జీరామ్ జీ పథకం ప్రాతంభోత్సవంలో మంత్రి సవిత



పెనుకొండ (చైతన్యరథం): దేశవ్యాప్తంగా ప్రారంభమైన VBRAMG కార్యక్రమంలో భాగంగా పెనుకొండ మండలంలోని రాంపురం గ్రామ పంచాయతీలో రాష్ట్ర బీసీ సంక్షేమ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత ఉపాధి హామీ పనులను కూలీలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆర్‌డీవో ఆనందరావు పీడీ (ఉపాధి హామీ)తో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించడంతో పాటు వర్షపు నీటి ప్రతి బొట్టును ఒడిసిపట్టేలా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. పనిదినాలను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచడం వల్ల కూలీలకు మరింత ఉపాధి, ఆదాయం లభిస్తుందన్నారు.ప్రతి అర్హత కలిగిన కుటుంబం ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ పనుల ద్వారా భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయానికి కూడా మేలు జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ -జీ రామ్ జీ పథకం ప్రారంభోత్సవంలో కూన రవికుమార్




ఆముదాలవలస (చైతన్యరథం): నియోజకవర్గంలో ఆమదాలవలస మండలంలో సైలాడ గ్రామంలో విబిజీ-రాంజీ కార్యక్రమం ప్రారంభోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... "ఈ నూతన పథకం ద్వారా గ్రామీణ కుటుంబానికి ఇచ్చే వార్షిక పని దినాలను 100 రోజుల నుండి 125 రోజులకు పెంచడం జరిగిందని, అలాగే రెండు దశాబ్దాలుగా గ్రామీణుల జీవితాల్లో భాగముగా మారిన ఈ పథకం నేటి నుండి రూపుమారబోతుందని నేటి నుండి గ్రామీణ ప్రాంతాలలో ప్రతి అభివృధి పని ఈ నూతన పథకానికి అనుసంధానించడం జరిగింది అని తెలిపారు. ఈ నూతన పథకం ద్వారా ఉపాధి శ్రామికులకు మేలు చేకూర్చేలా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం సూచనలు సలహాలతో వివిధ మార్పులు చేర్పులు చేయడం జరిగిందని, ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 125 రోజులు పనిదినాలు కల్పించనున్నారు. పని చేసిన శ్రామికులకు 15 రోజుల్లో వేతనాలు వారి వారి ఖాతాల్లో జమ చేయనున్నారు. ఒక వేళ ఏదైనా సాంకేతిక పరమైన సమస్యలు ఎదురైతే పరిహారం చెల్లింపు కూడా చేస్తారు అని చెప్పారు. గతంలో ఉపాధి పనుల్లో కొన్ని చోట్ల అక్రమాలు చోటుచేసుకున్నాయి, ఈ నూతన పథకం ద్వారా సాంకేతిక సహాయంతో అలాంటి అక్రమాలకు అవకాశం లేకుండా దీనిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తదితరులు వివిధ సంస్కరణలు చేయడం జరిగిందని కూన రవికుమార్ తెలిపారు. ఈ పథకం ద్వారా చెరువుల్లో పూడికతీత,పంట కాలువలు,భూమి అభివృద్ధి పనులు,ఫారం పాండ్స్ ఇతర గ్రౌండ్ వాటర్ రీచార్జ్ పనులుంచేయడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగిందన్నారు.

## ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం : ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



నరసన్నపేట (చైతన్యరథం): ఆసుపత్రి ఆభివృద్ధికి చర్యలు తీసుకుంటామని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి వ్యాఖ్యానించారు. గురువారం పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అడ్వైజరీ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మాత శిశు మరణాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో మాత, శిశు మరణాలు కలగకుండా తగిన జాగ్రత్తలు వైద్య సిబ్బంది తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రత్యేకంగా ఆసుపత్రికి వస్తున్న రోగులకు సరైన వైద్యం అందించడంతోపాటు వారితో మమేకమై సేవలు అందించాలని సూచించారు. వైద్య సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ ఛైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు, పోలాకి వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ ఛైర్మన్ మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, పోలాకి పిఏసియస్ ఛైర్మన్ భైరి భాస్కరరావు, క్లస్టర్ ఇంచార్జ్ సూరపు నారాయణదాసు, లుకలాపు చిన్నబాబు, తెంబూరు గౌరినాయుడు, భైరి అచ్చెన్నాయుడు, తాసిల్దార్, ఎంపీడీవో డాక్టర్లు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీవన ప్రమాణాల పెంపుదలే లక్ష్యంగా వీబీజీ రామ్‌జీ పథకం

చింతలపూడి (చైతన్యరథం): గ్రామీణ ప్రజల ఆర్థిక అభివృద్ధి, జీవన ప్రమాణాల పెంపుదలే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ మరియు ఉపాధి కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. గురువారం చింతలపూడి మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన (గ్రామీణ ఉపాధి – ఆజీవికా మిషన్) కార్యక్రమాన్ని ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు తమ కట్టుబాటును చాటుతూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా ప్రభుత్వం 418 రకాల అభివృద్ధి పనులను అమలు చేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందడంతో పాటు గ్రామాల అభివృద్ధికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణ, ప్రజల జీవనోపాధి మెరుగుదలే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## రైతులకు రాజముద్రతో పాస్‌పుస్తకాలు : ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం (చైతన్యరథం): నియోజకవర్గంలోని హిరమండలం మండలం తంప మరియు ధనుపురం గ్రామాల రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా రైతులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసేందుకు కూటమి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. గతంలో జగన్ ఫోటోతో ఉన్న పుస్తకాల్లోని తప్పులను సవరించి, ఇప్పుడు కేవలం ప్రభుత్వ రాజముద్ర మరియు క్యూఆర్ కోడ్‌లతో అత్యంత పారదర్శకంగా వీటిని రూపొందించారని చెప్పారు. రీ-సర్వే పూర్తయిన రైతులకు, స్థానిక గ్రామ సభల ద్వారా రెవెన్యూ సిబ్బంది వీటిని అందజేయనున్నారని తెలిపారు. వెబ్ ల్యాండ్ వివరాలతో కూడిన ఈ కొత్త పాసు పుస్తకాలు రైతులకు పూర్తి భరోసా కల్పించనున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్డీఏ కూటమి నాయకులు, రైతులు, మండల అధికారులు పాల్గొన్నారు.

# ప్రవాసాంధ్రుల సంక్షేమమే లక్ష్యం

## 600 మందికి పైగా కో-ఆర్డినేటర్లను నియమించిన ఏపీఎన్ఆర్‌టీ

**అమరావతి (చైతన్యరథం):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీఎన్ఆర్టీ (APNRT) కో-ఆర్డినేటర్లను ప్రకటించింది. దేశ, విదేశాల్లో నివసిస్తున్న ప్రవాసాంధ్రుల సంక్షేమం, అభ్యున్నతి కోసం ప్రాంతీయ, రాష్ట్ర, దేశ స్థాయిల్లో 600 మందికి పైగా కో-ఆర్డినేటర్లను నియమించింది. వీరు ఏపీఎన్ఆర్టీఎస్‌ను సమన్వయం చేస్తూ ప్రవాసాంధ్రులకు అవసరమైన సేవలు అందించనున్నారు. కొత్తగా నియమితులైన కో-ఆర్డినేటర్లు భారత రాయబార కార్యాలయాలు (Embassies), స్థానిక ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుంటూ స్వచ్ఛంద సేవలు అందిస్తారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఏపీఎన్ఆర్టీఎస్ చేపట్టే కార్యక్రమాలను ప్రవాసాంధ్రులకు చేరవేసి, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయనున్నారు. కొత్తగా నియమితులైన కో-ఆర్డినేటర్లకు ఏపీఎన్ఆర్‌టీ చైర్మన్ వేమూరు రవికుమార్, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రులను ఒకే తాటిపైకి తెస్తూ మాతృభూమి అభివృద్ధిలో భాగస్వామ్యం చేసేందుకు అమరావతి ఎన్నారై సొసైటీ భారీ ఎత్తున నూతన కమిటీలను ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ విదేశాల్లో ఉన్న తెలుగు వారికి అండగా నిలిచేందుకు ఈ అంతర్జాతీయ నెట్వర్క్‌ను మరింత బలోపేతం చేశారు. ఇందులో భాగంగా ఉత్తర అమెరికా, కెనడా, యూరప్, గల్ఫ్ దేశాలతో పాటు ఆస్ట్రేలియా, ఆఫ్రికా ఖండాల్లోని వివిధ దేశాలకు ప్రాంతీయ, రాష్ట్ర, నగర స్థాయి కో-ఆర్డినేటర్లను నియమిస్తూ అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ భారీ నియామకాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు సమాజంలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.

ఉత్తర అమెరికాలోని వెస్ట్‌కోస్ట్, సౌత్వెస్ట్ ప్రాంతాల బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పలువురు ప్రముఖులను రీజినల్ కో-ఆర్డినేటర్లుగా ఎంపిక చేశారు. అలాస్కా, టెక్సాస్, కాలిఫోర్నియా, హవాయి, అరిజోనా రాష్ట్రాలను కవర్ చేస్తూ ప్రసాద్ పాపుదేసి, లోకేష్ నాయుడు, భాస్కర్ గంగిపముల, సుధీర్ చింతమనేని, సాయి రాజా కొత్తమాసు, నవీన్ యర్రమ్నేని, భక్త బల్లా, రత్న ప్రసాద్ గుమ్మడి, శ్రీకాంత్ దొడ్డపనేని, చంద్ర నంగినేని, తేజ్ మన్నవ, గోపీచంద్ కొమ్మినేని, కృష్ణ కొరడాలను నియమించారు.

టెక్సాస్, అరిజోనా, కాలిఫోర్నియా రాష్ట్రాల్లో క్షేత్రస్థాయిలో పని చేసేందుకు సమర్థులైన స్టేట్ కో-ఆర్డినేటర్లను, సిటీ కో-ఆర్డినేటర్లను రంగంలోకి దించారు. టెక్సాసోల్ సరిత్ కొమ్మినేని, సురమ్ అనిరుధ్ రెడ్డి, సాంబా దొడ్డ బాధ్యతలు తీసుకోగా... కాలిఫోర్నియాలో వేదాచలం, షేక్ ఇమ్రాన్, రాజేష్ కొనంకి, ఈరుసు రామ్మూర్తి, గిరీష్ తుమాటి, ప్రవీణ్ పిన్నమనేని వంటి వారు సేవలందించనున్నారు. డల్లాస్, ఆస్టిన్, హ్యూస్టన్, శాక్రమెంటో, శాన్‌జోస్ వంటి ప్రధాన నగరాల్లో చిరంజీవి ముప్పనేని, నవీన్ కలగార, యశస్విని గన్నే, మురళి చంద్ర తదితరులు నగర సమన్వయకర్తలుగా వ్యవహరిస్తూ స్థానిక తెలుగువారికి అందుబాటులో ఉంటారు.

అమెరికాలోని మిడ్వెస్ట్ ప్రాంతంలో ఉన్న ఇల్లినోయిస్, ఇండియానా, మిచిగాన్, విస్కాన్సిన్, ఐయోవా, మిన్నెసోటా, నెబ్రాస్కా, నార్త్ అండ్ సౌత్ డకోటా రాష్ట్రాల కోసం ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేశారు. సునీల్ పంత్ర, నిరంజన్ శృంగవరపు, రవి అనుమల, అశోక్ చౌదరి, వెంకట్ జువ్వా సుంకవల్లి, చంద్ర రాజగిరి రీజినల్ కో-ఆర్డినేటర్లుగా బాధ్యతలు స్వీకరించారు.

మిడ్వెస్ట్ పరిధిలోని వివిధ రాష్ట్రాలు, నగరాల్లో తెలుగు వారి సంబంధాలను బలోపేతం చేయడానికి ప్రత్యేక ప్రతినిధులను నియమించారు. ఇల్లినోయిస్-శ్రీహరీష్ జమ్ముల, కిరణ్ దుగ్గిరాల, మిచిగాన్-రవీంద్ర కాకర, రామకృష్ణ పరుచూరి, మిన్నెసోటా- రామ్ వంకన స్టేట్ కో-ఆర్డినేటర్లుగా వ్యవహరిస్తారు. చికాగో, అరోరా, డెట్రాయిట్, మిన్నియాపొలిస్, మిల్వాకీ వంటి నగరాల్లో శ్రీనివాస్ అట్లూరి, కృష్ణ కన్నెగంటి, సంపత్‌కుమార్ నదెళ్ల, సాయి గద్దె, ఫణి గరపాటి సిటీ కో-ఆర్డినేటర్లుగా బాధ్యతలు చేపట్టి స్థానిక ఎన్నారైలను చైతన్యపరుస్తారు.

అమెరికా ఈశాన్య ప్రాంతమైన నార్త్ ఈస్టో తెలుగు జనాభా ఎక్కువగా ఉన్న ఒహియో, కనెక్టికట్, మసాచుసెట్స్, న్యూజెర్సీ, న్యూయార్క్, పెన్సిల్వేనియా, వర్జీనియా, మేరీలాండ్ వంటి రాష్ట్రాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇక్కడ సూర్య తెలప్రోలు, మేక సతీష్ చౌదరి, సుధాకర్ తురగా, వెంకట్ సుద (చంటి), వాసిరెడ్డి రామా, యష్ బొద్దులూరి, భాను మగులూరి రీజినల్ కో-ఆర్డినేటర్లుగా వ్యవహరిస్తారు.

నార్త్ ఈస్ట్ పరిధిలోని వివిధ రాష్ట్రాల సమన్వయకర్తలుగా వంశీ వెనిగళ్ల, ప్రదీప్ గడ్డం, నాయుడు పరిటాల, దమ శ్రీనివాస్, శివ నెల్లూరు, అంకినీడు రవి, రామ్ వికుంఠం నియమితుల య్యారు. ఎడిసన్, కొలంబస్, ఫిలడెల్ఫియా, వాషింగ్టన్ డీసీ, బోస్టన్, రిచ్మండ్ వంటి నగరాల్లో రామకృష్ణ బోను, విష్ణు మేక, రేవంత్ బోయపాటి, హరి వుందవల్లి, మోహన్ మల్లా, గోపి గుర్రాం బాధ్యతలు చూసుకుంటారు.

నార్త్ వెస్ట్, పసిఫిక్ రీజియన్‌కు చెందిన కొలరాడో, ఐడహో, నెవాడా, ఉటా, ఒరెగాన్, వాషింగ్టన్ రాష్ట్రాల్లో సతీష్ చింతా, రావు ద్రోణవల్లి, సుమన్ గొట్టిపాటి, మనోజ్ లింగ రీజినల్ లీడర్లుగా సేవలందిస్తారు. సీటెల్, పోర్ట్‌ల్యాండ్, బెల్లేవు వంటి ఐటీ హబ్‌లలో తెలుగు ఇంజనీర్లకు, ఉద్యోగులకు అవసరమైన మద్దతు అందించడానికి రవీంద్రనాథ్ గుర్రం, హిమచంద్ర బొల్లినేని, సురేష్ గంగుల, లక్ష్మి జలది సిటీ కో-ఆర్డినేటర్లుగా బాధ్యతలు స్వీకరించారు.

అమెరికా దక్షిణ ప్రాంతమైన లూసియానా, ఫ్లోరిడా, జార్జియా, నార్త్ అండ్ సౌత్ కరోలినా, అలబామా, టెన్నెసీ రాష్ట్రాల కోసం సురేష్ కారోతు, బాలాజీ తాతినేని, మాధురి యెలూరి, మల్లిక్ మేదరమెట్ల, మల్లినేని ఠాగూర్, శ్రీనివాస్ అరెమండ రీజినల్ కో-ఆర్డినేటర్లుగా నియమితులయ్యారు. అట్లాంటా, టాంపా, ఒర్లాండో, షార్లెట్, రాలీ వంటి నగరాల్లో సుమంత్ రామినేని, వేణు నిమ్మగడ్డ, శరత్ పుట్టి, సుభాష్ సుంకర, సతీష్ నాగభైరవ స్థానిక తెలుగు సమాజాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు బాధ్యతలు వహించనున్నారు.

కెనడాలో శ్రీకాంత్ వున్నవ, అన్నపూర్ణ నిమ్మగడ్డ రీజినల్ కో-ఆర్డినేటర్లుగా వ్యవహరిస్తుండగా... వ్యాంకోవర్, నోవా స్కోటియా, మాంట్రియల్, అంటారియో రాష్ట్రాలకు కృష్ణ జవ్వాజి, ఫణి ప్రకాష్, నాగరాజ నార, సురేష్ జాస్తి సమన్వయకర్తలుగా వ్యవహరిస్తున్నారు. మోహన్ బొండా, ప్రదీప్ ఈమని వంటి వారు నగరాల వారీగా కార్యకలాపాలను పర్యవేక్షిస్తూ కెనడాలోని తెలుగు విద్యార్థులకు, కొత్తగా వలస వచ్చిన వారికి అండగా నిలుస్తున్నారు.

యూరప్ ఖండంలో ముఖ్యంగా బ్రిటన్, ఐర్లాండ్, బెల్జియం, స్వీడన్ దేశాలతో కూడిన నార్తర్న్ యూరప్ రీజియన్‌కు వున్నం ప్రవీణ్‌కుమార్, సురేష్ వరికూటి, భానుప్రకాష్ వుల్లంకి, వేణుమాధవ్ పోపూరి, కృష్ణప్రసాద్ కట్రగడ్డ నేతృత్వం వహిస్తున్నారు. యూకేలో మాహి అల్లూరి, శ్రీధర్‌రావు నారా, అవినాష్ పుదోట, ఐర్లాండ్‌లో యశ్వంత్ తుబాటి, స్వీడన్‌లో ప్రభాకర్‌రావు తల్లూరి.

సెంట్రల్, సదరన్ యూరప్‌లోని జర్మనీ, ఫ్రాన్స్, ఆస్ట్రియా, స్విట్జర్లాండ్, స్పెయిన్, ఇటలీ, నెదర్లాండ్స్ దేశాల బాధ్యతలను మద్దిపాట్ల తిట్టు (ఇంద్రసేన నాయుడు), కుడితిపూడి శ్రీకాంత్, నరేష్ కోనేరు రీజినల్ కో-ఆర్డినేటర్లుగా పర్యవేక్షిస్తున్నారు. జర్మనీ-శివశ్యామ్ బుద్దన, అనిల్‌కుమార్ మద్దిపాట్ల, ఫ్రాన్స్-దేవి రాజశేఖర్ ఉండవల్లి, స్విట్జర్లాండ్-బాలచంద్ర ముప్పాల.

గల్ఫ్ రీజియన్ పరిధిలో అత్యధికంగా తెలుగువారు నివసించే యూఏఈ దేశానికి పెద్ద ఎత్తున కంట్రీ కో-ఆర్డినేటర్లను నియమించారు. వోబిలిశెట్టి అనురాధ, వెంకట నరసింహాచారి, సూర్యదేవర సాహుల్ ఫణి, సింగయ్య రామినేని, హరీష్ ముక్కార వంటి సమర్థులైన బృందం ఇక్కడ బాధ్యతలు స్వీకరించింది. సౌదీ అరేబియా కంట్రీ కో-ఆర్డినేటర్లుగా వడ్లమూడి సారథి నాయుడు, కంబం మహేశ్వర రెడ్డి వ్యవహరించనుండగా, కువైట్ బాధ్యతలను కురాటి రాము, కుర్రా వెంకటరమణ యాదవ్ బృందం పర్యవేక్షించనుంది. బహ్రెయిన్‌లో భాస్కర్‌రావు, శ్రీనివాసరావు బండారు, ఖతార్‌లో అనిల్‌కుమార్ మాలసాని, ఒమన్‌లో సూర్యప్రకాష్ వంటి నాయకులు తెలుగువారిని ఏకతాటిపైకి తెచ్చేందుకు రంగంలోకి దిగారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇతర దేశాల సమన్వయానికి సుబ్బారావు లగడపాటి, గద్దె సతీష్, మాదాల హనుమంతరావు, నవీన్‌కుమార్ నెలవల్లి, కన్నెగంటి రేణుకుమార్, మాదూరి సర్వేశ్వరరావు వంటి సీనియర్లను రీజినల్ కో-ఆర్డినేటర్లుగా నియమించారు. ఆస్ట్రేలియా దేశానికి సంబంధించి అత్యంత ప్రతిష్టాత్మకమైన కంట్రీ కో-ఆర్డినేటర్ల బృందాన్ని ఏర్పాటు చేశారు. శ్రీసాయితేజ్ ఉప్పాల, మరియా ప్రకాష్ మల్లవరపు, నారాయణ రెడ్డి పెద్దిరెడ్డి, వెంకటరామ కిషోర్ బలుసు, భరత్‌చంద్ర రావుల పల్లితో కూడిన పెద్ద బృందం ఆస్ట్రేలియా అంతటా ఎన్ఆర్‌టీ కార్యకలాపాలను విస్తరించనుంది.

ఆసియా పసిఫిక్ రీజియన్లో కీలకమైన సింగపూర్, ఫిలిప్పీన్స్, న్యూజిలాండ్ దేశాల్లో ప్రత్యేక పటిష్ట కమిటీలను వేశారు. సింగపూర్ కంట్రీ కో-ఆర్డినేటర్లుగా చేబ్రోలు సురేంద్ర, మహమ్మద్ మెహతాబ్ ఆలం, మోకా సతీష్, తోట సహదేవుడు, నాగవాణి నిమ్మకాయల బాధ్యతలు చేపట్టారు.

ఆఫ్రికా ఖండంలోని ఇరాక్, నైజీరియా, సౌతాఫ్రికా, జాంబియా, కెన్యా, టాంజానియా, మొజాంబిక్, అంగోలా, ఉగాండా దేశాలకు సైతం ఎన్ఆర్‌టీ ప్రతినిధులను నియమించడం విశేషం. కందుకూరి వెంకట అవినాష్, బాచు రాజశేఖర్, ఇక్బాల్ షేక్, సతీష్‌కుమార్ సీలం, గణేష్ వంగరి వంటి వారు ఆయా దేశాల్లో తెలుగు అసోసియేషన్లతో కలిసి పనిచేయనున్నారు.



విజయవంతంగా 'సిలికానాంధ్ర మన బడి'

# ఉపాధ్యాయ సదస్సులు

**అట్లాంటా:** ఉత్తర అమెరికాలో తెలుగు భాషా బోధనకు విశేష కృషి చేస్తున్న 'సిలికానాంధ్ర మన బడి' ఆధ్వర్యంలో జూన్‌లో నిర్వహించిన వార్షిక ఉపాధ్యాయ సదస్సులు విజయవంతమయ్యాయి. అమెరికాలోని అరిజోనా, అట్లాంటా, కాలిఫోర్నియా, ఫ్లోరిడా, ఇల్లినోయ్ తదితర రాష్ట్రాలతో పాటు కెనడాలోని వివిధ ప్రాంతాల్లో మొత్తం 25కు పైగా సదస్సులు నిర్వహించినట్టు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సదస్సుల్లో 1,550 మందికి పైగా ఉపాధ్యాయులు, సమన్వయకర్తలు, పూర్వ విద్యార్థి నాయకులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. కాగా ఈ సదస్సుల్లో తెలుగు విద్యాభివృద్ధి, నూతన బోధనా విధానాలు తదితర కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా ఈ ఏడాది సదస్సుల్లో 'మన తరం' పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని ప్రతినిధులు పేర్కొన్నారు. సిలికానాంధ్ర మనబడి నేతలు చామర్తి రాజు, కూచిభొట్ల శాంతి, రాయవరం భాస్కర్, గంటి శ్రీదేవి, జోస్యుల ప్రసాద్, గౌతమ్ కస్తూరి, వేదుల స్నేహ, తోటపల్లి డాన్జి పాల్గొని సదస్సులను విజయవంతం చేశారు.

# మాతృభూమిపై మమకారంతో...

## పదేళ్ల జర్మనీ జీవితాన్ని వదిలి భారత్‌కు.. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న హరిత్ భాసిన్ పోస్ట్

**న్యూఢిల్లీ:** విదేశాల్లో స్థిరపడాలని, అక్కడ మంచి ఉద్యోగం సంపాదించి పిల్లల భవిష్యత్తును చక్కదిద్దాలని చాలా మంది కలలు కంటారు. అయితే అన్నీ ఉన్నప్పటికీ ఒక భారతీయ కుటుంబం మాత్రం మాతృభూమిపై ప్రేమతో, కుటుంబ బంధాల కోసం పదేళ్ల విదేశీ జీవితాన్ని వదిలి భారతదేశానికి తిరిగి వచ్చేసింది.

లీడర్‌షిప్ కోచ్‌గా పనిచేస్తున్న హరిత్ భాసిన్ అనే వ్యక్తి ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఈ భావోద్వేగ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది.




**జర్మనీ చెడ్డది కాదు.. కానీ స్వదేశం పిలుస్తోంది!**

హరిత్ భాసిన్ తన పోస్ట్‌లో జర్మనీ దేశంపై తనకు ఎలాంటి అసంతృప్తి లేదని స్పష్టం చేశారు. "జర్మనీ నాకు ఎంతో ఇచ్చింది. వృత్తిపరంగా ఎదగడానికి తోడ్పడింది. నా ఇద్దరు పిల్లలు అక్కడే జన్మించారు, ఎన్నో మధురమైన జ్ఞాపకాలు ఉన్నాయి. జర్మనీ నా హృదయంలో ఎప్పటికీ ప్రత్యేక స్థానంలో ఉంటుంది" అని పేర్కొన్నారు. అయితే తన ఈ నిర్ణయం వెనుక బలమైన కారణాలు ఉన్నాయని ఆయన వివరించారు.

స్వదేశంలో ఉన్న తమ కుటుంబ సభ్యులకు, బంధువులకు దగ్గరగా ఉండాలనేది వారి ముఖ్య ఉద్దేశం. తమ పిల్లలు జర్మనీకి చెందిన క్రమశిక్షణ, గ్లోబల్ ఎక్స్‌పోజర్‌తో పాటు భారతదేశానికి చెందిన సంస్కృతి, సంప్రదాయాలు, ఆప్యాయతలను కూడా అనుభవించాలని వారు కోరుకున్నారు. ఇది ఏదో భయంతోనో లేక ఒత్తిడితోనో తీసుకున్న తాత్కాలిక నిర్ణయం కాదు.. పూర్తిగా ఆలోచించి తమ మూలాలను వెతుక్కుంటూ తీసుకున్న స్పష్టమైన నిర్ణయమని ఆయన చెప్పారు.

హరిత్ భాసిన్ మాటల్లో... "జర్మనీ అనేది నేను ముగించేసిన అధ్యాయం కాదు.. ఎప్పటికీ కృతజ్ఞతతో నా గుండెల్లో దాచుకునే మధుర జ్ఞాపకం. భారత్ అంటే నేను కేవలం తిరిగి వచ్చిన ప్రదేశం మాత్రమే కాదు.. అది నా ఇల్లు. రెండు దేశాలు.. రెండు ఇళ్లు.. కానీ ఒకే హృదయం!"

**నెటిజన్ల స్పందన...**

ఈ పోస్ట్‌పై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఎంతోమంది నెటిజన్లు ఈ నిర్ణయాన్ని అభినందిస్తున్నారు. మరికొందరు విదేశాల్లో ఉంటున్న భారతీయులు కూడా తాము కూడా ఇలాగే ఐదారేళ్ల తర్వాత ఇండియా వచ్చేయాలని ఆలోచిస్తున్నట్టు కామెంట్లు పెడుతున్నారు. స్వీడన్‌లో ఆరేళ్లు ఏళ్లు గడిపి ఇటీవలే ఇండియాకు తిరిగి వచ్చేసిన మరో నెటిజన్.. తాము కూడా ఈ నిర్ణయంతో చాలా సంతోషంగా ఉన్నామని తన అనుభవాన్ని పంచుకున్నారు.



## అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం

హిమాలయాల్లో వెలిసిన పవిత్ర అమర్‌నాథ్ హిమలింగ దర్శన యాత్ర ప్రారంభమైంది. క్షేత్ర దర్శనానికి బాల్‌తాల్ రూట్ లో వెళ్తున్న భక్తుల తొలి బృందానికి జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై ఉన్న చందర్‌కోట్ వద్ద ఘన స్వాగతం లభించింది. రాంబన్ జిల్లా యంత్రాంగం, సివిల్ సొసైటీ సభ్యులు, వివిధ సంస్థలు భక్తులకు ఆత్మీయ ఆతిథ్యంతో స్వాగతం పలికాయి. అంతకుముందు, జమ్మూలోని భగవతీ నగర్ బేస్ క్యాంప్ నుంచి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ వార్షిక యాత్ర కాన్వాయ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. భక్తులను స్వాగతించిన వారిలో డీఐజీ సర్జూన్ శుక్లా, రాంబన్ డిప్యూటీ కమిషనర్ మహమ్మద్ అలియాస్ ఖాన్, ఎస్ఎస్పీ అరుణ్ గుప్తా, ట్రాఫిక్ ఎస్ఎస్పీ రాజా ఆదిల్ హమీద్ సహా పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. తర్వాత, భక్తులు బస చేసే మొదటి ప్రధాన కేంద్రం చందర్‌కోట్.

### పటిష్టమైన భద్రత - విస్తృత ఏర్పాట్లు

ఈ పవిత్ర యాత్ర సాఫీగా, సురక్షితంగా సాగేందుకు జిల్లా యంత్రాంగం అన్ని రకాల చర్యలు చేపట్టింది. చందర్‌కోట్ లంగర్ సైట్ వద్ద భక్తులకు అవసరమైన వసతులు, భోజన సదుపాయాలను సిద్ధం చేశారు. పోలీస్, ఆర్మీ, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్, ట్రాఫిక్ పోలీస్, ఆరోగ్య శాఖ, ఎస్‌డీఆర్ఎఫ్, ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సర్వీసెస్ వంటి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి.

### 57 రోజుల పాటు సుదీర్ఘ ప్రయాణం

దక్షిణ కశ్మీర్‌లోని హిమాలయాల్లో, దాదాపు 3,880 మీటర్ల ఎత్తులో సహజసిద్ధంగా ఏర్పడే మంచు శివలింగాన్ని దర్శించుకోవడానికి దేశం నలుమూలల నుంచి భక్తులు తరలివస్తారు. దేశంలోనే అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రాలలో ఇది ఒకటి. ఈ ఏడాది 57 రోజుల పాటు ఈ వార్షిక యాత్ర సాగనుంది.

ఇక, పహల్గామ్ రూట్ ద్వారా అమర్ నాథ్ యాత్ర శుక్రవారం నుంచి ప్రారంభమవుతుంది. గురువారం ఉదయం జమ్మూ బేస్ క్యాంప్ నుంచి బయల్దేరిన మొత్తం 4,822 మంది భక్తులలో 2,510మంది భక్తులు పహల్గామ్ రూట్‌మార్గాన్ని ఎంచుకున్నారు. మిగిలిన 2,312 మంది బాల్‌తాల్ రూట్ వైపు వెళ్లారు. ఈ సుదీర్ఘ అమర్‌నాథ్ యాత్ర ఆగస్టు 28వ తేదీన, రక్షాబంధన్ (రాఖీ పౌర్ణమి) పర్వదినంతో ముగుస్తుంది. అధికార యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా చేసిన ఏర్పాట్లు భక్తులలో భరోసాను నింపడమే కాకుండా, కశ్మీర్ లోని సాంప్రదాయక ఆతిథ్యానికి అద్దం పట్టాయి.

## ఢిల్లీ, ముంబయిల్లో భారీ వర్షాలు



దేశ రాజధాని ఢిల్లీతోపాటు.. ఆర్థిక రాజధాని ముంబయిలో భారీవర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా ముంబయిలో గత 24గంటల్లో దాదాపు 200 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.దాదర్,పార్లే, హింద్మాతా, చార్కోప్, వర్లీ, గోరేగావ్, అంధేరీల్లోని పల్లపు ప్రదేశాల్లో భారీగా వర్షపు నీరు నిలిచింది. లోకల్ రైళ్లపై వరద నీటి ప్రభావం పడింది. చాలా చోట్ల పట్టాలు నీటమునిగాయి. పలు రైళ్లు షెడ్యూల్ కంటే ఆలస్యంగా నడుస్తున్నాయి. రోడ్లన్నీ వర్షపు నీటితో మునిగిపోగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముంబయి, శివారు ప్రాంతాల్లో శుక్రవారం భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వేయవచ్చని పేర్కొంది. నైరుతి రుతుపవనాలు నేడు ఢిల్లీకి చేరుకొన్నట్లు వాతావరణశాఖ ప్రకటించింది. సాధారణంగా రావాల్సిన దానికంటే దాదాపు ఐదు రోజులు ఆలస్యమైంది. రుతుపవనాల ప్రభావంతో ఢిల్లీలోని చాలాచోట్ల వర్షాలు కురిశాయి.నేడు భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

# నా చిట్టి చెల్లికి ఆతిథ్యం సంతోషకరం

- జపాన్ ప్రధాని తకాయిచికి మోదీ సాదర స్వాగతం
- కీలక అంశాలపై ఇద్దరు నేతల చర్చలు



భారత పర్యటనకు వచ్చిన జపాన్ ప్రధాని సనాయె తకాయిచిని ప్రధాని నరేంద్ర మోదీ సాదరంగా ఆహ్వానించారు. గురువారం ఇరువురు నేతలూ సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను తన అందమైన తన చిట్టి చెల్లెలుగా మోదీ అభివర్ణించారు. భారతదేశ వృద్ధి ప్రయాణంలో జపాన్ పాత్ర కీలకమని కొనియాడారు. ఆత్మీయంగా మోదీ పిలిచిన పిలుపుపై తకాయిచి సంతోషం వ్యక్తంచేశారు. రెండు దేశాలు అభివృద్ధి వైపు జరుపుతున్న ప్రయాణంతో తామిద్దరం ఒకే మార్గంలో ఉన్నామని పేర్కొన్నారు. ఈ విషయం తమ సంభాషణల్లో స్పష్టమైందన్నారు. ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో భారత్-జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశం జరిగింది. వ్యాపారం, వాణిజ్యం, రక్షణ, పెట్టుబడులు తదితర కీలక రంగాల్లో పరస్పర సహకారంపై వీరివురూ చర్చించారు. అలాగే 16వ ఇండియా-జపాన్ వార్షిక సదస్సులో పాల్గొన్నారు. రూ. 6 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు లక్ష్యంగా ఫార్మా, డిఫెన్స్, ఏఐ టెక్నాలజీ రంగాల్లో ఒప్పందాలు జరిగాయి. అనంతరం ఇద్దరు నేతలు మీడియాతో మాట్లాడారు. పరస్పర విశ్వాసం, వ్యూహాత్మక రంగాలలో ద్వైపాక్షిక సహకారంతో రెండు దేశాలు ఒక కొత్త దశలోకి ప్రవేశిస్తున్నాయని మోదీ ఈ సందర్భంగా అన్నారు. ప్రస్తుత ప్రపంచంలో నెలకొన్న అస్థిరత పరిస్థితుల్లో దేశాల మధ్య పరస్పర విశ్వాసమే వ్యూహాత్మక ఆస్తి అని ప్రధాని పునరుద్ఘాటించారు. దానికి అనుగుణంగానే భారత్-జపాన్ భాగస్వామ్యం ఉండటం గర్వకారణమని మోదీ కొనియాడారు.

జపాన్ ప్రధాని మూడు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం భారత్‌కు చేరుకున్నారు. భారత్ లో ఇదే ఆమె మొట్టమొదటి అధికారిక పర్యటన. ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు పర్యటనకు వచ్చారు. భారత్లో అడుగుపెట్టిన ఫొటోను తకాయిచీ 'ఎక్స్' లో షేర్ చేశారు. దీనిపై ప్రధాని మోదీ స్పందించారు. భారతదేశంలో తొలి పర్యటన సందర్భంగా తకాయిచీకి ఆతిథ్యం ఇవ్వడం తమకు ఎంతో సంతోషాన్నిస్తోందని పేర్కొన్నారు. భారత్-జపాన్ ప్రత్యేక వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేలా గురువారం జరగబోయే సమగ్ర చర్చల కోసం తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని వెల్లడించారు. మన ఉమ్మడి కృషి ద్వారా ఇండో- పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, సమృద్ధిని పెంపొందించడాన్ని కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.

### మెడికల్, ఇంజనీరింగ్ ప్రవేశాల్లో..

# బోర్డు పరీక్షల మార్కులకు వెయిటేజ్?

**- పరిశీలిస్తున్న కేంద్ర ప్రభుత్వం**



ప్రస్తుతం దేశంలో నిర్వహిస్తున్న పోటీ పరీక్షల తీరుతెన్నులపై విమర్శలు పెరుగుతున్నాయి. పేపర్ లీకేజీ ఉదంతాలు, విపరీత పోటీతో విద్యార్థులపై ఒత్తిడి, కోచింగ్ సెంటర్ల నిర్వాకాల నేపథ్యంలో పోటీ పరీక్షల వ్యవస్థలో సంస్కరణలు జరగాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మెడికల్, ఇంజనీరింగ్ అడ్మిషన్లకు పోటీ పరీక్షల ర్యాంకుతో పాటు బోర్డు ఎగ్జామ్ మార్కులను కూడా పరిగణనలోకి తీసుకోవాలన్న అంశాన్ని ప్రభుత్వ వర్గాలు పరిశీలిస్తున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అడ్మిషన్ల సమయంలో బోర్డు పరీక్షల మార్కులకు ఏకంగా 50 శాతం వెయిటేజీ ఇవ్వాలనే అంశం పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది.

బోర్డు ఎగ్జామ్ మార్కులకు 50 శాతం వెయిటేజీతో పాటు, పాఠశాల సిలబస్‌కు తగ్గట్లుగా పోటీ పరీక్షల సిలబస్ కూర్పు వంటివి పరిశీలనలో ఉన్నాయి.. కోచింగ్ సెంటర్లపై విద్యార్థులు ఆధారపడాల్సిన పరిస్థితిని తొలగించేలా ఈ ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి.. చివరకు ఆన్‌డిమాండ్ కంప్యూటర్ బేస్ట్ టెస్టుల దిశగా చర్చలు జరుగుతున్నాయని సంబంధిత వర్గాలు తెలిపినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

ప్రవేశ పరీక్షల్లో పారదర్శక విధానాల అమలు కోసం గతేడాది కేంద్ర విద్యాశాఖ 9 మంది సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఈ కమిటీ 'మార్కుల వెయిటేజీ అంశంపై కసరత్తులు చేస్తోంది. మరికొన్ని వారాల్లో ఈ కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది. అనంతరం విద్యావ్యవస్థలో ప్రవేశాలకు సంబంధించి కేంద్రం కీలక సంస్కరణలు తీసుకొచ్చే అవకాశం ఉంది.

ప్రస్తుతం నీట్, జేఈఈ, తదితర పోటీ పరీక్షల్లో విద్యార్థుల మార్కుల ఆధారంగా మెడికల్, ఇంజినీరింగ్ కోర్సుల్లో సీట్ల కేటాయింపు జరుగుతోంది. బోర్డు పరీక్షల్లో నిర్ణీత క్వాలిఫయింగ్ మార్కులు సాధించిన వారు అడ్మిషన్లకు అర్హులు. అయితే, ఇటీవలి కాలంలో ఈ ప్రవేశ పరీక్షల్లో మూల్యాంకన లోపాలు బయటపడటం, పేపర్ లీకేజీ వంటి ఘటనలు చోటుచేసుకోవడం తీవ్ర కలకలం సృష్టించింది. మరోవైపు, ఈ ప్రవేశ పరీక్షల్లో ర్యాంకుల కోసం విద్యార్థులు కోచింగ్ సెంటర్లపై తీవ్రంగా -ఆధారపడటం, మెరుగైన ర్యాంకులు సాధించలేక బలవన్మరణాలకు పాల్పడటం వంటి ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలోనే కేంద్రం తాజా మార్పులు తీసుకొచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.

# కేతన్‌ను ఎవరు తోసేశారో స్పష్టమైన ఆధారాల్లేవు

- సియాకు పాలిగ్రాఫ్ పరీక్ష నిర్వహిస్తాం.. అనుమతివ్వండి
- కోర్టుకు నివేదించిన పోలీసులు



పుణెలో వ్యాపారవేత్త కేతన్ అగర్వాల్‌ను లోహగఢ్ కోటపై నుంచి ఎవరు నెట్టేశారో అనే దానిపై స్పష్టమైన ఆధారాల్లేవని కోర్టుకు పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో కీలక నిందితురాలైన సియా గోయెల్ కు లై-డిటెక్టర్ (పాలిగ్రాఫ్) పరీక్ష నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరారు. ఇప్పటికే సియా, ఆమె ప్రియుడు చేతన్ వాంగ్మూలాలను నమోదు చేసుకొన్నట్లు పోలీసులు వెల్లడించారు. దర్యాప్తు ముందుకు వెళ్లాలంటే పాలిగ్రాఫ్ పరీక్ష అవసరమని వెల్లడించారు. దర్యాప్తునకు తాజా ఆధారాలను అందించేందుకు ఈ పరీక్షలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఏదైనా కేసులో ప్రాథమిక ఆధారాలు బలహీనంగా ఉన్న సమయంలో దర్యాప్తు బృందాలు పాలిగ్రాఫ్ పరీక్షలకు అనుమతి కోరతాయి. వాస్తవానికి వీటి ఫలితాలు కోర్టుల్లో చెల్లవు. కేవలం దర్యాప్తు బృందాలకు సహకరించేందుకే కోర్టులు వీటికి అనుమతి ఇస్తాయి. ఈ కేసులో ఇప్పటికే సియా, చేతన్ లను లోహగఢ్ కోట వద్దకు తీసుకెళ్లి సీన్ రీక్రియేషన్ చేశారు. తాజాగా సహనిందితుడు చేతన్ నడకను విశ్లేషించేందుకు గెయిట్ అనాలసిస్ కూడా చేస్తున్నారు.

కేతనను పెళ్లి చేసుకోవడం ఇష్టం లేకనే.. చేతన్‌తో కలిసి ఈ నేరానికి పాల్పడ్డానని సియా అంగీకరించినట్లు వార్తలు వచ్చాయి. ఆమె ఫోన్ ఎప్పుడూ బిజీ వచ్చేదని, చేతన్ పేరును తరచూ ప్రస్తావించేదని కేతన్ కుటుంబ సభ్యులు ఆరోపించిన సంగతి తెలిసిందే. వారి బంధానికి అడ్డుగా ఉన్నాడనే కారణంతోనే మా కుమారుడిని హత్య చేశారని ఈ నెల 23న కేతన్ తండ్రి ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు సియా, చేతన్‌లపై కేసు నమోదు చేశారు. గతంలో నిందితులిద్దరూ కలిసి క్రికెట్ మ్యాచ్‌కు హాజరైన దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. సియా సోదరుడి ద్వారానే ఆ ఇద్దరికీ పరిచయం ఏర్పడినట్లు అధికారులు గుర్తించారు.

కేతన్ అగర్వాల్ హత్యకు ముందు.. కోటపై నుంచి తోసేయడానికి నిందితులు రిహార్సల్ చేసినట్లు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. దీంతో సియాను రిహార్సల్ చేసిన ప్రదేశాన్ని గుర్తించేందుకు పోలీసులు తీసుకెళ్లారు.

# ఏ రూపంలో ఉన్నా.. ఉగ్రవాదాన్ని మట్టుపెట్టాల్సిందే

## - ఐరాసలో భారత శాశ్వత రాయబారి



ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిపే పోరాటంలో ఎలాంటి రాజీ లేదని ఐక్యరాజ్య సమితి (ఐరాస) వేదికగా భారత్ పునరుద్ఘాటించింది. ఉగ్రవాదాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేసింది. ప్రపంచ ఉగ్రవాద నిరోధక వ్యూహంపై ఐక్యరాజ్యసమితి తాజాగా జరిపిన సమీక్షలో భాగంగా భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ మాట్లాడారు. "ఉగ్రవాది ఉగ్రవాదే! ఉగ్రవాదాన్ని సమర్థించడానికి ఎలాంటి కారణాలు వెతకకుండా.. ఈ హంతక భావజాలాన్ని సమూలంగా నిర్మూలించడానికి మనమంతా కలిసికట్టుగా పనిచేయాలని మనదేశం తరపున హరీశ్ పిలుపునిచ్చారు.

సీమాంతర ఉగ్రవాదం వల్ల భారత్ భారీగా నష్టపోతోందని, ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయని ఆయన పేర్కొన్నారు. 'సొంత ప్రజలకు కలిగిన ఈ వేదన భారతదేశ వైఖరిలో మార్పు తీసుకువచ్చింది. రాజకీయ కారణాలు, వ్యూహాత్మక లెక్కలతో సంబంధం లేకుండా ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లో నిస్సందేహంగా ఖండించాలి. అంతర్జాతీయ సమాజం అంగీకరించిన ఫ్రేమ్ వర్క్ లేకపోవడం వల్ల.. టెర్రరిజానికి వ్యతిరేకంగా కలిసికట్టుగా చర్యలు తీసుకోవడం వీలుకావడం లేదు. నియమనిబంధనల్లో ఈ లోపాలను సరిచేసేలా, ఉగ్రమూకలకు నిధులు, ఆయుధాలు అందకుండా నిరోధించేలా చట్టాలు ఆవశ్యకమని పర్వతనేని హరీశ్ పేర్కొన్నారు.

ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరిని విడనాడి.. ఒక్కతాటిపైకి రావడానికి అవసరమైన రాజకీయ సంకల్పాన్ని ప్రదర్శించాలని సభ్యదేశాలను కోరారు. డ్రోన్లు, ఏఐ, డీప్ ఫేక్, వర్చువల్ కరెన్సీలు, డార్క్ వెబ్ వంటి సాంకేతికతలను ఉగ్రవాద సంస్థలు విస్తృతంగా ఉపయోగించుకుంటున్నాయని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఉగ్రదాడులతో నేరుగా ప్రభావితమయ్యే బాధితులకు పునరావాసం కల్పించే ప్రయత్నాలపైనా అంతర్జాతీయ సమాజం దృష్టిసారించాలని కోరారు.

# అమెరికాలో అమానుషం

## - పాడుబడిన ఇంట్లో ఏళ్ల తరబడి 16 మంది చిన్నారుల నిర్బంధం



అగ్రరాజ్యం అమెరికాలోని ఒహాయో రాష్ట్రంలో వెలుగులోకి వచ్చిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. 16 మంది చిన్నారులను ఏళ్ల తరబడి ఓ పాడుబడిన ఇంట్లో బంధించి ఉంచిన విషయం తాజాగా బయటపడింది. మరో కేసు దర్యాప్తు నిమిత్తం పోలీసులు ఆ ఇంటికి వెళ్లగా అక్కడ కనిపించిన దృశ్యాలు వారిని దిగ్భ్రాంతికి గురి చేశాయి. అత్యంత దయనీయ పరిస్థితుల్లో ఉన్న చిన్నారులను వెంటనే రక్షించిన పోలీసులు, వారిని బంధించిన నలుగురు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.

ఒహాయో రాష్ట్రంలోని హామ్డెన్‌లో రైల్వే ట్రాక్ పక్కన దట్టమైన చెట్లు, పొదల మధ్య ఉన్న ఓ ఇంటికి పోలీసులు సెర్చ్ వారెంట్‌తో వెళ్లారు. అక్కడ 16 మంది చిన్నారులను వారి తల్లిదండ్రులు, తాతా అమ్మమ్మలు బంధించి ఉంచినట్లు గుర్తించారు. గత నాలుగేళ్లుగా వారు అమానవీయ పరిస్థితుల్లో జీవిస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. బాధిత చిన్నారులను 12 అడుగుల పొడవు, 12 అడుగుల వెడల్పు గల ఒకే గదిలో ఉంచినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. చిన్నారుల వయస్సు 18 నెలల నుంచి 18 సంవత్సరాల మధ్య ఉండగా, వారిలో బాలురు, బాలికలు ఉన్నారు. అంతేకాక, ఆ ఇంట్లో ఇంతమంది చిన్నారులు ఉన్న విషయం చుట్టుపక్కల వారికి కూడా తెలియకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

చిన్నారులకు బయటి ప్రపంచంతో దాదాపు ఎలాంటి సంబంధం లేకుండా ఉంచినట్లు అధికారులు గుర్తించారు. వారిలో ఎవరినీ ఇప్పటివరకు తల్లిదండ్రులు పాఠశాలకు పంపలేదు. చాలా కాలం పాటు బంధించబడటంతో వారు సాధారణంగా మాట్లాడటానికే ఇబ్బంది పడుతున్నట్లు ఒహాయో అటార్నీ జనరల్ తెలిపారు. దాదాపు అందరూ అడవి మనుషుల్లా కనిపించారని ఆయన పేర్కొన్నారు. ఈ 16 మంది చిన్నారులూ ఒకే కుటుంబానికి చెందినవారని అధికారులు వెల్లడించారు. రక్షించిన వెంటనే ఏడుగురు చిన్నారులను చికిత్స కోసం కొలంబస్‌లోని ఆస్పత్రికి తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో హెలికాప్టర్‌లో అత్యవసర చికిత్స కోసం తరలించాల్సి వచ్చింది.

ఈ ఘటనలో పిల్లల తల్లిదండ్రులు, తాతా అమ్మమ్మలైన గ్యారీ సైడర్స్ జూనియర్, గ్యారీ సైడర్స్ సీనియర్, క్రిస్టినా సైడర్స్, ఎలిజబెత్ సైడర్స్‌లపై సెకండ్-డిగ్రీ ఫెలనీ 'చైల్డ్ ఎండేంజర్‌మెంట్' అభియోగాలు నమోదు చేశారు. అనంతరం వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. మరోవైపు ప్రతి నిందితుడికి 3 లక్షల డాలర్ల పూచీకత్తుతో బెయిల్ మంజూరు చేయాలని కోర్టు నిర్ణయించింది.

# 443 మీటర్ల ఎత్తయిన టవర్‌పై ప్రపోజల్

## - ప్రేమజంట ప్రమాదకర విన్యాసం

అమెరికాలో ఒక జంట తమ ప్రేమకు గుర్తుగా ప్రమాదకర విన్యాసం చేసింది. ఈ జంట ఎంగేజ్ మెంట్ చేసుకునేందుకు న్యూయార్క్ నగరంలోని ఎంపైర్ స్టేట్ బిల్డింగ్ టవర్‌పై భాగానికి ఎక్కింది. ప్రస్తుతం ఆ వీడియో ఇంటర్ నెట్‌లో వైరల్ అవడంతో వారిద్దరు కటకటాలపాలయ్యారు. వివరాల్లోకి వెళితే..రష్యన్ జంట ఇవాన్,ఏంజెలా నికోలవ్ తమ ప్రేమను మరోమెట్టుకు ఎక్కించేందుకు ఎంపైర్ స్టేట్ భవనం టవర్‌ఎక్కారు. 443 మీటర్ల ఎత్తులో ఏంజెలాకు ఇవాన్ ప్రపోజ్ చేశాడు. 10 నిమిషాల పాటు అక్కడే ఉన్నారు. నల్లని దుస్తులు ధరించిన వారిద్దరూ.. అదే రంగులో ఒక బ్యానర్‌ను ప్రదర్శించారు. 'అధికార దాహాన్ని ప్రేమకున్న శక్తి అధిగమించినప్పుడు ప్రపంచంలో శాంతి విలసిల్లుతుంది' అని దానిపై రాశారు. ఆ వీడియో దృశ్యాలు అత్యంత ప్రమాదకరంగా కనిపించాయి. ఈ నిర్లక్ష్యానికి వారు మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. భవనంపై నుంచి కిందికి రాగానే పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. రష్యాకు చెందిన వీరు న్యూజెర్సీలో నివసిస్తున్నారు. 2024లో వచ్చిన 'స్కైవాకర్స్.. ఎ లవ్ స్టోరీ' స్ఫూర్తితో ఈ స్టంట్ చేసినట్లు తెలుస్తోంది.






# ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మరోసారి తీవ్రరూపం దాల్చుతోంది. చమురుశుద్ధి కార్మాగారాలు లక్ష్యంగా ఉక్రెయిన్ దాడులుచేయడంతో రష్యాలో ఇంధన కొరత నెలకొన్న సంగతి తెలిసిందే. ఇందుకు ప్రతిస్పందనగా బుధవారం అర్ధరాత్రి ఉక్రెయిన్‌పై రష్యాదళాలు విరుచుకుపడ్డాయి. కొన్నిగంటలపాటు క్షిపణులు, డ్రోన్ల వర్షం కురిపించాయి. రాజధాని నగరం కీవ్‌లో భారీ పేలుళ్లు వినిపించడంతో ప్రజలువణికిపోయారు. బాలిస్టిక్,క్రూజ్ క్షిపణులతో రష్యా జరిపిన ఈ దాడుల్లో పలు నివాస భవనాలు ధ్వంసమయ్యాయి.దీంతో నిప్రో నదికి ఇరు వైపులా ఉన్న ప్రాంతాల్లో తీవ్రనష్టంవాటిల్లింది.ఆ దాడుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమర్ జెలెన్స్కీ హెచ్చరించడంతో.. పలువురు మెట్రో స్టేషన్లలో ఆశ్రయం పొందారు. ఇది భయంకరమైన శత్రుదాడి అని ఉక్రెయిన్ ప్రభుత్వం అభివర్ణించింది. ఈదాడుల్లో ఇప్పటి వరకు 10మంది మరణించారని,11మంది గాయపడ్డారని వెల్లడించింది.

ఇదిలా ఉంటే.. కొన్నిరోజులుగా ఉక్రెయిన్ ప్రతి రోజూ వందల డ్రోన్లతో విరుచుకుపడటంతో రష్యా ఉక్కిరిబిక్కిరి అయింది. డ్రోన్లు, క్షిపణుల విడిభాగాలు తయారు చేసే కార్మాగారాలు సహ సైనిక, ఇంధన స్థావరాలపై దాడులు చేసింది. ఆ తర్వాత మాస్కోలో బ్లాక్ రెయిన్ కురిసినట్లు వార్తలు కూడా వచ్చాయి. ఈ దాడులతో ఇంధన కొరత ఏర్పడింది. ఈ విషయాన్ని రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా స్వయంగా అంగీకరించారు. ప్రస్తుతం బంకుల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. పెట్రోల్ ధరలు పెరిగాయి. ప్రభుత్వం ఇంధనాన్ని రేషన్ పద్ధతిలో అందిస్తోంది.ఈ కొరతను అధిగమించేందుకు భారత్ నుంచి శుద్ధి చేసిన పెట్రోల్‌ను రష్యా దిగుమతి చేసుకుంటోందని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

# సానుకూలంగా అమెరికా, ఇరాన్ చర్చలు



అమెరికా, ఇరాన్ మధ్య అణు కార్యక్రమానికి సంబంధించిన దౌత్య చర్చలు సానుకూలంగా సాగుతున్నాయనే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఖతార్ రాజధాని దోహాలో ఇరు దేశాల ప్రతినిధుల మధ్య జరిగిన పరోక్ష చర్చలు ఫలవంతంగా సాగినట్లు ఖతార్ వెల్లడించింది. ఇప్పటికే కుదిరిన అవగాహన ఒప్పందంలోని అంశాల అమలుపై పురోగతి కనిపించిందని, తదుపరి విడత చర్చలుకూడా కొనసాగనున్నాయని తెలిపింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (Donald Trump) కూడా ఈ చర్చలపై ఆశావహవ్యాఖ్యలు చేశారు. అమెరికా, ఇరాన్ ప్రస్తుతం చాలా మంచి అవగాహనతో ముందుకు వెళుతున్నాయని, అణు కార్యక్రమంపై ఒప్పందానికి చేరుకునే అవకాశాలు బలంగా ఉన్నాయని చెప్పారు.ఇరు దేశాల మధ్య విభేదాలు తగ్గుతున్నాయని,హోర్ముజ్ జలసంధిలో నౌకాయాన భద్రత, కాల్పుల విరమణ కొనసాగింపు వంటిఅంశాలపైనా చర్చలు సానుకూలంగా సాగాయని పేర్కొన్నారు. మరోకవైపు, తుది అణు ఒప్పందంపై ఇప్పటికీ స్పష్టమైన పురోగతి లేదని వార్తలు వస్తున్నాయి. తాజా దోహా సమావేశాల్లో ప్రధానంగా హోర్ముజ్ జలసంధిలో నౌకాయాన భద్రత, ఇరాన్ నిధుల విడుదల వంటి అంశాలే చర్చకు వచ్చాయని తెలుస్తోంది. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల అనంతరం తదుపరి విడత చర్చలు జరిగే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

# వైభవ్ అరంగేట్రంపై ఉత్కంఠ

**- ఇంగ్లాండ్‌తో సిరీస్‌లోనైనా అవకాశం ఇవ్వాలంటున్న మాజీలు**

పదిహేనేళ్ల సంచలన బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ అరంగేట్రంపై ఉత్కంఠ కొనసాగుతోంది. తొలుత ఐర్లాండ్ అనుకుంటే.. రెండు టీ20ల్లోనూ అవకాశం కల్పించలేదు. ఇక ఇంగ్లాండ్ తోనైనా అతడు బరిలోకి దాదుతాడనుకుంటే వర్షం కారణంగా మధ్యలోనే రద్దు అయిన తొలి మ్యాచ్‌కూ ఎంపిక చేయలేదు.. దీంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఐర్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో అతడిని బెంచ్‌కే పరిమితం చేసిన టీమ్ మేనేజ్‌మెంట్ తాజాగా ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టీ-20 మ్యాచ్‌లో కూడా అవకాశం ఇవ్వలేదు. తుది జట్టులో స్థానం ఇవ్వకుండా అతడిని జట్టులోకి తీసుకోవడం వల్ల ఉపయోగం ఏంటన్న ప్రశ్నలు తలెత్తాయి. అయితే, డ్రెస్సింగ్ రూమ్ అలవాటు పడుతుందనేది మేనేజ్మెంట్ సమాధానం. అయితే వైభవ్‌కు అవకాశం ఇవ్వాలని అభిమానుల నుంచే కాదు.. మాజీ క్రికెటర్ల నుంచి కూడా డిమాండ్లు వస్తున్నాయి. కానీ, మరింత కాలం ఇలానే డగౌట్‌కు పరిమితం చేస్తే వైభవ్‌పై ఒత్తిడి పెరుగుతుందని క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ అభిప్రాయపడ్డాడు. అవకాశం ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూసే వైభవ్ సూర్యవంశీపై ఈ ఎదురుచూపులు ప్రతికూల ప్రభావం చూపించే ప్రమాదం ఉంది. రెండోది లేకపోతే మూడో టీ20లోనైనా అవకాశం వస్తే బాగా ఆడాలని అతడికీ తెలుసు. ఆ క్రమంలో అతడు ఒత్తిడిని ఎదుర్కొనే అవకాశం ఉంది. అయితే, ప్రస్తుతం తన చుట్టూ అద్భుతమైన ఆటగాళ్లు ఉన్నందున వైభవ్ సంతోషంగానే ఉంటాడు.. వారి నుంచి చాలా విషయాలను నేర్చుకొనేందుకు ఆస్కారం ఉందన్నాడు.

**ఐర్లాండ్‌లో రాణించేవాడు: రవిశాస్త్రి**

వైభవ్‌ను ఐర్లాండ్‌పైనే ఆడించి ఉంటే కచ్చితంగా రాణించి ఉండేవాడని టీమిండియా మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి అన్నాడు. అక్కడన్నీ మందకొడి పిచ్‌లు. ఆ బౌలింగ్‌ను వైభవ్ చిత్తుగా కొట్టేవాడు. కానీ, అవకాశం ఇవ్వలేదు. కనీసం ఇంగ్లాండ్ లోనైనా అతడికి అవకాశం ఇచ్చి తుది జట్టులో ఆడించాలి. అతడిపై ఇప్పుడేమీ బాధ్యతలు లేవు. జస్ట్ 15 ఏళ్ల కుర్రాడు. భయం లేకుండా. ఆడతాడు. తొలి మూడు ఓవర్లలోనే భారీ హిట్టింగ్ చేస్తాడు. ఇలాంటి ఆరంభం వస్తే మిడిలార్డర్ బ్యాటర్లకు పని తేలిక అవుతుంది. అందుకే, అతడికి ఎలాగైనా జట్టులో స్థానం కల్పించాలని రవిశాస్త్రి అన్నాడు.

ఈ నేపథ్యంలో, జులై 4వ తేదీన మాంచెస్టర్‌లో జరగనున్న రెండో టీ20 మ్యాచ్‌లో వైభవ్ ఆడే సూచనలు కనిపిస్తున్నాయి. జట్టులో కొన్ని కీలక మార్పులు చేసి వైభవ్‌ను ఆడించనున్నట్టు వార్తలు వస్తున్నాయి. మాంచెస్టర్ టీ20లో అభిషేక్‌తో పాటు వైభవ్‌ను ఓపెనింగ్‌కు పంపించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఓపెనర్‌గా ఆడుతున్న సంజూ శాంసన్‌ను మూడో స్థానంలో పంపుతారని సమాచారం.

ఇక, ఇషాన్ కిషన్‌ను నాలుగు లేదా ఐదో స్థానంలో ఆడించాలని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోందట. బ్యాటింగ్ ఆర్డర్‌తో పాటు స్పిన్ విభాగంలో కూడా మార్పులు జరిగే అవకాశం కనిపిస్తోంది. వైస్ కెప్టెన్ తిలక్ వర్మకు విశ్రాంతినిచ్చి, అదనపు బౌలర్‌ను బరిలోకి దించే విషయాన్ని జట్టు యాజమాన్యం పరిశీలిస్తున్నట్టు సమాచారం.





## మెస్సీ జెర్సీలో యశస్వి

ఇప్పుడంతటా ఫిఫా ప్రపంచ కప్-2026 ఫీవర్ నడుస్తున్న సమయంలో భారత క్రికెటర్ యశస్వి జైస్వాల్ కూడా ఫుట్‌బాల్ అభిమానిగా మారిపోయాడు. లియోనెల్ మెస్సీకి అతడు పెద్ద ఫ్యాన్. మెస్సీ జెర్సీ వేసుకుని మ్యాచ్‌కు వెళ్లినట్లు తన సోషల్ మీడియాలో యశస్వి వీడియో షేర్ చేశాడు. అయితే, జైస్వాల్ వెళ్లిన మ్యాచ్ ఫ్రాన్స్ స్వీడన్ మధ్య కావడం గమనార్హం. బుధవారం న్యూయార్క్ లోని న్యూజెర్సీ వేదికగా ఫ్రాన్స్ - స్వీడన్ జట్ల మధ్య రౌండ్ 32లో మ్యాచ్ జరిగింది. ఇందులో ఫ్రాన్స్ 3-0 తేడాతో స్వీడన్‌పై విజయం సాధించింది. ఈ పోరును వీక్షించేందుకు యశస్వి వెళ్లాడు. అర్జెంటీనా స్టార్ మెస్సీ జెర్సీని ధరించి మరీ జైస్వాల్ వెళ్లడం ఇప్పుడు వైరల్‌గా మారింది. ఆ వీడియోకు దాదాపు 8.75 లక్షల లైకులు వచ్చాయి. ఇప్పుడు యశస్వి జైస్వాల్ ఏ అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్లోనూ ఆడటం లేదు. విరాట్ కోహ్లి స్థానంలో అఫ్గానిస్థాన్‌తో వన్డేలు ఆడిన యశస్వి సెంచరీ కూడా బాదాడు. అయితే, ఇంగ్లాండ్ వన్డే సిరీస్ కు విరాట్ కోహ్లి జట్టులోకి రావడంతో యశస్వికి అవకాశం దక్కలేదు. దీంతో ప్రస్తుతం అమెరికాలోనే ఫుట్‌బాల్ మ్యాచ్లను వీక్షిస్తూ ఎంజాయ్ చేస్తున్నాడు.

## గిల్ సారథ్యంలో తొలిసారి శ్రీలంకకు భారత్

**- వచ్చే నెలలో రెండు టెస్ట్‌ల సిరీస్**

ఇంగ్లాండ్‌లో టీ20, వన్డే సిరీస్ అనంతరం శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని భారత పురుషుల క్రికెట్ జట్టు శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్లో భాగంగా ఆతిథ్య జట్టుతో రెండు మ్యాచ్ల టెస్టు సిరీస్‌లో టీమిండియా తలపడనుంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను శ్రీలంక క్రికెట్ బోర్డు గురువారం ప్రకటించింది.

ఈ సిరీస్ లోని మొదటి టెస్టు మ్యాచ్ ఆగస్టు 15 నుండి 19 వరకు గాలే ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగనుంది. అదేవిధంగా రెండో టెస్టు మ్యాచ్ ( ఆగస్టు 23 నుండి 27)కు కొలంబోలోని సింహాలీస్ స్పోర్ట్స్ క్లబ్ ఆతిథ్యమివ్వనుంది. ఈ రెండు మ్యాచ్‌ల సిరీస్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ 2025-27 సైకిల్లో భాగంగా జరగనుంది.

లంకతో సిరీస్ భారత్‌కు చాలా కీలకం. ప్రస్తుత డబ్ల్యూటీసీ సైకిల్లో భారత్ ప్రదర్శన అంతంత మాత్రంగానే ఉంది. డబ్ల్యూటీసీ నాలుగో సీజన్‌లో టీమిండియా ఇప్పటివరకు తొమ్మిది మ్యాచ్లు ఆడగా, కేవలం నాలుగింటిలో మాత్రమే విజయం సాధించి పాయింట్ల పట్టికలో (48.15 విజయాల శాతం) ఐదవ స్థానంలో నిలిచింది. టాప్-2 లో ఉండే జట్లు ఫైనల్‌కు చేరుకుంటాయి. అలా భారత్ తొలి రెండు స్థానాల్లో నిలవాలంటే మాత్రం ఇప్పట్నుంచి ప్రతి సిరీస్ కీలకమే.


డబ్ల్యూటీసీ ఫైనల్ ఆశలను గిల్ సేన సజీవంగా ఉంచుకోవాలంటే శ్రీలంక గడ్డపై కచ్చితంగా గెలవాల్సిందే. అయితే లంకేయులను వారి స్వదేశంలో ఓడించడం అంతఈజీ కాదు. శ్రీలంక జట్టు గత కొంత కాలంగా సొంత గడ్డపై అద్భుత విజయాలతో దూసుకుపోతోంది. ఈ దశాబ్దంలో ఆడిన 21 టెస్ట్ మ్యాచ్ల్లో 11 విజయాలను శ్రీలంక నమోదు చేసింది. శ్రీలంకను తక్కువగా అంచనా వేస్తే బోల్తాపడే ప్రమాదం లేకపోలేదు. 2017 తర్వాత భారత్ టెస్టుల కోసం శ్రీలంక పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి. అప్పట్లో విరాట్ సారథ్యంలో భారత్ 3-0తో సిరీస్ ను కైవసం చేసుకుంది.



## 24 ఏళ్ల నిరీక్షణకు తెర

**- ఫిఫా వరల్డ్‌కప్ నాకౌట్ మ్యాచ్‌లో అమెరికా గెలుపు**

ఫిఫా ప్రపంచ కప్-2026కు ఆతిథ్యమిస్తున్న మూడు దేశాలూ నాకౌట్‌లో ముందడుగు వేశాయి. రౌండ్ 32లో ఇప్పటికే మెక్సికో, కెనడా గెలిచిన సంగతి తెలిసిందే. తాజాగా అమెరికా కూడా విజయం సాధించి ప్రిక్వార్టర్స్‌కు దూసుకెళ్లింది. అమెరికా 2-0 తేడాతో బోస్నియాను చిత్తు చేసింది. అమెరికా ఆటగాళ్లు ఫోలరిన్ బాలోగన్ (45వ నిమిషం), మాలిక్ టిల్మన్ (82వ నిమిషం) గోల్స్ సాధించారు. ఈ మ్యాచ్లో 64వ నిమిషంలో అమెరికా ఆటగాడు ఫోలరిన్ రెడ్‌కార్డును ఎదుర్కొన్నాడు. అక్కడ్నుంచి యూఎస్ఏ పది మందితోనే ఆడింది. అయినా, బోస్నియా గోల్స్ సాధించడంలో విఫలమైంది. ఇక అమెరికా 24 ఏళ్ల కిందట నాకౌట్లో విజయం సాధించింది. ఇప్పుడు మళ్లీ ఆ నిరీక్షణకు తెరదించింది. రౌండ్-16లో జులై 6న బెల్జియంతో అమెరికా తలపడనుంది.



**సెనగల్‌కు బెల్జియం చెక్**

హోరాహోరీగా సాగిన పోరులో సెనెగల్‌పై బెల్జియం విజయం సాధించి ప్రిక్వార్టర్స్‌కు దూసుకెళ్లింది. ఆట ఆరంభం నుంచి సెనెగల్‌దే ఆధిపత్యం. 24వ నిమిషంలోనే హబీబ్ గోల్ కొట్టి ఈ జట్టుకు 1-0 లీడ్ ఇచ్చాడు. ఇస్మాయిలా 51 నిమిషంలో చేసిన గోల్‌తో జట్టు 2-0 ఆధిక్యంలోకి వెళ్లింది. ఇక మ్యాచ్లో సెనెగల్‌దే విజయమని అంతా భావించారు. కానీ తర్వాత బెల్జియం ఆటగాళ్లు పుంజుకొన్న తీరు అద్భుతం. రొమేలు లుకాకు (86వ నిమిషం), యోరి టీలెమన్స్ (89వ నిమిషం) గోల్స్‌తో ఇరు జట్ల స్కోర్ 2-2తో సమమైంది. దీంతో ఉత్కంఠ పెరిగింది. ఆట అదనపు సమయానికి వెళ్లింది. అక్కడా ఎవరూ పట్టువదల్లేదు. అయితే, బెల్జియం జట్టుకు పెనాల్టీ కిక్ రావడంతో యోరి టీలెమన్స్ దానిని గోల్ గా మలిచి సెనెగల్ ఆశలపై నీళ్లుజల్లాడు. చివరికి బెల్జియం 3-2 తేడాతో విజయం సాధించి ప్రిక్వార్టర్స్‌లో అడుగు పెట్టింది.

## నిలకడగా శ్రీలంక-ఏ బ్యాటింగ్

**- భారత్-ఏతో రెండో అనధికార టెస్ట్**

*శ్రీలంక ఏ, ఇండియా ఏ మధ్య జరుగుతున్న రెండో అనధికార టెస్టులో తొలి రోజు గురువారం ఆట ముగిసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక.. ఆట ముగిసే సమయానికి 5 వికెట్ల నష్టానికి 288 పరుగులు చేసింది. ఐదో స్థానంలో వచ్చిన సహన్ అరచ్చిగే (83 నాటౌట్: 148 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీ దిశగా సాగుతున్నాడు. సహన్ తోపాటు చమిక గుణశేఖర (6 నాటౌట్)క్రీజులో ఉన్నాడు. అంజల బండార (42), నువనిదు ఫెర్నాండో (44), పవనత వీరసింహ (39), అషేన్ బండార (34), సోహన్ డి లివెరా (28) పరుగులు చేశారు. ఇండియా ఎ బౌలర్లలో యశ్ ఠాకూర్ 2, సారాంశ్ జైన్ 2, గుర్నూర్ బ్రార్ ఒక వికెట్ పడగొట్టారు.*

చైతన్య రథం
సినిమా
శుక్రవారం 3 జూలై 2026 X

### ప్రపంచ దిగ్గజ దర్శకుల సరసన..

# రాజమౌళికి అరుదైన గౌరవం

ప్రపంచ ప్రఖ్యాత దిగ్గజ దర్శకుల సరసన దర్శక ధీరుడు రాజమౌళికి స్థానం దక్కింది. తెలుగు సినిమా సత్తాను ప్రపంచానికి చాటిన మేటి దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి.. అంతర్జాతీయ వేదికపై మరో అరుదైన చరిత్ర సృష్టించారు. ఫ్రాన్స్‌లోని ప్రతిష్ఠాత్మక 'లూమియర్ మ్యూజియం'లో మన రాజమౌళి పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా ఒక అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. యావత్ భారతీయ చలనచిత్ర పరిశ్రమ గర్వంతో తలెత్తుకునే సంఘటన చోటు చేసుకుంది.




రాజమౌళి మార్క్ విజువల్ వండర్స్ అయిన 'ఈగ', 'ఆర్.ఆర్.ఆర్.' సినిమాలు హౌస్‌ఫుల్ ప్రదర్శనలతో దూసుకుపోయిన అదే లూమియర్ థియేటర్‌లో ఆయనకు అపురూప స్వాగతం లభించింది. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ డైరెక్టర్ థియరీ ఫ్రేమో స్వయంగా రాజమౌళిని స్టేజ్ పైకి ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. అనంతరం మార్టిన్ స్కోర్సెసీ, క్వెంటిన్ టరంటినో వంటి వరల్డ్ క్లాస్ లెజెండరీ డైరెక్టర్ల నేమ్ బోర్డ్స్ ఉండే ప్రతిష్ఠాత్మక 'ముర్ దే సినియాస్ట్స్' వాల్ వద్దకు రాజమౌళిని తీసుకెళ్లారు. అక్కడ రెడ్ క్లాత్‌తో కప్పి ఉన్న ఫలకాన్ని ఓపెన్ చేయగానే.. ప్రపంచ సినిమా దిగ్గజాల పక్కన రాజమౌళి పేరు సగర్వంగా మెరిసిపోయింది. ఈ అద్భుత క్షణాన్ని చూసి రాజమౌళి తీవ్ర ఉద్వేగానికి లోనయ్యారు. ఇది తన లైఫ్ టైమ్ మెమరీ అని, ఈ గౌరవాన్ని ఎప్పటికీ మరువలేనని సంతోషం వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక తెలుగు డైరెక్టర్‌కు దక్కిన గౌరవం కాదు.. యావత్ భారతీయ సినిమా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో మరోస్థాయికి తీసుకెళ్లిన చారిత్రాత్మక ఘట్టం.

### రెండు సర్జరీలు, 48 కుట్లు..

# మూడేళ్లు గ్యాప్



'లెనిన్'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటుడు అఖిల్. మురళీకిశోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా జులై 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అఖిల్ మాట్లాడుతూ.. తాను మూడేళ్ల విరామం తీసుకోవడానికి గల కారణాన్ని వివరించారు. ఏజెంట్ సినిమా విడుదలైన మూడు నెలలకు నేను ప్రమాదవశాత్తు బాత్రూంలో పడ్డాను. గాజు ముక్కలు నా చేతికి బలంగా గుచ్చుకున్నాయి. ఎడమ చేతి వేళ్లకు రెండు శస్త్రచికిత్సలు జరిగాయి. 48 కుట్లు పడ్డాయి. 8 నెలల పాటు బరువులు ఎత్తలేకపోయాను. ఆ గాయం నుంచి పూర్తిగా కోలుకోవడానికి 16 నెలలు పట్టింది. మూడేళ్లు విరామం తీసుకున్నందుకు నా అభిమానులు నాపై కోపంగా ఉన్నారు. ఇలా మరోసారి జరగదని వాళ్లకు నేను హామీ ఇస్తున్నానని అఖిల్ చెప్పారు.

లెనిన్ చిత్రం గురించి మాట్లాడుతూ.. కథ వినగానే కొత్త అనుభూతి కలిగిందన్నారు. పాత్రల్లోని విభిన్న కోణాలు ఆశ్చర్యపరిచాయని తెలిపారు. ఇలాంటి కథే కాదు.. ఈ అంశంమీద ఒక్క సినిమా కూడా రాలేదని పేర్కొన్నారు. అందుకే ఇలాంటి సినిమాతోనే కమ్‌బ్యాక్ ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు.

ఇందులో అఖిల్‌కు జోడీగా భాగ్యశ్రీ బోర్సే కనిపించనున్నారు. ఈ చిత్రంలో తాను చేసిన భారతి పాత్ర చాలా బలమైనదని.. లెనిన్ ఏం చేసినా తనకోసమే చేస్తాడని ఆమె తెలిపారు. ఇలాంటి పాత్రలు వచ్చినప్పుడే నటీనటుల ప్రతిభ కనిపిస్తుందని.. కెరీర్లో ఇలాంటి అవకాశం వచ్చినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు.

# అంతరిక్షంలో వ్యోమగామి సాహసాలు

### నేటి నుంచి ఓటీటీలో 'ప్రాజెక్ట్ హెయిల్ మేరీ'



హాలీవుడ్‌లో ఈ ఏడాది బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించిన చిత్రం 'ప్రాజెక్ట్ హెయిల్ మేరీ'. ఫిల్ లార్డ్, క్రిస్టోఫర్ మిల్లర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో హీరో ర్యాన్ గాస్లింగ్ ప్రధాన పాత్ర పోషించారు. ఇప్పుడీ చిత్రం ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వేదికగా జులై 3 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ సంస్థ వీడియోను విడుదల చేసింది.

మార్చిలో విడుదలైన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ఆదరణ సొంతం చేసుకుంది. ఈ ఎపిక్ సైన్స్ ఫిక్షన్ కామెడీ చిత్రం ఏకంగా రూ.6000 కోట్లకు పైగా వసూళ్లు చేసింది. ఇండియాలోనూ రికార్డులు సృష్టించింది. గతంలో విడుదలైన 'ఇంటర్‌స్టెల్లార్', 'డ్యూన్ 2' కంటే ఎక్కువ వసూళ్ల రాబట్టింది. 2025లో వచ్చిన 'అవతార్: ఫైర్ అండ్ యాష్' తర్వాత ఇండియన్ ప్రేక్షకులను ఈ స్థాయిలో మెప్పించిన అంతర్జాతీయ చిత్రం ఇదే కావడం విశేషం. గతం మర్చిపోయిన ఒక వ్యోమగామి అంతరిక్షంలో ఒంటరిగా మానవాళిని రక్షించేందుకు ఎన్ని సాహసాలు చేశాడనే కథతో ఈ చిత్రం రూపొందింది.

### మెహర్ రమేష్ కుమార్తె వివాహానికి డిప్యూటీ సీఎం పవన్



సినీ దర్శకుడు మెహర్ రమేష్ కుమార్తె మోహన వివాహం అనిరుధ్‌తో హైదరాబాద్‌లో వైభవంగా జరిగింది. ఈ పెళ్లి వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సతీసమేతంగా హాజరయ్యారు. సినీ నటులు చిరంజీవీ, వెంకటేశ్, మురళీ మోహన్ తదితరులు ఈ వేడుకకు విచ్చేశారు.

# 'జైలర్ 2' షూటింగ్ పూర్తి

సూపర్‌స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రలో నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన సూపర్‌హిట్ చిత్రం 'జైలర్'కు సీక్వెల్‌గా రూపొందుతున్న 'జైలర్ 2' షూటింగ్ పార్ట్ పూర్తయింది. మాఫియా, ప్రతీకార నేపథ్యం, కుటుంబ అంశాల మేళవింపుగా రూపొందిన 'జైలర్' ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంది. తాజాగా 'జైలర్ 2' షూటింగ్ పూర్తయినట్లు చిత్ర బృందం తెలిపింది. త్వరలోనే విడుదల తేదీని అధికారికంగా ప్రకటిస్తామని వెల్లడించింది. నిజానికి ఈ సినిమా చిత్రీకరణ ఈ ఏడాది ఏప్రిల్లోనే పూర్తయింది. కానీ, నెల్సన్ ఈ కథలో మరికొన్ని కొత్త సన్నివేశాలు యాడ్ చేసి 25 రోజుల పాటు మళ్లీ షూటింగ్ నిర్వహించారు. తాజాగా అవి కూడా పూర్తయినట్లు చిత్రబృందం పేర్కొంది.

ఈ చిత్రంలో హృతిక్ రోషన్ అతిథి పాత్రలో నటిస్తున్నట్లు ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. ఇటీవల ఆయన చెన్నై రావడంతో ఆ వార్తలకు మరింత బలం చేకూరింది. ఈ 25 రోజుల షెడ్యూల్ లో ఆయనకు సంబంధించిన సన్నివేశాలనే చిత్రీకరించారని సమాచారం. ఈ ఏడాది సెప్టెంబర్ లో సినిమా విడుదలకు సన్నాహాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. 'జైలర్ 'లో పలు భాషలకు చెందిన అగ్రతారలు అతిథి పాత్రల్లో మెరిసిన విషయం తెలిసిందే. రెండో భాగంలోనూ ఆ సందడి కొనసాగనుంది. సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి కూడా ఇందులో కీలకపాత్రలో కనిపించనున్నారు. మొదటి భాగం ఎక్కడ ఆగిపోయిందో అక్కడి నుంచే సీక్వెల్ ప్రారంభమవుతుందని గతంలో శివరాజ్ కుమార్ తెలిపారు.

అయితే 'జైలర్ 2' సినిమాను ఈ ఏడాది అక్టోబర్ 15న రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. దీనిపై మరో రెండు రోజుల్లో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.





# కస్టమ్స్ విచారణకు దుల్కర్

### - లగ్జరీ కార్ల కొనుగోలు వ్యవహారం

లగ్జరీ విదేశీ కార్ల కొనుగోలుకు సంబంధించి మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్‌ను కస్టమ్స్ అధికారులు విచారించారు. కొచ్చిలోని కస్టమ్స్ కమిషనరేట్ కార్యాలయంలో దుల్కర్‌ను విచారించి ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేశారు. నకిలీ రిజిస్ట్రేషన్లతో భూటాన్ నుంచి భారత్‌లోకి లగ్జరీ కార్లను తీసుకువస్తున్న వారిని పట్టుకోవడానికి గత ఏడాది సెప్టెంబర్‌లో కేరళ అంతటా కస్టమ్స్ అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టిన విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా పలువురు నివాసాల్లోనూ సోదాలు నిర్వహించారు. ఇందులో భాగంగానే దుల్కర్ ఇంటిలోనూ నాడు తనిఖీలు చేశారు. అతడి నుంచి పలు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ వాహనాలకు సంబంధించిన పత్రాలను సమర్పించాలని ఆదేశించినట్లు గతంలో వార్తలు వచ్చాయి. దుల్కర్ వద్ద నకిలీ రిజిస్ట్రేషన్లతో ఇతర వాహనాలు ఏమైనా ఉన్నాయా అనే విషయంపై ఏజెన్సీ దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

భూటాన్ ఆర్మీ తన వాహనశ్రేణిలోని కొన్ని ఖరీదైన వాహనాలను ఉపసంహరించుకోగా, వాటిని కొందరు ఏజెంట్లు వేలంలో అతితక్కువ ధరకు దక్కించుకున్నారు. వాటికి ఎలాంటి కస్టమ్స్ డ్యూటీ చెల్లించకుండా ఇండియాకు స్మగ్లింగ్ చేశారన్న సమాచారం బయటకు వచ్చింది. అత్యంత ఖరీదైన ఈ వాహనాలను హిమాచల్ ప్రదేశ్ మీదుగా భారత్‌లో కొన్ని తాత్కాలిక చిరునామాలకు తరలించినట్లు తెలిసింది. సినీ, వ్యాపారవర్గాలు సహా కొందరు విశ్వసనీయ కొనుగోలుదారులను గుర్తించి వారికి మాత్రమే వీటిని విక్రయిస్తున్నారని సమాచారం రావడంతో కస్టమ్స్ అధికారులు దర్యాప్తు చేపట్టి, దుల్కర్ సహా.. కొందరు ప్రముఖుల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. దీనిపై దుల్కర్ కేరళ హైకోర్టును కూడా ఆశ్రయించారు. తన ల్యాండ్ రోవర్ కారు స్మగ్లింగ్ చేసిందని కాదని, నిబంధనలకు లోబడే ఆ కారును తీసుకున్నానన్నారు. కస్టమ్స్ క్లియరెన్స్ ఇన్వాయిస్ తదితర డాక్యుమెంట్స్ తన వద్ద ఉన్నాయని తెలిపారు. కాగా.. ఈ కార్ల దిగుమతిలో ఆదాయపు పన్ను, జీఎస్టీల ఎగవేతతో పాటు నగదు అక్రమ చలామణి జరిగినట్లు కస్టమ్స్ అధికారుల ప్రాథమిక విచారణలో తేలింది.